

అభిసారిక
SEPTEMBER
As 8



తన్మయత

# ప్లాజా టాకీస్



మౌంట్ రోడ్, మద్రాసు.

★

28–8–54కు మొదటి సంవత్సరం పూర్తవుతుంది. యీ సంవత్సర కాలంలోనూ, మీ అభిమాన చిత్రాలెన్నిటినో ప్రదర్శించి మీ మన్ననలందినాము. మా సంస్థ అభివృద్ధికి, విజయానికి కారకులైన అభిమానులందరికీ కృతజ్ఞులం.

23–8–54 నుంచీ వార్షికోత్సవ సందర్భాన సురయా, షమ్మీకపూర్, ముబారక్, రూప్‌మాల, ఉల్హాస్ మొదలైనవారు నటించిన అత్యద్భుత ప్రణయగాథ.

# షమా-పర్వానా

ప్రదర్శించ బడుతుంది

వీనులవిందు గొలిపే సంగీతం, కన్నులపండువైన దృశ్యాలు, హృదయాన్ని ద్రవింపజేసే సంఘటనలు, అభిమానులంతా చూసి తీరవలసిన చిత్రరాజం.

## ఈ సంచికలో

హేవలాక్ ఎల్లీస్, ఎ. సూర్యారావు, పి. శ్రీనివాసరావు, సాకి, జి. ఆర్. వర్మ మొదలైనవారి రచనలూ, చైనా జపాన్ దేశాల్లోని కొన్ని లైంగికఆచారాలు, వార్తాప్రపంచం, వింత ఆచారాలు, సందేహాలకు సమాధానాలు, సమస్యా పరిష్కారణ సలహాలు అవీ, ఇవీ ఇంకా ఎన్నో.

---


# శాస్త్రీయ లైంగిక విజ్ఞానానికి మీరీ పుస్తకాలు చదివి తీరాలి!

హేవలాక్ ఎల్లీస్ రచనలు ★ 'క్రాంతినాథ్' అనువాదం

## "సిగ్గు"

మనం ఎందుకు సిగ్గుపడాలి? స్త్రీ, పురుషునికన్న ఎక్కువసిగ్గును ఎందుకుప్రదర్శించాలి? సిగ్గుకూ నాగరికతకూ సంబంధం వుందా?.... ఇలాటి లక్షప్రశ్నలకు యీపుస్తకంలోజవాబులున్నవి. ప్రతి ఒక రూపాయి

## "ఋతు ధర్మాలు"

బహిష్టు అంటే ఏమిటి? బహిష్టుకూ చంద్రకళలకూ సంబంధం ఏమిటి? లైంగికఉధృతం ఋతుధర్మంగానే నేటికీఉన్నదా? ఆరోగ్యవంతమైన దాంపత్య జీవితంలోని రతులసంఖ్య నిర్ణయించబడిందా? బహిష్టులో రతి నిషిద్ధమనేందుకు శాస్త్రకారులు ఏమంటున్నారు? బహిష్టుకూ స్త్రీకికలిగే కామవాంఛలకూ ఎలాటి సంబంధంవుంది? ఇలాటి ప్రశ్నలెన్నిటికో శాస్త్రీయ పరిశోధనా ఫలితాలతో కూడిన జవాబులున్నవి.

ప్రతి ఒకరూపాయి. ప్రతిపుస్తకానికీ పోస్టేజి ప్రత్యేకం.

రూ 2-8-0 పంపేవారికి పై రెండు పుస్తకాలు రిజిస్టరుపోస్టులో పంపబడుతవి. అభిసారిక ఏజంటదగ్గర దొరుకుతవి. లేదా,

అభిసారిక కార్యాలయం, 4, బాలుమొదలి వీధి, మద్రాసు-17 .

# అభిసారిక

సచిత్ర విచిత్ర మాస పత్రిక

సంపాదకుడు: ధనికొండ హనుమంతరావు

సంపుటి: 1 | సెప్టెంబర్, 1954 | సంచిక: 3

గత సంచికలో జరిగిన మార్పులు పఠితలకు చాలా తృప్తికరంగా ఉన్నట్లే తోస్తుంది. కథల్లోనూ, వ్యాసాల్లోనూ మధ్యలో వేసే బాక్సులు చాలా రిలీఫ్‌ను ఇస్తూన్నవనీ, వివిధవిషయాల్ని తెలుసుకునే అవకాశాలు ఏర్పడుతూన్నవనీ చాలామంది పఠితలు రాస్తున్నారు. పత్రికంతా చదివే సావకాశం కలిగేముందు, యీ బాక్సులు చదువుకుంటూ పోవటం మనసును తేలిక పరచగలదనే ఉద్దేశంతోనే యీ మార్పు చేయబడింది.

ఇక పాఠకుల ఉత్తరాలు శీర్షికకూడా చాలామందిని ఆకర్షించింది. ఒక సామాజిక సమస్యను పఠితలందరూ చర్చించే అవకాశం ఏర్పడటం, దాన్ని వృధా పోనివ్వకుండా వారు ఉత్సాహంతో పాల్గొనటం హర్షించదగేవుంది. యీ సంచికలో కొన్ని సలహాలను ప్రకటించాం; పై సంచికలో మరికొన్ని వేసి, బహుమతుల నిర్ణయిస్తాం.

గత సంచికలో ప్రారంభమైన స్వరతి వ్యాసంకూడా పఠితల ఆదరాన్ని పొందినట్లే కనిపిస్తుంది. దైనందిన జీవితంలోని ఒక ముఖ్య

సమస్య, కొంతమందికి చావుబతుకుల సమస్యగానే వున్నదాన్ని శాస్త్రీయ దృక్పథంతో చర్చించటంవల్ల, నిజానిజాలు తెలుసుకోవటానికీ, తమ తప్పుల్ని దిద్దుకోవటానికీ అవకాశాలు ఏర్పడుతవి కదా!

ఈ సంచికలో మరో కొత్త శీర్షిక 'వింత ఆచారాలు' ప్రవేశ పెట్టాం. దేశం నలుమూలల్లోనూ కలకాలంగా వొస్తూన్న అనేక ఆచారాలు, వాటిఅంతరార్థాలూ సేకరించటంవల్ల ఒకప్పటి సమాజం. వారి అభిప్రాయాలూ విశదమౌతవి. ఇతరులు ఎలా బతుకుతున్నారో, వారి జీవితదృక్పథాలేమిటో తెలిసివొస్తవి: దీనికి పఠితల సహకారం అత్యవసరం. వారు తమ ధర్మాన్ని నిర్వర్తించి, మాకు ప్రచురించే అవకాశాల్ని కలిగిస్తారని ఆశిస్తున్నాము.

ఆటంబాంబుల రేడియేషన్‌తో వంధ్యత్వం (Sterility) ప్రాప్తిస్తుందా అనేది ముఖ్యమైన సమస్యే! ఈ రేడియేషన్ అత్యధికంగా ఉండినట్లయితే, తాత్కాలికంగా వంధ్యత్వం వొస్తుంది. అమెరికన్ సైనిక వైద్యుల పరిశోధనా ఫలితాలవల్ల తేలిందేమంటే ఈవంధ్యత్వం 6 నెలలపాటే వుండి, ఆ తరువాత పోతుందనీ ఇతరత్రా లైంగిక జీవనంలో పెద్దమార్పు లుండవనీ.

# వార్తాప్రపంచం

ఒకానొక ఇంగ్లీషు ఎలక్ట్రిక్ కంపెనీవారు, స్టాఫర్డ్ జనరల్ ఇన్‌ఫర్మరీ ఉద్యోగులతో మాట్లాడిన సందర్భంలో, మెదడును ఎక్స్‌రే ఫోటోల్లో తీయగలిగే యంత్రాన్ని తయారుచేసే అవకాశం ఏర్పడింది; లోకంలో ఇదే మొట్టమొదటి యంత్రమని చెప్పవొచ్చు.

ఒక రసాయన పదార్థాన్ని మెదడులోకి ఇంజక్షన్ ద్వారా పంపినట్లయితే కొద్ది క్షణాల్లోనే అది మెదడుకంతకూ పాకి, ఎక్స్‌రే ఫోటో తీసుకునేందుకు అనుకూలంగా తయారు చేయగలుగుతుంది. యాంత్రికంగా సకాలంలో ఫోటోలు తీయబడుతవి. మెదడులోని వివిధ భాగాలూ, వాటిపనీ మొదలైనవి యీ ఫోటోల్లో స్పష్టంగా కనిపిస్తవి. యీ పరికరాన్ని ఉపయోగించే వైద్యశాలల్లో స్టాఫర్డ్ జనరల్ ఇన్‌ఫర్మరీ లోకంలోని మొట్టమొదటి వైద్యశాల.

★

స్త్రీ పురుష రహస్యాంగాలు రెండూవున్న 17 సం. ల వ్యక్తికి యీ మధ్యనే ఇద్దరు బ్రిటిష్ శస్త్రకారులు, శాస్త్రచికిత్స చేశారు.

ఇలాటి కేసుల్లో సర్వసామాన్యంగా, ముఖ్యంకాని లక్షణాలన్నీ స్త్రీకి సంబంధించినవిగానే ఉంటవి. గత 3 సం. ల నుంచీ బహిష్టు ప్రతి 4 వారాలకూ జరుగుతూనే వుంది. పరిపూర్ణంగా పెరిగిన పురుషాంగం వుంది. యురేత్రాయే, స్త్రీ రహస్యాంగంగా ఉండిపోయింది. కుడిపెదవి చర్మం బీజంవలె ఉబికివుంది. శస్త్రకారులు బాగా ఆలోచించి, పురుషాంగాన్ని తొలగించి, యోనిమార్గాన్ని షైలటాట్ చేశారు. 3 నెలల్లోగా తిరిగి రోగి బహిష్టు సక్రమంగా కనిపించసాగింది.

★

రవికల పండుగ: హైద్రాబాదు ప్రభుత్వమునకు ఫిర్యాదు.

కొన్ని శతాబ్దాలపూర్వం బహుశా లైంగికాధ్యాత్మిక సమ్మ కాల్లో రకరకాల కామక్రతువులు ఏర్పడినమాట, ఇటలీ, ఇండియాల మధ్య అనేక ప్రత్యామ్నాయాలు నేటికీ నిలచిఉండడం పరిశోధకు లెరుగుదురు.

ఆ పండుగలు, ఉత్సవాలు సాధారణంగా దేవాలయాల్లో, నదీ తీరాల్లో జరిగేవి; దానికి కారణం లేకపోలేదు.

ఈ పండుగల్లో అవినీతి, అసభ్యత, అసహ్యం అనే భావా బలపర్చే ప్రజలు ఎక్కువ ఉన్నారు. ప్రభుత్వాలుకూడా ఈ సం ర్భంలో దేవాలయ శిల్పాలకు తెరలు కట్టించడం, సున్నం పూం చడం ఇటీవలి వార్తలు.

రవికల పండుగ వీటిలో ఒకటి. ఈ పండుగకు స్త్రీలు తమ రవికలూడ్చి కుప్ప వేయగా పురుషులు ఎవరికందినది వారు చేజిక్కించు కోడం- ఆ రవికతొడగిన స్త్రీ వాడితో కామక్రీడల్లో పాల్గొనడం- సూక్ష్మంలో దీని తంతు.

ఈ పండుగలు ఎందుకు? కేవలం ఆధ్యాత్మిక విషయమా? భౌతిక విలువలున్నవా? వీటి లైంగిక ప్రయోజనాలేమిటి? ఈ రకం ప్రశ్నలు- వివరణ త్వరలో 'అభిసారిక' అందజేయగలదు.

ప్రస్తుత విషయం: హైద్రాబాదు రాజ్యంలో రవికలపండుగను గూర్చి ఫిర్యాదు; అవినీతి, అసభ్యత వగైరా పద్ధతుల నిలపాలనివిజ్ఞప్తి.

హైద్రాబాదు డిప్యూటీ హోమ్‌మంత్రి శ్రీ శ్రీనివాసరావ్ ఏక్లీకర్ గారికి ఇటీవల అందజేయబడిన విజ్ఞప్తి. మంత్రిని సందర్శించి వివరించిన వారిలో శ్రీ వందేమాతరం రామచంద్రరావు (ఇదివరకు "ఆంటీకమ్యూనిష్టు ఫ్రంట్" వ్యవస్థాపకులు; ఉస్మాన్‌గంజ్‌లో ఇంకా వారి "లోకోపకార సంఘం" బోర్డువున్నది.) మరి ముగ్గురు శ్రీ అడ వప్ప, శ్రీ ఎ. బసవరాజు, శ్రీ కృష్ణమాచారి.

ఫిర్యాదు, అందోలుతాలూకా హుస్నాపురం కేంద్రంగా ఒక హిందూ ముస్లిం "మిలాప్" రకం కామోత్సవాల సిద్ధాంతాన్ని వ్యవస్థాపకుడు, పీఠాధిపతి "జగన్నాధుడు శ్రీ సద్గురు వెంకట ఖాఖా ఛిష్టి లింగ ప్రభువరేణ్య" ల గూర్చి.

భక్తకోటికి అనేక నియమాలు, తంలు ఉండట. అందులో మసీదు, దేవాలయ ప్రవేశ నిషేధం ఒకటి.

ఆ సిద్ధాంతంలో అది ఒక కామోత్సవం కాదు. మన్మథపూజ!

ఫిర్యాదు వివరణ- రమణీ జనంఅంతా ఒక ఇంట్లోచేరి బట్టలు విప్పి రవికలు కుప్పవేసి మూసిఉంచిన తలుపులు తీయడం. బైట కాచి ఉన్న పురుషులు తక్షణం చొరబడి తలొకరవిక సంగ్రహించడం. ఆ రవికతొడగి నామె వాడితో క్రీడించడం.

ఇది ఇరవయ్యో శతాబ్దం వార్తయే- అయితే ఒకనాటి స్వైర విహారాలకూ వీటికీ తేడా ఏమిటి? వివాహంఅనే తంతుకు పూర్వసిద్ధాంతమూ, వివాహితలూ, 'వివాహితులూ ఈ పండుగలో పాల్గొనడమేమిటి! తీరని కోరికలా? ప్రయోజనాలు త్వరలోనే చర్చించబడుతవి.

అనేక రహస్య సిద్ధాంతాల మత సాంప్రదాయాల కేంద్రం హైద్రాబాదురాజ్యం. త్వరపడి ఆలోచించకుండా ఏమిచేసినా ఫలితాలు అనుకున్నట్లుండక పోవచ్చును!—(ప్రెస్ కో ఆపరేటివ్ విడుదల.

★

న్యూజెర్సిలోని 35 సం.ల వయసున్న గ్లారాసతి ఒక్క-సంవత్సరంలో ఐదుగురి బిడ్డల తల్లయింది. 1954 జనవరి 17 వ తారీఖున ఆమె ఒకేకాన్పులో ముగ్గురు బిడ్డల్ని కన్నది!

★

తాబేలు జీవితం చాలా తమాషాగా వుంటుంది, బోర్నియో లో నివశించే హారిసన్ అనే ఆయన ఒక్కడే లోకంలో తాబేటిగుడ్ల

పరిశ్రమను నడుపుతున్నాడని చెప్పవొచ్చు. ఆయన తెలియబరిచే యీ విశేషాలు తెలుసుకోదగ్గవి.

తాబేలు బరువు 224 పౌన్లదాకా వుంటుంది. సంవత్సరంలో కొన్ని నెలల్లోనే బోర్నియోకు దూరంగా వున్న కోరల్ ద్వీపాల మీాదనే ఇవి గుడ్లను పెడతవి. యీ ద్వీపాల మొత్తం వైశాల్యం 1½ ఎకరాలు. తాబేళ్లు పెట్టే గుడ్ల సంఖ్య ఏడాదికి 20 లక్షల వరకూ వుంటుంది.

ప్రతి ఆడతాబేలూ 110 నుంచీ 160 గుడ్లదాకా పెడుతుంది. తెల్లారేప్పటికి యీ ద్వీపతీరమంతా గుడ్లమయం! భూమిలో గోతులు తీసి గుడ్లను పెట్టి పైన మన్ను కప్పటం జరుగుతుంది. ఎక్కడ గుడ్లున్నవో తెలుసుకోవటం కష్టం కనుక, పగలు తాబేటి నివాసాల దగ్గర గుర్తులు పెట్టుకొని, మళ్ళీ తెల్లారి ఆ ప్రదేశాల్లో తవ్వి గుడ్లను పోగుచేయవలసి వుంటుంది. కొన్ని గుడ్లు మాత్రం పొదగబడి, జనాభా తగ్గకుండా వుండేందుకు ప్రత్యేకించబడుతవి. మిగతావి బోర్నియోలోనూ, ఇతరపరిసరాల్లోనూ అమ్మకానికి పంపబడుతవి. ఒకోగుడ్డు వెల సుమారుగా 4 అణాలు వుంటుంది.

తాబేటిగుడ్డు పొదగబడేందుకు 50 నుంచీ 60 రోజులు పడుతుంది. తాబేటిపిల్ల పుటకప్పుడు చాలా అందంగా వుండి, 2, 3 అంగుళాల పొడవు వుంటుంది. అది చాలా మెత్తగా వుంటుంది; పుట్టగానే సముద్రంలోకి వెళ్తే పెద్దచేపలు పొట్టను పెట్టుకుంటవి. అందుకని వేరే చెరువుల్లో ఈ తాబేటి పిల్లల్ని ఎందుకొబ్బరి, మొదలైన వాటి మీాద పెంచి, ఆ తరువాత సముద్రంలోకి వొదిలి పెడతారు. మామూలుగా అవి వంశాభివృద్ధి కార్యక్రమాన్ని అనుసరిస్తూనే ఉంటవి.

*

# స్వరతి

**హేవలాక్ ఎల్లిస్‌ను అనుసరించి** రచన...**కాంతినాథ్**

## నిత్యజీవితం : స్వరతి

వైద్యునివరకూ రాని స్వరతి పద్ధతులు ఇంకా అనేకం ఉన్నవి. ఐతే యీ పద్ధతుల్ని అనుసరించేవారు స్వరతికి పాల్పడ్డామనే బాధకు గురికావటంలేదు; ఎందుకంటే వారు కొంత తెలిసీ, కొంత తెలియకా తృప్తిని పొందగలుగుతున్నారు.

ఇంట్లోవుండే ఫర్నిచర్‌కు రాచుకోవటంవల్ల చిన్నపిల్లలు ఉద్రిక్తులవటం పరిశీలించబడింది; స్త్రీలలోకూడా యీ అలవాటువుంది. రష్యాలోని స్త్రీలు లంగాకు ఒక పెద్ద ముడివేసి దాని ద్వారా స్వరతి అనుభవాల్ని పొందుతారని గుట్‌సిట్ అనే ఆయన చెపుతున్నాడు. ఫ్రాన్స్‌లో కొయ్యగుర్రాలమీద ఎక్కటం ద్వారా ఆడపిల్లలు ఉద్రేకాల్ని పొందుతున్నారని తెలుస్తోంది. రంకుల రాట్నంలోని గుర్రాలు ఇందుకే ఉపయోగపడుతూన్నవేమో? యీరకం వినోదాలనుంచి స్వరతిజరిగి, తృప్తిపొందుతున్నారనేందుకు, అనుభవించేవారి ముఖకళలే సాక్షమివ్వగలవు.

న్యూయార్క్‌లోని మోరిస్ అనే వైద్యుడు 1892 లో ఇలా రాస్తున్నాడు: "నా దగ్గిరికొచ్చిన ఒకానొక స్త్రీ రోగి మతైకంగా చాలా గాఢనమ్మకాలు గలది. పురుషుణ్ని గూర్చిన లైంగికమైన ఆలోచనలను ఆమె ఎన్నడూ దరిజేరనీదు. కాని ప్రతి ఉదయమూ అద్దంముందు నిలబడినప్పుడు, పక్క డ్రాయర్‌కువున్న తాళంచెవితో స్వరతి జరుపుతూంటుంది. పురుషుడెప్పుడూ ఆమెను ఉద్రిక్తపరచలేదు; కాని ఎక్కడ తాళంచెవి కనిపించినా ఆమె ఉద్రిక్తురాలవుతుంది. ఆమె ఉద్దేశం—బహుశా సహజరతి పాపం కనుక, స్వరతి పాపరహితమైనదనేమో?"

## ఊయల : స్వరతి.

ఊయ్యాలూగటంలో వేగంగా గాలి మనసు దూసుకొని పోతూంటుంది. యీ గాలి లైంగిక యంత్రాంగాన్ని తాకటంవల్ల ఒకరకం పులకరింపు కలుగుతుంది; యీ వూగటం కొంతసేపు జరిగాక, ఉద్రిక్తులవటం, క్రమంగా తృప్తినొందటం కూడా జరుగుతుంది.

ఉయ్యాల యీ నాటిదికాదు. శాస్త్ర కలవారి ఇళ్ళల్లో యీ నాటికీ చూస్తూనేవున్నాం. పూర్వ కాలంలో ఐశ్వర్యవంతుల ఇంటా, ఉద్యానవనంలోనూ ఊయలలు ఉండేవి. ఊయలలో వూగటం కాముక వ్యాపారంలో ఒకభాగం గానే కనిపిస్తుంది. నేటి చిత్రాల్లో ఉయ్యాల ప్రాముఖ్యత బాగా చూడొచ్చు. భర్తలు దూరదేశాలకు వెళ్ళినప్పుడు భార్యలు ఊయలల్లో వూగి తాత్కాలిక కామశాంతిని పొందటం ఇండియాలో ఒక ఆచారంగానే ఉండేది.

## ఊయల : మతప్రాముఖ్యత

మనలో ఉయ్యాలలూగే పండుగలున్నవి. అట్లతద్ది తీసుకోండి: ఆడపిల్లలూ, మగపిల్లలూ కలిసి ఆడుకుంటూ ఊయలల్లో పెద్దపెద్ద వూపుల్ని అనుభవించటం మనకు తెలియందికాదు. యీ పండుగ అల్లరిచేసేవారికి ఎంతో ప్రోత్సాహాన్నిస్తుంది. ఆ అల్లరి ఎలాటిదైనా ఆనాడుమాత్రం క్షమించదగిందిగానే వుండిపోతుంది. ఒకప్పుడు లైంగికంగా స్వేచ్ఛను సూచించేందుకే యీ పండుగ ఏర్పడిందేమో నని పిస్తుంది.

ఊయల వూగటంలో రకరకాలూ చూడొచ్చు. తొక్కుడు పద్ధతిలో, ఆడపిల్లను కూర్చోబెట్టి మగవాడు బలంగా ఊయలను తొక్కటం వల్ల వూపుల వేగం, దూరం హెచ్చుతుంది. యీ పద్ధతి ఇండియాలోనే కాకుండా, జిబ్రాల్టర్ ద్వీప వాసుల్లోకూడా వుంది. పురాతన గ్రీసులో యవ్వనంలో వున్న స్త్రీలందరూ ఊయలంటే చెవికోసుకునేవారు. ఏథినీషియన్స్‌కు ఊయలలూగటం, కామోద్రేకాన్ని పెంపొందించే బూతు అర్థాలు వున్న పాటలు పాడటం ముఖ్యాంశాలు.

ఫ్రేజర్ అనే ఆయన ఇలాఅంటున్నాడు. 'ఊయలలో ఇంద్రజాలమహాత్యం ఏదో వున్నదని పూర్వీకులు నమ్మేవారు. ఊయలను వూగటంద్వారా జంతుజాలంలోనూ, పాడిపంటల్లోనూ జాత్యాభివృద్ధి అధికమౌతుందనే భావం వున్నట్లు తోస్తుంది. ఐతే దీన్ని రుజూచేయటం కుదరక పోవొచ్చు, కాని ఈ సందర్భాల్లో పాడబడే పాటల్లో ఇమిడిన ఉద్రిక్తత చూస్తే అంతరార్థం తెలియకపోదు.'

## ఊయల ఛాయలు : స్వరతి

శరీరమంతా వూగక పోయినప్పటికీ, శరీరంలోని కొంతభాగం వూగటం వల్లకూడా కామోద్రేకం కలిగి స్వరతి జరగటం కద్దు; ఇలాటిది స్త్రీలలో మరీ ఎక్కువ. కిర్నన్ అనే ఆయన వివరించిన ఈ కేసు వివరాలు చూస్తే తెలుస్తుంది.

'ఆమె అమెరికన్ యువతి. ఆమె ఒక కుర్చీముందు మోకరించి మోచేతులు సీటులోఉంచి, చేతులలో కుర్చీచేతుల్ని బలంగా పట్టుకొని, వుయ్యాలఊగినట్లు ఊగసాగింది. అధోభాగం కదలటంలేదు, కాని మొండెమూ ఇతరఅవయవాలు విప

రీతంగా కదులుతూన్నవి. కండరాలు బిగుసెక్కినవి, ముఖకళలో కామోద్రేకం స్పష్టంగా కనిపిస్తోంది. కళ్లు మెరుస్తూ తిరుగుతూన్నవి. పళ్లు బిగపట్టి, పెదవుల్ని గట్టిగా మూసింది; ఆమె చెక్కిళ్ళు ఎరుపెక్కినవి. ఈ స్థితంతా పెద్ద హిస్టీరియా కేసుకు పునాదిగా వుందని ఇట్టే అర్థమైంది. ఈ విధంగా ఆమె చాలా సేపు గుంజుకుంది. క్రమంగా ఆమె స్ఖలించటం ద్వారా తృప్తినొందింది'

## కదలికలు : స్వరతి

ఇలాంటి అనుభూతులే మొగపిల్లలు ఏ చెట్టునో, లేక స్తంభాన్నో పాకుతూన్నప్పుడు పొందుతూంటారు. ఐతే లైంగికంగా వొత్తిడే తగలాలని కాదు, చేతుల మీద శరీరభారమంతా వుంచి, వ్యాయామంలో గడ ఆధారంగా తిరిగినప్పుడు మొగపిల్లల్లో కామోద్రేకం కలగవొచ్చు.

స్త్రీలు గుర్రపుస్వారీ చేయటంలో కామోద్రేకాన్ని పొందటం, ఒక విధంగా స్వరతి జరిగి తృప్తినొందటాన్ని గూర్చి చాలా మంది రచయితలు నిశ్చయంగా ఒప్పుకున్నారు. గుర్రపుస్వారీ స్ఖలనానికి దారి తీస్తుందనే సత్యాన్ని కాథలిక్ నీతి శాస్త్రజ్ఞులు ఏనాడో కనిపెట్టారు. అంతమాత్రాన గుర్రాన్ని విడిచి నడక సాగించమని కాదు. 1667 లో రాల్ ఫిన్నియస్ అనే ఆయన, అలవాటు లేని వారు గుర్రపుస్వారీ చేసినట్లయితే స్వప్నస్ఖలనాలకు గురయే అవకాశం ఉన్నదని చెప్పాడు.

రైలు ప్రయాణంలోని కదలికలకు స్త్రీలలోనూ, పురుషుల్లోనూ కూడా కొద్దోగొప్పో కామోద్రేకం కలగటం చాలామంది గమనించే వుంటారు; ఒకరికి ఎదురుగా మరొకరు కూర్చున్నట్లయితే ఈ వుద్రేకం ఇంకా ఎక్కువ కాగలదు. ఐతే ఈ అనుభవం మనకు తెలియకుండానే జరగటంవల్ల, దాన్ని లైంగిక అనుభవంగా గుర్తించకుండటం జరుగుతోంది.

ఇది చదివాక ఒకానొక విలేఖరి ఇలా రాస్తున్నాడు. "ఐదారు గంటల రైలు ప్రయాణంచేస్తే నాకెంతో ఆనందంగా వుండేది; ఎంత ఆలోచించినా కారణం తెలిసేదికాదు. ఇప్పుడు నాకు బాగా అర్థమైంది."

పెంటా అనే ఆయన ఒకానొక 12 సం.ల ఆడపిల్ల, రైలు ప్రయాణానంతరం మొట్టమొదటసారి కామవాంఛకు గురైనదని రాస్తున్నాడు.

## కుట్టుమిషన్ : స్వరతి

కుట్టుమిషన్ సంగతి తీసుకుంటే కదలికలవల్ల జరిగే స్వరతి స్వభావం చాలా స్పష్టంగా అర్థమౌతుంది. మొదట్లో దిగుమతయిన కుట్టుమిషన్లు చాలా బరువుగా వుండటంవల్ల, వాటిని తొక్కేందుకు ఎక్కువశక్తి అవసరమయేది. వీటి

మీద పనిచేయసాగాక హస్తప్రయోగం మీదికి మనసు పోవటం, అదివొక అలవాటుగానే తయారవటం జరిగిందని 1867 లో లంగ్ డన్ డౌన్ అంటున్నాడు.

ఒకానొక ఫ్రెంచి శాస్త్రకారుడు, శరీరాన్ని ఒక ప్రత్యేకస్థానంలోవుంచి, కుట్టుమిషన్ మీద పనిచేసినట్లయితే కామోద్రేకం కలిగి స్ఖలన మవుతుందని చాలా మందికి తెలిసిన సంగతిగానే ప్రస్తావిస్తున్నాడు. మిషన్‌మీద పనిచేసే వ్యక్తిని జాగ్రత్తగా పరిశీలించినట్లయితే, ముఖకళలో మార్పులు, మరీ చివరి కొద్ది క్షణాలూ విపరీతమైన వేగంతో మిషన్ పని చేసి, చప్పున ఆగిపోవటం మొదలైనవి గమనించ వొచ్చు. ఫ్రాన్స్‌లో కుట్టుమిషన్లు పనిచేసే కార్ఖానాలో యీ అసాధారణ శబ్దం వినటం పరిపాటి; ఇది వినగానే వెంటనే వొచ్చి, స్త్రీలను సరిగా కూర్చోపెట్టటం శాలాధికారి బాధ్యత.

## స్వరతి : ఒక అనుభవం

పౌలెట్ అనే ఆయన తన ఒక అనుభవాన్ని ఇలా వివరిస్తున్నాడు : 'మిలిటరీ దుస్తులుకుట్టే ఒక కర్మాగారానికి వెళ్లాను. అక్కడ 30 మెషీన్లు పనిచేస్తున్నవి. అన్నీ దాదాపు ఒకే వేగంతో తిరుగుతూన్నవి. కాని ఒక మిషన్ చప్పున విపరీతమైన వేగంతో తిరగ నారంభించేప్పటికి సహజంగా నేను అటు తిరిగాను.

ఆ మెషీన్‌మీద పనిచేసే ఆమె వయస్సు 18 లేక 20 సం॥లు ఉండొచ్చు. ఆమె కుట్టుపనిలో నిమగ్నమై ఉన్నప్పటికీ ఆమె ముఖంలో ఒక కాంతి ప్రవేశించినట్లయింది; ఆమె నోరు కొద్దిగా తెరిచింది; ముక్కుపుటాలు పెద్దవైనవి; కాళ్లు విపరీతమైన వేగంతో పనిచేయసాగినవి. త్వరలోనే ఆమె కళ్ళల్లో వికారం కనిపించింది; కనురెప్పల్ని మూసింది; ముఖంలోని కాంతి మాయమైంది. వెనక్కు వాలిపోయింది. కాళ్ళూ చేతులూ కదలటంలేదు, అవి జాచబడినవి. ఆమె ఊపిరాడనప్పుడు తన్నుకునే విధంగా బాధపడింది; ఒక దీర్ఘనిశ్వాసాన్ని విడిచింది; కాని మిగతా మిషన్ల మోతలో అది వినరాలేదు. యీ స్థితిలో కదలకుండా ఆమె కొన్నిక్షణాలు గడిపి, ముఖంమీది స్వేదబిందువుల్ని జేబురుమాలుతో తుడుచుకొని, మిగతా పనికత్తెలవొంక సిగ్గుతోకూడిన చూపు చూసి, మళ్ళీ పని మొదలుపెట్టింది. మేస్త్రీ నా చూపు పనిచేస్తూన్నవైపు పరీక్షగా చూసి నన్ను ఆమె దగ్గిరికి తీసుకొని వెళ్ళింది. ఆమె సిగ్గుతో కుంగిపోయింది. ముఖాన్ని దించేసుకుంది. మేస్త్రీ మాట్లాడకముందే ఏదో గొణిగింది. తరువాత కుర్చీలో సరిగా కూర్చోమనీ, కుర్చీ చివర్న కూర్చోవద్దనీ మేస్త్రీ ఆమెను హెచ్చరించింది.

'నేను వొచ్చేస్తూండగా మరో మిషన్ విపరీతమైన వేగంతో, హాలులో మరోవైపు పనిచేయసాగింది. మేస్త్రీ చిరునవ్వు నవ్వి, అలాటిది చాలా ఎక్కు

వగా జరుగుతూనేవుంటుంది కనుక ఎవ్వరూ పట్టించుకోరని అన్నది. కుర్చీ చివర్న కూర్చొన్నట్లయితే స్వరతిజరిగే ఉద్దేశ్యమేననీ, మరీ యువతుల్లోనూ, కొత్తగా పని నేర్చుకుంటున్నవాళ్ళల్లోనూ యీ ఉద్దేశ్యం ఎక్కువగా కనిపిస్తుందనీ మేస్త్రీ చెప్పింది.'

## కుట్టుమిషన్, ఫలితాలు

కుట్టుమిషన్ మీద పనిచేసేప్పుడు స్వరతిద్వారా ఉద్రేకం పొందనట్లయితే, అది రాత్రిళ్లు స్వప్నస్ఖలనాలకు దారితీయవొచ్చనే అభిప్రాయాన్ని ఫాదర్ జిల్ అనే ఆయన వెలిబుచ్చాడు. పగలంతా కూర్చుని కాళ్లాడించినందువల్ల కండరాలకు కలిగిన ఇరిటేషన్ ఫలితం ఇది కావొచ్చు. కుట్టుమిషన్ మీద పనిచేయటంలో ముఖ్యంగా సీలుమండలు వేగంగానూ, బలంగానూ తొక్కవలసి ఉంటవి; ఐతే దీనికి తొడలదగ్గరి కండరాలు బిరుసెక్కి, అవి దగ్గరగా జేర్చబడందే కుదరదు. శరీరాన్ని ఒక భంగిమలో ఉంచినందువల్ల యీ వొత్తిడి లైంగిక యంత్రాంగం మీదికి మళ్ళించబడుతుంది. ఐతే యీ స్వప్నస్ఖలనాలు కలగటంకానీ, స్వరతి ద్వారా సంతృప్తిని పొందటంకానీ, కేవలం కుట్టుమిషన్ పనివల్లనే అనుకోవటం పొరపాటు. కుట్టుమిషన్ మీద ఏళ్ళతరబడి అనుభవంవుండి, లైంగికంగా సరైన పెరుగుదలా వాంఛలున్నవారు అనేకమంది, తమకు ఎన్నడూ స్వరతి అనుభవం జరగలేదని చెప్పుతున్నారు.

## స్వరతి : కొన్ని ఆటపాటలు

కొన్ని ఆటపాటల్లో స్వరతికి దారితీసే అవకాశాలు ఉన్నట్లే తోస్తుంది ఉదాహరణకు తొక్కుడుబిళ్ళ, తాడుమీద గెంతటం, ఒప్పులకుప్పా మొదలైన జాతీయమైన ఆటలు లైంగిక యంత్రాంగంమీద వొత్తిడినిచ్చే అవకాశాలున్నవి. కొన్ని అలవాట్లుకూడా మంచివికావని పెద్దవాళ్ళు అంటూంటారు. ఉదాహరణకు: ఆడపిల్ల కాళ్లాడించటం, లేదా గుమ్మంమీద కూర్చోవటం మొదలైనవి. వీటి వెనుక దాగిన రహస్యం స్వరతిని ప్రోత్సహించినట్లవుతుందేమోననేమో?

## సైకిలు : స్వరతి

సైకిల్ తొక్కటంవల్లకూడా స్త్రీలలో స్వరతినుంచి కలిగే తృప్తి వుంటుందనే అభిప్రాయంవుంది. మోల్ అనే ఆయన తన అనుభవంలో కొంతమంది వివాహితలూ, మరికొంతమంది అవివాహితలూ, సైకిల్ తొక్కటంద్వారా కొంత లైంగిక తృప్తిని పొందుతున్నారని చెపుతున్నాడు; కొన్ని సందర్భాలలో యీ ఉద్రేకం స్ఖలనంవరకూ వెళ్ళటంకూడా కద్దట! ఐతే యీ అనుభవం జరగాలంటే సీటు చాలా ఎత్తుగావుండి, ముందుభాగం పైకి కొనతేలివుండి, జననేంద్రి

యీాలమీద వొత్తిడిని కలిగించే విధానంలో ఉండాలి. సరైనసీటు వున్నట్లయితే తొడ కండరాల సహాయంతో మడమలు మాత్రమే పనిచేయటం జరుగుతుంది; లైంగిక యంత్రాంగానికి సంబంధించిన ఇతర కండరాలకు పనిఉండదు. సైకిల్ తొక్కటంవల్ల స్ఖలించిన కేసుల్లో ఆ తప్పు సైకిల్ తొక్కేవారిదేకాని, ఆ యంత్రానిది ఎంతమాత్రం కాదనే అభిప్రాయాన్ని చాలామంది వైద్యప్రముఖులు వెల్లడించారు.

ఐతే యీ వైద్య ప్రముఖుల అభిప్రాయం నూటికి నూరుపాళ్లూ నిజమేనని ఒప్పుకునేందుకు వీల్లేదు. మొదట్లో వొచ్చిన సీట్లు ఎత్తుగావుండి, ముందుభాగం కొనతేలి పైకి పొడుచుకొని ఉండటంవల్ల లైంగికంగా కొంత రాపిడిని కలిగించి వుంటుంది. పోతే బల్లపరుపుగావున్న సీట్లు రావటం మొదలయ్యాక, యీ రాపిడి జాడాపు లేకుండానే పోయిందని చెప్పవొచ్చు. మనదేశంలో స్త్రీలు సైకిల్ తొక్కటం చాలా అరుదుకనుక యీ విషయాన్ని ఎక్కువగా చర్చించ అవసరంలేదు.

## దుస్తులు : స్వరతి

దుస్తుల తీరువల్లకూడా లైంగిక యంత్రాంగం రాపిడికి గురవటం, స్వరతి ద్వారా తృప్తిపొందటం జరగొచ్చు. బిగువైన డ్రాయర్లను ధరించే అలవాటులేని స్త్రీలు, వాటిని ధరించినప్పుడు కామోద్రేకాన్ని పొందుతూన్నట్లు తోచటంవల్ల, వాటిని ఉపయోగించటమే మానివేసిన సందర్భాలు ఎన్నో ఉన్నవి. బిగువైన డ్రాయర్‌వల్ల బ్లాడర్‌మీది వొత్తిడి కొంత తగ్గుతుందనే అనుభవంకూడా కొంత మందికి లేకపోలేదు. మొత్తంమీద దుస్తులధారణ కాస్త వొదులుగా ఉండటమే మంచిది; ఇందువల్ల శరీరాంగాలు స్వేచ్ఛగా తమ పనులను నిర్వర్తించుకో గలుగు తవికూడాను.

లైంగికోద్రేకాల్ని పొందటం బట్టరాపిడివల్లకూడా సంభవమే! స్వరతికి మొట్టమొదటిసారి ప్రోత్సహించేది చాలా కేసుల్లో బట్టరాపిడే! పురుషాంగపు ముందుభాగం చాలా గొప్పస్పర్శజ్ఞానాన్ని కలిగివుండటంవల్ల యీ ఇబ్బంది ఏర్పడుతోంది. మహమ్మదీయుల్లో 'సున్నతి' యీపీడ వొదిలించుకునేందుకే ఏర్పడి ఉండొచ్చు. ఇందువల్ల పురుషాంగపు ముందుభాగం మొద్దుబారటం, దాని స్పర్శ జ్ఞానం సన్నగిల్లటం జరుగుతుంది. ఒకవిధంగా ఇది శీఘ్రస్ఖలనాల్నికూడా అరి కట్ట గలుగుతుంది.

## పనిపాటలు : స్వరతి

నిత్యజీవితంలోని పనిపాటల్లో ఎదుటివ్యక్తి ప్రసక్తే లేకుండా స్వరతి అనుభవాలు జరిగే అవకాశాలున్నవి. ఒకే భంగిమలో ఎక్కువసేపు కూర్చోవటం

వల్ల, లేదా నిలబడటంవల్ల ఒకరకం వొత్తిడిద్వారా కామోద్రేకం కలగవొచ్చు? ఇలాటిది కొంత తెలిసీ, కొంత తెలియకా జరుగుతూఉంటుంది. బ్లాడర్ మీద వొత్తిడి ఎక్కువైనప్పుడు, ఆ బాధనుంచి తాత్కాలికంగా తప్పించుకునేందుకు కొంత వరకూ లైంగిక యంత్రాంగంమీద వొత్తిడి చేయవలసి వుంటుంది; ఇలాటిదికూడా స్వరతి దరిదాపుల్లోకే వొస్తుంది.

పసిపిల్లల్లో కాళ్ళాడించటం ద్వారా ఆనందించటం లాటిది మనం నిత్యం చూస్తూనే వున్నాం. ఇది అనారోగ్య లక్షణమనే సాహసం ఎవరికీ లేదు, కాని నిత్యజీవితంలో కొన్ని అలవాట్లవల్ల లైంగిక యంత్రాంగంమీద వొత్తిడి తగలటం, అందువల్ల కొంతతృప్తి పడటం, చాలా సందర్భాల్లో గమనించబడకుండా, తెలియకుండానే జరిగిపోతూంటుంది. కొంతదూరం వెళ్ళాక విజం తెలుసుకో గలిగినా, ఒక దురలవాటు ఐవుంటుంది. కనుకనే, దానినుంచి వ్యక్తిగతంగా కొంత ఆనందాన్ని పొందటం జరుగుతూంటుంది కనుకా, అక్కణ్నుంచీ తెలిసేచేయటం, దాన్ని వొదిలించుకోలేక పోవటం సంభవిస్తవి.

## నాట్యము : స్వరతి

నాట్యం చేయటంలో శరీరకండరాలన్నీ పనిచేయసాగుతవి. యీ కండరాలలో సెక్సు యంత్రాంగానికి దరిదాపుల్లో వున్న కండరాలమీద వొత్తిడి కలగటం, అందువల్ల స్వరతి అనుభవం జరగటంపరిపాటి. కొంతమంది ప్రముఖుల అభిప్రాయం ఇది: స్త్రీ లైంగికంగా తృప్తిచెందాలంటే, ఆమె అలసిపొయ్యే వరకూ నాట్యం చేయటం అవసరం; ఇందువల్ల ఆమె క్లిటొరిస్‌కు వొత్తిడి తగలటం, కొంత కామతృప్తి పొందటం జరుగుతుంది. ఆ తరువాత దాంపత్యంలో ఆమె తేలిగ్గానూ త్వరగానూ స్ఖలించి పరిపూర్ణ తృప్తిని పొందగలుగుతుంది. బహుశా యీ ఉద్దేశ్యంతోనే కలకాలంగా నాట్యం ఒక లలితకళగానే పరిగణించబడుతూ, దానికి గొప్ప పవిత్రత ఆపాదించ బడి వుందేమో?

ఇంతవరకూ నాట్యం చేసేవారి విషయమైతే, ఇక నాట్యం చూసేవారి విషయం: నాట్యం నాగరిక జాతుల్లోకూడా విరివిగా చూడనవుతుంది. యీ నాట్యాలన్నీ కేవలం కామోద్రేకాన్ని కలిగించే ఉద్దేశ్యంతోనే ఏర్పడి, పండుగ పబ్బాలప్పుడూ, ఆనందించదగిన సందర్భాల్లోనూ అనుసరించ బడుతూండటం ఒక విశేషం.

## శరీరావయవాలు : స్వరతి

తమాషాఏమంటే స్వరతి ఒక్క లైంగిక యంత్రాంగానికే సంబంధించిందనీ దానిమీది వొత్తిడి వల్లనే యీ అనుభవం ఏర్పడుతూంటుందనీ చెప్పలేము. కొంతమంది వ్యక్తుల్లో శరీరంలోని ఇతర భాగాలమీద వొత్తిడికూడా స్వరతికి దారి

తీయటం కద్దు. యీ భాగాలు కామప్రేరిత స్థానాలైనా కావొచ్చు; ఒక్కొక్కప్పుడు కాకపోవొచ్చు.

ఇలాటిది పసిపాపల్లోనూ, కొద్దివయస్సున్న పిల్లల్లోనూ చూడొచ్చు. ఆ పిల్లలు చేతి బొటనవేలు కానీ, కాలి బొటనవేలు కానీ, చీకటం ద్వారా తృప్తి పొందుతుంటారు. దీన్నే ఫ్రాయిడ్ మొదలైన మనస్తత్వవేత్తలు స్వరతిగా పేర్కొన్నారు. కొన్ని సందర్భాలలో చెంపలమీద వొత్తిడి కలిగించుకోవటం ద్వారా కామతృప్తిని పొందటం గమనించబడింది. కామసంబంధమైన వూహాలు వొచ్చినప్పుడు ఒకో వ్యక్తి తనవికారాన్ని ఒకో విధంగా అణుచుకుంటాడు. ఒకడు తన చేతుల్ని బలంగా మెలిపెట్టుకోవటం, మరొకరు ముక్కు నలుపుకోవటం, మొదలైన యీ అలవాట్లు ఒకవిధమైన స్వరతిగానే చెప్పవలసిఉంటవి. ఇలాటిది విన్నప్పుడు చాలామంది తెలియకుండానే తప్పు చేస్తున్నామనే భావనకు గురవటంలో ఆశ్చర్యం లేదు!

## స్వరతి : ద్వేషభావాలు

ఒంటరి జీవితాన్ని గడిపేవారిలో నైతిక మనోనిబ్బరంవల్ల కానీ, స్వభావసిద్ధత వల్లకానీ స్వరతిపట్ల హేయభావాన్ని చూపగలగటం జరుగుతుంది. మంచి సంస్కారంవున్న ఒకామె 'లైంగికతృప్తి కృత్రిమ విధానంలో కలుగుతుందా అని నేను ఆశ్చర్య పడేదాన్ని. కాని ప్రయత్నించేందుకు బలవత్తరమైన ద్వేష భావం నన్ను దూరాన వుంచగలుగుతోంది.' అని రాస్తోంది.

ఇలాటి మనోభావాలే చేతులను కట్టివేయగలుగుతూన్నవని చెప్పవొచ్చు. ఇది ఆరోగ్యకరమైన ద్వేషభావనమనేందుకు సందేహం లేదు; దీన్ని చాలామంది స్త్రీలు సాధించగలుగుతున్నారు కూడా; కాని సకారణ వాదనతో కాదు; నైతిక దృక్పథంతోనూ కాదు. చెప్పలేని ఒకానొక హేయభావంతో ఐ ఉండొచ్చు.

ఇక పురుషుల్లో కలిగే ద్వేషభావాలకు నైతిక దృక్పథం, రసగ్రహణశక్తి కారణాలు. ఐతే యీ విధంగా ఎంతో దూరంగా వున్న వ్యక్తుల విషయం కూడా స్వరతి సరిహద్దులకు దూరంగా వుందనలేము. ఎందుకంటే కృత్రిమ విధానాలూ, పరికరాలూ లేకుండానే, బైటనుంచి ఏ సహాయమూ లేకుండానే, కామోద్రేకాన్ని పొందటం, దాన్ని తీర్చుకోగలగటం జరగొచ్చు.

## స్వరతి : భావసంచలనం

ఉదాహరణగా ఒకానొక 57 సం. ల వయసున్న వ్యక్తి అనుభవం చూడండి: అతను ఉద్రిక్తపూర్వకంగా మాట్లాడగలడు. "లైంగికమైన భావాలు నాలో పని చేయకుండానే, కొంతమంది వ్యక్తులప్రక్కన కూర్చున్నప్పుడు నా స్వభావమంతా

శరీరాన్ని కదిలించి వేయగలుగుతుంది; నా ప్రయత్నం లేకుండానే కూర్చున్నవాణ్ని కూర్చున్నట్లుగానే స్ఖలిస్తాను. ఆత్మ తనతృప్తికోసం తనదారిని వెతుక్కుంది; ఒకానొక ఆరోగ్యజ్యోతి శరీరమంతా పాకినట్లుంటుంది. స్ఖలనమైనప్పుడు ఎంతో ఆనందంగా వుంటుంది."

ఆయన అనుకునే స్ఖలనంలో వీర్యం లేదు; యురేత్రానుంచి వెలువడే ద్రవపదార్థాలు ఉండిఉంటవి. అతని కామోద్రేకాలు చాలా బలహీనంగానూ, ఇరిటేట్ ఐనట్లున్నా కనిపిస్తవి...ఐతే మరికొంతమంది స్త్రీ పురుషుల్లోకూడా ఇలాటి చిహ్నాలే కనిపించినా, అవి కామోద్రేకాల్ని బలవంతంగా అణచటంవల్ల, అవి తెలియకుండానే తిరగబడుతూండటం కారణమని గ్రహించవలసి వుంటుంది. లైంగికోద్రేకాన్ని రెచ్చగొట్టే బొమ్మలూ, విగ్రహాల్నిగూర్చి విపరీతంగా ఆలోచించటంవల్ల, ఆరోగ్యవంతంగావున్న స్త్రీ పురుషుల్లో స్ఖలనం ఉండొచ్చని వేదాంతులు అంటూనే వున్నారు.

హామ్మాండ్ అనే ఆయన మానసిక రతిని గూర్చి చర్చిస్తూ, తనకు ఇష్టమైన వ్యక్తి దగ్గర ఉండి, కేవలం కామ సంబంధమైన ఆలోచనలతోనే స్ఖలించవొచ్చన్నాడు. సినిమాల్లో చూసే 'అప్సరసల్ని' గూర్చి మనోవేదనతో స్ఖలించగలిగిన కేసులు లేకపోలేదు. ఏవిధంగానూ, శారీరకమైన వొత్తిడిలేకుండానే కేవలం మనోభావాల బలంతో స్ఖలించగలిగిన కేసులు వైద్య చరిత్రలో చాలా వున్నవి.

ఒకవేళ మానసికభావ సంచలనం లేకుండానూ, శారీరకమైన ప్రయత్నాలు లేకుండానూ స్ఖలనం సంభవించినట్లయితే వేదాంతుల దృష్టిలో అదిపాపం కాదు; శాస్త్రజ్ఞుని దృష్టిలో అది అసాధారణత కూడాను. సెరుక్ అనే ఆయన రికార్డుచేసిన 50 సం. ల వయసున్న ఆమె చరిత్ర ఇది: ఆమె 10 సం. లుగా భర్తనుంచి విడాకుల్ని పొంది చాలా పవిత్ర జీవితాన్ని గడుపుతూంది. యీ వయస్సులో ఆమె విపరీతమైన స్ఖలనాలకు గురవుతూవుంది: యీ స్ఖలనాలకు వూహాలుకూడా సహాయం చేయటంలేదు మరి! ఇలాటివే మాకీగుల్లివడ్డి అనే ఆయన 3 కేసుల్ని చూశాడు.

ఇలాటి విపరీత ధోరణిని కనబరిచే వ్యక్తుల్ని గూర్చిన పరిశీలనలో కనబడేదేమంటే—వారు నిజానికి సాధారణ జీవులే. కాని కొంత అమాయకత్వంవల్లా, శిక్షణలోని లోపాలవల్లా, నైతికదృక్పథంవల్లా తమ కామతృష్ణను బలవంతంగా తొక్కి పారవేయ గలుగుతున్నారు. కాని కామసంచలనమనేది వారిని రాచి రంపాన పెడుతూనేవుంది. కామాన్ని ఎదిరించి నిలవగలిగేశక్తి క్రమంగా సన్నగిలటం, ఆ తరువాతి జీవితంలో తమ ప్రయత్నం లేకుండానే, తమకు తెలియకుండానే స్ఖలించేవరకూ వెళ్ళటం జరుగుతోంది.

## విచిత్ర వ్యక్తులు : స్వరతి

పైన చెప్పుతున్న రకం కామసంచలనాలకు గురైన కేసులు వైద్యచరిత్రలో అనేకం ఉన్నవి. క్రెబ్ల్ నాట్ జింగ్ అనే ఆయన రికార్డుచేసిన కేసులో - ఒకానొక స్త్రీ సాధారణమైన బొమ్మల్ని చూచినా, ఏకాస్త సంగీతం విన్నా విపరీతమైన కామసంచలనానికి గురయేది; తమాషా ఏమంటే దాంపత్యాన్నిగూర్చి ఆమెకు పాపం ఏమీ తెలియదు! — మరో ఆమె మంచిదృశ్యాలు — ఏ పచ్చని చేలో, లేదా సముద్రమో చూడగానే కామోద్రేకాన్ని పొందుతుంది. ఆమె తలలోని ఆలోచనలు కామంతో కూడినవైనప్పటికీ, ఆరూపాన్ని మార్చుకొని ప్రకృతి దృశ్యాలచాటున ఉండిపోయింది; ఇలాటి వ్యక్తి తనకు బాగా నచ్చిన పురుషుని గూర్చిన ఆలోచనల్ని కేంద్రీకరించినట్లయితే ఒక్క నిమిషంలో స్ఖలించగలదు! కామ సంచలనానికి తట్టుకోలేక పైనపేర్కొన్న ఇద్దరు స్త్రీలూ, ఇతరులకంట పడకుండానే ఎక్కడపడితే అక్కడ హస్తప్రయోగంద్వారా తృప్తిచెందేవాళ్లు!

## ఆలోచనలు : స్వరతి

ఆలోచనలు ఒక దారీతెన్నూ లేకుండా సాగటం అందరి అనుభవంలోనూ ఉన్నవిషయయే! మనకు తెలియకుండానే ఆలోచనలు సాగుతూంటవి. యీ ఆలోచనలద్వారా స్వరతి జరుపుదామనే ఉద్దేశ్యం లేకపోవొచ్చు; కాని కామ సంబంధమైన ఆలోచనల్ని వెనువెంటనే మార్చుకోకున్నట్లయితే, అవి స్వరతికి దారితీస్తవి.

వేదాంతులకు, యీ రకం ఆలోచనల్ని రేపుకునే వ్యక్తులు పెద్దసమస్యయి కూర్చున్నారు. కాథలిక్ వేదాంతం ఆలోచనలద్వారా స్ఖలించటం పాపమని నిర్ణయించింది. 18, 19, వ శతాబ్దాలలో చర్చ్లో యీ విధంగా స్ఖలించే వ్యక్తులు, పాపపరిహారార్థం డెకన్ ఐనట్లయితే 25 రోజులు, మాంక్ ఐతే 30 రోజులూ, ప్రీస్టుఐతే 40 రోజులూ, బిషప్ ఐతే 50 రోజులూ తపస్సును ఆచరించాలనే నియమాలు ఉండేవి.

స్త్రీలలో ఆలోచనలద్వారా స్ఖలించటమనేదాన్ని 17-వ శతాబ్దంలోనే కనుగొన్నారు. కొంతమంది స్త్రీలు తమ ప్రియుని పక్కన నిలబడినప్పుడు, లేదా అతనిగొంతు విన్నప్పుడు కామోద్రిక్తులై స్ఖలించటం కద్దని ఆశతాబ్దీక శాస్త్రజ్ఞులు చెప్పారు.

## మతము : స్వరతి

మానవుణ్ని మొదలంటా కదిలించి పారేసినవి రెండు విషయాలు: ఒకటి-మతము, రెండు-కామము. యీ రెంటికీ సంబంధించినదే సమాజ జీవనం కావటం వల్ల ఒకదాంట్లో ఏదైనా లోపం ఉన్నట్లయితే, అది రెండవదాంట్లో స్పష్టంగా

అధికమౌతూనేవుంది. స్వభావసిద్ధమైన యీ రెండు వాంఛలకన్నా పూర్వపుదే స్వరతి కావటంవల్ల స్వరతి పలుకుబడులు ఇటు మతైకంగా కూడా విస్తరించక తప్పలేదు. మతమనేప్పటికి, దేవతలకు సంబంధించినదనే తలపు రాకమానదు. ఐతే యీ "దేవత్వం" "మానవత్వం" ఆధారంగానే పెంపొందటం ఒక విశేషం.

కామ సంబంధమైన కోర్కెల్ని అణిచి పారేసినట్లయితే, ఆ శక్తి సామర్థ్యాలు వేరొక విధంగా ఉపయోగపడగలవనేది కలకాలంగా నమ్మబడుతూనే వుంది/ ఇందుకు అవకాశం లేకపోలేదు. చాలా తీవ్రంగానూ, తెలివిగానూ ఆలోచించగల మేధావుల్లో చాలామంది లైంగిక అనుభవాలు లేకుండానే బతకగలిగారు.

## వ్యక్తిగతమార్పులు : స్వరతి

ప్రేమతోగూడిన కాలమే, మారేందుకు సహాయపడే కాలమనేది గమనించదగిన విషయం. స్టర్‌బక్ అనేఆయన మానవుడిలో కలిగే మార్పులమీద చేసిన అనేక పరిశోధనల్లో యీ సత్యాన్ని రుజూ చేశాడు. యవ్వన ప్రాంగణంనుంచీ, యవ్వనపు మొదటికాలమంతటా వ్యక్తిలో ఎన్నోమార్పులు కనిపిస్తూంటవని సిద్ధాంతీకరించాడు.

యీరకం మార్పులకు సంబంధించినవే కామము, మతమూను. వివిధ దృక్కోణాల్నుంచి చేసిన పరిశోధనల తాలూకు ఫలితాలూ, పరిశీలనలనూ జోడించి యీ మార్పులు కామజీవనంలోనూ, మతైకమైన జీవనంలోనూ కూడా ఉంటవనే సత్యాన్ని తేలిగ్గా రుజూ చేయవొచ్చు.

## మతైక దృక్పథం

జాగ్రత్తగా పరిశీలించినట్లయితే మతం కామాన్ని అణచటానికి పుట్టిందని తోచదు. సంస్కరణ ప్రారంభమైన రోజుల్నుంచి చూసినట్లయితే కామాన్ని రెచ్చగొట్టే ఉద్దేశ్యంతోనే మత ధర్మాలూ, మతైకమైన కర్మకాండలూ జరిగినవని తోస్తుంది.

పురాతన మతైక కర్మకాండలన్నీ కూడా జాత్యాభివృద్ధిని రెచ్చగొట్టేందుకే ఏర్పడినవి. యీ విషయం ఋతుధర్మాలు అనే ప్రకరణంలో విశదంగా చర్చించబడింది.

రానురాను మతైక సూత్రాలన్నీ ఏకమై లైంగిక వాంఛలనుంచి వ్యక్తుల్ని దూరానవుంచేందుకే ప్రయత్నిస్తూన్నట్లు స్పష్టమౌతుంది.

## కామోద్రేకాలు : విముక్తి

హాన్ అన్నట్లుగా సౌఖ్యమయ జీవితాన్ని గడిపే దంపతుల అనురాగమంతా

త్వరలోనే తమ సంతానంపట్ల మళ్ళించబడుతుంది. ఐతే కామాన్నుంచి తప్పించుకునేందుకు బ్రహ్మచర్యం అవలంబించినట్లయితే, అది శారీరకంగా వేరొక రూపాన్ని ధరించక మానదు. బ్రహ్మచర్యం కట్టుదిట్టంగా ఉండాలంటే పురుషుడు బీజాలను తొలిగించుకోవటం పూర్వపు పద్ధతి. నాగలి పంటను ఇచ్చేందుకు వుపయోగపడే పరికరం; నాగలికి కట్టే ఎద్దుల బీజాలు తొలగించాక, వాటికి ఒక రకం పవిత్రత ఆపాదించ బడుతోంది. అంటే అవి కామంతో మరి కలుషితం కావనే అభిప్రాయం ఏర్పడిందన్నమాట!

క్రిస్టియానిటీ ప్రారంభదశలో చాలామంది ప్రాక్ దేశాల ఆచారాలనూ, భావాలనూ అనుసరించారు. మతానికీ సెక్సుకూ వున్న సంబంధాన్ని గ్రహించి, మేధావులు సెక్సును గూర్చి కాస్త లోతుగానే ఆలోచించారు.

క్రైస్తవ వేదాంతం వృద్ధిచెంద సాగాక, లైంగికమైన తలపులవల్ల మానవుడు సైతానుకు లొంగిపోతున్నభయం ఏర్పడింది. మాధ్యమిక యుగం నాటికే లైంగిక వాంఛలకూ, మతానికీ చాలా దగ్గిర, అవినాభావసంబంధం వున్నదనే విషయాన్ని మేధావులు స్పష్టంగా గ్రహించగలిగారు.

గొప్పవేదాంతి ఐన ఎక్వినాఫ్ — "మానవుడు భగవంతునికి ఇష్టమైన కార్యాలు చేయదలచిన మంచిరోజుల్లోనే, సైతాన్ వెంటాడి, స్ఖలనానికి దారి తీయిస్తుంది" అన్నాడు. 14-వ శతాబ్దంలో టవర్‌లోని ముసలియోధుడు తన కూతుళ్ళతో ఇలా అన్నాడు:

"ప్రణయంలోపడిన యువతులెవరూకూడా పూర్వంవలె భగవంతుని సేవ చేయలేరు. నేను చాలాకాలంగా అనేక కథలు విన్నాను: చర్చిలో, సర్వీస్ జరుగుతూండగా ప్రణయసంబంధమైన తలపులతో తమనుతాము ఉద్రిక్తపరుచుకుంటారు. ఏ ఇతరసమయంలోకన్నా, యీ సమయంలోనే వారు ఎక్కువ కామోద్రిక్తతకు గురవుతారు." ఆ తరువాత సముద్రానికి ఆవలివొడ్డునవున్న ఇద్దరు రాణుల కథచెపుతూ "వారికి వేళాపాళా లేదు. పవిత్రదినాలైన గురువారం, గుడ్‌ఫ్రైడేనాటి అర్థరాత్రికూడా కామవ్యాపారాలు చేసేవారు." అని ముగిస్తాడు.

## మతము : స్వరతి సంబంధాలు

17 వ శతాబ్దాంతంలో స్విఫ్ట్ అనే రచయిత మతానికీ కామానికీగల సంబంధాన్ని స్పష్టంగా రాయగలిగాడు. "ఏదోపూవాచిత్రాలను ఆరాధించేవారి ముఖకళలు కోరదగినవిగానే ఉంటవి. పోతే ఆధునిక ప్రణయ సంభాషణల్లో భుజాలు ఎగరేయటం, మాట్లాడేప్పుడు నట్లుకొట్టటం, అనవసరంగా కళ్లుతిప్పటం, పునశ్చరణ చేయటం, మూలగటం, నిట్టూర్పులు విడవటం ఒక ఆచారంగానే మారిపోయింది. ఐతే సాధారణ వ్యక్తులకన్న మహాపురుషులము, పరమపవిత్రులమనే వాళ్ళే పైనచెప్పిన ప్రవర్తనను బాగా అమలు జరపగలుగుతారు. —ఇంకావుంది.

# వింత ఆచారాలు

[ప్రాంతానికీ ప్రాంతానికీ సంబంధం లేకుండా అనేక వింత ఆచారాలు నేటికీ అమల్లో ఉన్నవి. వాటిని సేకరించి పంపినట్లయితే, ఈ శీర్షికకింద ప్రకటిస్తాము. వివిధప్రాంతాల పఠితలు ఆచారాలనూ, ఆ ఆచారాల అంతరార్థాలనూ వీలైనంతవరకూ విశదంగా వ్రాయగోరుతాము. పఠితలు మాకు సహకరిస్తారని నమ్ముతున్నాము.

— సం॥ అభిసారిక.]

గొడ్రాళ్లు గర్భవతులు కావటానికి చాలా సహజంగా ఉబలాటపడతారు. పిల్లల్ని కనటం స్త్రీకి న్యాయమైన ఆదర్శం. ఈ ఆదర్శాన్ని సాధించుకోవటంకోసం గొడ్రాళ్లు పడరానిపాట్లు పడతారు. వాళ్ళ మూర్ఖనమ్మకాల్ని వింటే మనకే ఎంతో ఆశ్చర్యం కలుగుతుంది. ఈ నమ్మకాలు ఒక్కో-దేశంలో, ఒక్కో-ప్రాంతంలో ఒక్కో-విధంగా ఉంటాయి.

మన ఆంధ్రుల్లో గొడ్రాళ్లు, కావమ్మ గుండంలో మునగటం, పూరీజగన్నాథస్వామి దేవాలయంలో అర్థరాత్రి కాళ్లకు గంతలుకట్టుకు నగ్నంగా పడుకోవటం చేస్తారు. అదిగాక, పురుడుపోసుకున్న ఆమె పురిటిస్నానం రోజున అదే మంచంమీద స్నానం చేస్తారు. ఆతల్లి తాలూకు గర్భధారణశక్తి తమకుకూడా సంక్రమిస్తుందని వాళ్ళ మూఢనమ్మకం!

హంగేరిలోని బేక్సప్రాంతం ప్రజల్లో ఇంకా విచిత్రమైన మూఢనమ్మకం ఉంది. కుక్క-లు సంయోగం చేసుకుంటున్నప్పుడు, వాటిని బలాత్కా-రంగా కర్రతోకొట్టి విడగొట్టి ఆ కర్రతోనే గొడ్రాలిని కొట్టినట్టయితే ఆమె గర్భవతి అవుతుందని పురుషులు నమ్ముతారు!

సంయోగక్రియలో ఇమిడిఉన్న గర్భధారణశక్తి ఈ కర్రకు అంటుకుని అది ఆ స్త్రీకి అందించబడుతుందట !!

★

గ్రీసులోనూ ఆసియామైనర్‌లోనూ జూన్ నెలలో వచ్చే థర ణీలియా అనే పర్వదినం గడిచినతర్వాత, అత్తి (Fig) మొక్క ఫలించడంకోసం ఒక దారుణమైన ఆచారాన్ని అచ్చటి ప్రజలు అవలంబిస్తారని W. A. పాటన్ అనే ఆయన వ్రాస్తున్నారు: సమాజం నిర్ణయించిన ఇద్దరు స్త్రీపురుషుల్ని పట్టుకొని, నగ్నంచేసి, వాళ్ల మెడల్లో నల్ల అత్తిపళ్ళనీ, తెల్ల అత్తిపళ్లనీ హారాలుగావేసి వాళ్ళిద్దరికీ పెళ్ళి చేస్తారు. ఆ స్త్రీ స్త్రీ జాతికే ప్రతినిధి. ఆ పురుషుడు, పురుషజాతికే ప్రతినిధి. ఈ స్త్రీ పురుషులిద్దరూ సంయోగంచేసి, పంటల్ని నిలబెట్టాలి. ఆ సంయోగ కార్యాన్ని ప్రత్యక్షంగా పరిశీలించటం ద్వారా వృక్షాలు ఉద్రిక్తమయి గర్భాన్ని ధరిస్తాయని అక్కడి ప్రజల నమ్మకం.

ఆ స్త్రీ తర్వాత ఆ పురుషులు నగ్నంగా ఉండగానే వారి రహస్యావయవాలమీద అడవి అత్తి కొమ్మలతోనూ, ఉల్లగడ్డలతోనూ దారుణంగా కొడతారు. ఈ నరక యాతనవల్ల ఆ స్త్రీపురుష లిద్దరిలోనూ కామవాంఛ అధికమౌతుందనీ, తద్వారా పంటలు విపరితంగా ఫలిస్తాయనీ వాళ్ళ నమ్మకం.

★

అండమాను దీవులలోని ప్రజలు తమలో ఆత్మలుంటాయని నమ్మరు. కేవలం అద్దంలో చూసుకున్నప్పుడు మాత్రమే వాళ్లకి తమ ఆత్మ కనిపిస్తుందట !

★

వరిపొట్లల్లో కేవలం మంచు పడటంవల్లనే వరి గర్భం ధరిస్తుందని గోదావరిజిల్లాల ప్రజలు నమ్ముతారు. సకాలంలో మంచు కురవకపోతే చేలు పొల్లురాలి పోతాయని వారి మూఢనమ్మకం.

★

మూర్ఖత్వం మాటకొస్తే ఒకజాతివారు మూర్ఖులనీ, మరోజాతి వారు కాదనీ అనటానికి వీల్లేదు. అందరూ ఏదో ఒక అంశంలో ఎంతో కొంత మూర్ఖులే. ఉదాహరణకి భారతజాతుల్ని అనాగరిక జాతులుగా పరిగణించే బ్రిటిషు పాలకుల దేశంలోనే సుల్కా లనబడే తెగవారు విపరీతమైన వర్షాల్ని అరికట్టటంకోసం ఎర్రగా కాల్చిన రాళ్ళని వానలో పడవేసేవారు. వానదేవుడు అగ్నిలోపడి కాలిపోతాడట! ఆభయంవల్ల వాన పడదని వారి నమ్మకం. ఇలాంటి ఆచారమే మన ఆంధ్రుల్లోకూడా ఉంది. చిన్న ఆడపిల్ల చేతిలో కొఱవిపెట్టి, దానిని నగ్నంగా వానలోకి పంపిస్తారు. ఆపిల్ల ఆ కొఱవిని ఆకాశం లోని వానదేవుడికి చూపిస్తుంది. అప్పటితో వాన ఆగిపోతుందట! ఈ ఆచారం రెండు దశాబ్దాలకాలం వఱకూ మన దేశంలో విరివిగా కనిపించేది.

సమాజ శాస్త్రవేత్తలకుమాత్రం ప్రాంతీయాభిమానాలుగాని రంగుద్వేషాలుగాని ఉండవని పై సత్యాన్ని ఒకేదృష్టితో ప్రకటించిన శాస్త్రవేత్తలే రుజువుచేస్తున్నారు.

★

వెంట్రుకలలో విద్యుచ్ఛక్తి ఉన్నదనీ, అది ఆయుర్వృద్ధికి తోడ్పడుతుందనీ, కేశసంస్కారంవల్లనే భారతీయులు అల్పాయుష్కులవుతున్నారనీ జటావల్లభుల పురుషోత్తంగారు ఒకసారి క్రాఫింగులను నిరసిస్తూ ఉపన్యసించారు. బహుశా ఆవిద్యుచ్ఛక్తినుంచి విద్యుద్దీపాలు వెలిగించటానికి వారు ఈమధ్య పంచవర్ష ప్రణాళిక వేశారేమో!

ఆంధ్రదేశంలో ఋతువతులైన స్త్రీలకు ఎక్కువ దోషాన్ని ఆరోపిస్తారు. ఆస్త్రీ నడిచినచోట పచ్చగడ్డికూడా మొలవదట! ఆ మైలగాలికి కూరగాయల పాదులు ఫలించవట! పిందెలన్నీ మాడిచచ్చి పోతాయట! అందుకని శుద్ధికోసం ఆమె ఋతుస్నానంనాడు ఆమె చేతనే పసుపునీళ్లు చల్లిస్తారు.

★

ఎంతకీ కాయని పనసచెట్టును మొదట్లో బాదితే కాస్తుందనే మూఢనమ్మకం ఆంధ్రుల్లో కొందరి అనాగరికుల్లో ప్రబలంగా ఉంది. అందుచేత వాటి మ్రానులపై రాళ్లతో కొడతారు. అవి కాయవలసిన కాలంలో కాయటంచూసి, అంతాతమ ప్రభావమేనని ఈ ప్రబుద్ధులు తలపోస్తారు. ఈ మూర్ఖనమ్మకమే గొడ్రాలయిన భార్య మెడ కూడా పనిచేస్తుంది. ఆమె వళ్లు హూనంచేసిన తర్వాత సంయోగం చేస్తే ఆమెగర్భవతి అవుతుందని వారి విశ్వాసం! ఇటువంటి మూర్ఖ నమ్మకాలు దాంపత్య జీవితంలోని సుఖాన్నిఎట్లా హరిస్తాయో అభిసారిక పాఠకులకు విదితమే!

★


ముఖ్యంగా చదువతగ్గ 3 పుస్తకాలు!

1. సెక్సుమర్మాలు:(మొదటిభాగం)
2. గర్భనిరోధం
3. సెక్సు మర్మాలు (రెండవభాగం)

అందమైన ముఖచిత్రాలతోవున్న ఈ పుస్తకాలు ఒక్కొక్కటి 0-3-0 మాత్రమే! ఎనిమిదణాలు మనియార్డరు ద్వారా పంపినవారికి 3 పుస్తకాలూ పంపబడుతవి. ఏజంట్లకు 25% కమిషన్. కమిషన్ మినహాయించుకొని పైకం పంపినవారికే పుస్తకాలు పంపబడుతవి. శాంపిల్ కాపీ కావాలంటే ఒక్కొక్క దానికి నాలుగణాలు తపాలా బిళ్ళలు పంపాలి.

జాతీయ ప్రచురణలు
పోస్టుబాక్సు 1878
5. వెంకట్రామయ్యర్ వీధి, మద్రాసు. 1.

నపుంసక తైలం


అంగనరములు బలహీనత చెంది, చిన్నదైన, తిరిగి యథాప్రకారమై పూర్తి సంభోగ సౌఖ్యమనుభవించుటకు.

1 సీసా రూ. 11-4-0

గర్భనిరోధిని

ఇటుమీదట గర్భం రాకుండా ఆపుటకు బహిష్టు రోజులలో సేవించే మందు. శరీరారోగ్యంకు భంగంలేదని అనేకమందిచే నిర్ధారణ చేయబడినది. 1,2, సం॥ల వరకు మందు గుణం యిచ్చును. 1సీసా రూ. 10/- వి. పి. 1-4-0. కావలసినవారు పైకం ఎడ్వాన్సుగా పంపేది. దర్శిలా అనేక జీవితకష్ట వ మందులు బయలుదేరుచున్నను, 50సం॥ల ప్రఖ్యాతి నమ్మకం కలది యీసంస్థయే!

డాక్టర్ రత్నం సన్సు మెడికల్ హాల్
మలకపేట బిల్డింగ్సు, హైద్రాబాదు.



# ఇరుగు, పొరుగు

పి. శ్రీనివాసరావు

చంద్రశేఖరం నిద్రనుంచి అదిరిపాటున లేచాడు. విసుగ్గా, కళ్ళునులుముకుంటూ నలువేపుల చూపు సారించాడు, ఆ గొడవేమిటో తెలుసుకుందామని. అప్పుడప్పుడే తెల్లవారుతోంది, రణగొణధ్వని ప్రారంభమైంది అప్పుడే! ఆ కేకలు దూసుకువచ్చి తన నిద్రని భంగం చేశాయి. వెళ్ళి వొక్కమారుగా ఆవిడ పీక నొక్కేద్దామన్నంత ఆగ్రహం వచ్చిందతడికి. మరుక్షణాన తనని తాను సంబాళించుకుని, ప్రక్కనే జరుగుతున్న వాగ్వివాదాన్ని వినసాగాడు.

"మేమిచ్చేవి డబ్బులుకావూ? మీకు బొత్తిగా నీతి నియమాలుండవ్!" రెట్టించిమాటేడే కంఠం పక్కవాటాలోని సుందరమ్మగారిది.

"అలా అంటారేమ్మా, డబ్బులు డబ్బులని? మిమ్మల్ని మోసంచేసి మేం మడిమాన్యాలు సంపాదిస్తున్నామా?"

"మడిమాన్యాలు సంపాదించే దురాశ లేకుంటే రోజూ యీ నీళ్ళపాలెందుకు పోస్తావ్? ఇట్లా యెందరినోట్లో మట్టి కొడదామని?"

'నచ్చకపోతే నచ్చలేదనండి గానీ, మీయిష్టం వచ్చినట్లు మాటంటే పడేవాళ్ళు లేరమ్మోయ్! ఏదో యీపూట గేదెకు జబ్బుచేసింది గనక పాలు అట్లావున్నాయి గానీ, రోజూ బాగుండడంలేదూ?"

"ఈ కాకమ్మ కథలు మరెవరికన్నా చెప్పు! నువ్వు పాలు పోయదలచుకుంటే సరిగ్గాపొయ్య్. లేకుంటే మా వాడుక మానెయ్! అంతే!"

"ఏమిటమ్మా బెదరింపులు! ఇంతకంటె మంచి పాలుపోసే వాళ్ళని చూపెడితే, మీకు నేను పాలు వూరికే పోస్తాను!"

"నీతో సవాళ్ళేమిటి మాకు? నువ్వుమానేస్తే మహారాజులా పోసే వాళ్ళున్నారు తెలుసా! ఇదే చెబుతున్నా ఆఖరిమాట! రేపట్నుంచిసరిగా లేకుంటే నీపాలు మాకక్కర్లేదు!"

"ఏమో తల్లీ! మీకు నచ్చేపాటెక్కడనుంచి తేనూ?"

పక్కవాటాలోని సుందరమ్మగారి వూపిరితిత్తులు చాలా బలమైనవై వుండాలి, అలా యెప్పుడూ వాగగలిగి నందుకు! శేఖరం ఆఘోష భరించలేక లోలోపల మండి పోతూవుంటాడు. ప్రతివాళ్ళతో ఆవిడ యిదే వరుస! గిల్లికజ్జా పెట్టుకుంటుంది. ఇక యేమీతోచక పోతే పిల్లల్ని సాధిస్తుంది. శేఖరం మటుకుమనశ్శాంతిని కోల్పోతున్నాడు. ఆయిల్లాలి రభస కారణంగా—ఆవిడ అస్తమానం యెందుకలా రుసరుసలాడుతూ వుంటుందో, యెంత యోచించినా అర్థం చేసుకోలేక పోతున్నాడు శేఖరం. అవ్యవధిగా అలా వాదులాడే వోపిక యెక్కడిదోనని ఆశ్చర్య పోతుంటాడు.

సుందరమ్మ వయసు మహా అయితే ముప్ఫయ్ దాటదు, ఇద్దరు మొగపిల్లలు వొక ఆడపిల్ల ఆవిడ సంతానం. మనిషి అనాకారికాదు. పూర్తిగా చదువు సంస్కారాల్లేని స్త్రీకూడా కాదు.

ఆవిడభర్త కొన్ని నెలలనుంచి మంచంపట్టి వున్నాడు, పక్షవాతంతో. మందులకయితేనేం, డాక్టర్ల ఫీజులకయితేనేం, బోలెడు ఖర్చుచేశాడు. ఐనా అతడిస్థితిలో ఆట్టేమార్పులేదు. కాస్త కూస్త వున్నవాళ్లు గనకా రోగానికవుతున్న ఖర్చుని తట్టుకోగలుగుతున్నారు.

శేఖరానికి అతడంటే యెంతసానుభూతో, సుందరమ్మమీద అంతక్రోధం. పూర్వం ఆఫీసుకి త్వరగావెళ్ళి, సాయంత్రం ఆలస్యంగా వొచ్చేవాడు. అలా యెక్కువగంటలు పనిచేసినందుకు అదనపు వేతనం గిట్టేది. దాంతో అప్పుల బాధలు కొంత తగ్గాయనుకుంటే, గుమాస్తాలెవరూ ఆఫీసుగంటలుమించి పనిచేయకూడదని పైనుంచి ఆకస్మికంగా వచ్చింది తాఖీదు! ఆఫీసులో అందరూ ఆ దెబ్బతో నీరైపోయారు. తనలాంటి మధ్యతరగతి కుటుంబాలు జీతాలు చాలక అవస్థపడుతూంటే, ఆ అదనపు వేతనం యెంతో సాయపడింది; అది కాస్తా యిప్పుడు సున్న! అందుకని శేఖరం పదింటికే ఆఫీసుకి వెళ్ళి, సాయంత్రంపూట త్వరగా యిల్లు చేరుతున్నాడు. దాంతో, ఆర్థికబాధ మళ్ళీ తలెత్తడమేగాక, సుందరమ్మ బెడద కూడ తోడైంది. మనిషి పూర్తిగా యిరుకులో పడిపోయాడు.

పోనీ యిల్లుమార్చి అద్దె తగ్గించుకుందామనుకుంటే, అదీకష్టమే. అతడికి ప్రస్తుతం తను వుంటున్న యింటి అద్దె యెక్కువే అయినా, అన్ని సౌకర్యాలూ

న్యూజసరిలోని 88 సం. ల వయసున్న ఇఫ్రియమ్ హార్నర్ అనే ఆయన 27-వ సారి తండ్రి అయాడు. అతని రెండో భార్య వయస్సు 43 సం. లు. ఆమెకిది 25 సం. ల దాంపత్య జీవితంలోనూ 13-వ కాన్పు. అతని మొదటి భార్యకు 14 మంది పిల్లలు; ఆమె 1918లో చనిపోయింది.

వున్నాయ్. ముఖ్యంగా తన ఆఫీసుకి రెండడుగులు! ఇన్నాళ్లూ అద్దె యెక్కువనిపించలేదు. అదనపు వేతనం ఆగిపోయేసరికి అద్దె యెక్కువనిపించింది!

ఆలోచనలోపడి, లేచి కాలకృత్యాలు తీర్చుకోవడం మరిచాడు. పొరుగింటిపోరు కొత్తదిగాదు. తప్పే యోగం అసలే లేదు. ఆసమస్యకన్న ఆర్థిక సమస్య ముఖ్యమనిపించింది శేఖరానికి. యెన్నాళ్ళని అప్పులుపుడ్తాయి? వాటిని తీర్చే మార్గమేదీ? అద్దె తగ్గించుకో గలిగితే కొంతబాధ తీరవచ్చు.

తామిద్దరికీ ఇంత యిల్లెందుకను కున్నాడు. మూడుగదులు చాలవూ? అవును. వొకగదిని వొంటరిగా వుండే స్నేహితుడి కెవరికయినా అద్దెకిస్తే మంచిది. తన ఆలోచనకి తనే మురిసి పోయాడు. వెంటనే దాన్ని ఆచరణలో పెట్టాలి. మళ్లీమళ్లీ ఆలోచిస్తే, వెనకాడతానేమో అన్న భయం వేసిందతడికి.

హుషారుగా యీలవేసుకుంటూ పడకనుంచి లేచాడు, ఏదో సాధించి నట్టు! ఈరోజే స్నేహితులు నలుగురికీ ఆ విషయం చెప్పాలి. తనదాకిని తను పోయేవాడెవరయినా దొరికితే- ముందు గది అద్దెకిచ్చెయ్యవచ్చు.

శేఖరం తలవంచి యేదో వ్రాసుకుంటున్నాడు, ఫైలులోని కాగితాలు తిరగవేస్తూ.

"సార్!"

శేఖరం తలఎత్తి చూశాడు. ఆఫీసు బంట్రోతు యెవరో అపరిచితుణ్ణి వెంట బెట్టుకుని వచ్చాడు.

"ఈయన మీకోసం వచ్చారండీ!" అని చెప్పేసి బంట్రోతు వెళ్ళి పోయాడు.

"కూచోండి!" శేఖరం అతడికి తన పక్కనేవున్న స్టూలు చూపించాడు. అత నాసీనుడయాక అడిగాడు.

"ఏమండీ? ఏం పనిమీదవచ్చారు?"

"నా పేరు రాజగోపాలరావండి. ఇన్ కంటాక్స్ ఆఫీసులో పనిచేస్తు న్నాను. రామమూర్తిగారు పంపితే వచ్చాను."

నేరాలు చేసినవాళ్ళను సత్ప్రవర్తకులుగా మార్చటం ఎలా? యీసమస్య ప్రపంచంలోని అన్ని ప్రభుత్వాలనూ చాలాకాలంగా వేధిస్తూనే వుంది. వారిచేత రక్తదానం ఇప్పించటం చాలా ఉత్తమమైన పధతిగా 20 సం. ల అనుభవంవున్న బెర్ట్రిచిస్లిల్ అనే ఆయన పేర్కొంటున్నాడు. యీవిధానంవల్ల, నేరస్థుడు తానుకూడా మానవజాతికి సేవచేయగలననే మనోబలాన్ని పొందుతాడు. యీవిధానంలో పరివర్తన చెందిన నేరస్థుల్ని తన అనుభవంలో ఎరుగుదునని ఆయన అంటున్నాడు.

"ఓహో అతనా? నా క్లాస్‌మేట్, స్నేహితుడూ!"

"మీయింట్లో వొకగది ఖాళీగా వుందంటేను."

"అవును వుందండి." —

"మా ఆడవాళ్లు పుట్టింటికి వెళ్ళారు. తిరిగి రావడానికి కొన్నినెలలు పట్టవచ్చు. ఈలోగా యింటికంతకీ నేనొక్కడనే వుంటూ అంత అద్దె భరాయించడం. కష్టమని."

"ఖాళీ చేశారా?"

"ఇంకా లేదండి. మంచిగది దొరికితే ఖాళీ చేయ్యాలనే నావుద్దేశం."

"మీవుద్దేశం మంచిదే! మనబోటి వాళ్లం యీరోజుల్లో యింటి అద్దెకి జీతంలో అధిక భాగం ధారపోయాల్సి వస్తున్నది."

"ఫ్రెంచి స్త్రీలను గూర్చిన దురభిప్రాయాలు చాలా దేశాల్లో ఉన్నవి. వారు చాలా రసికురాండ్రనీ, తేలిగ్గా కామోద్రేకాన్ని పొందుతారనే ప్రతీతి వున్నట్లు కనిపిస్తుంది. కాని అదంతా అబద్ధం. ఇతర దేశీయుల స్త్రీల కామవాంఛలవలెనే ఫ్రెంచి స్త్రీల కామవాంఛలు కూడా ఉంటవి. వారి నైతికదృష్టి, ఇతర దేశాల నైతికదృష్టికి ఏమీ తీసిపోదు."

—హాలీవుడ్‌లోని ఒకానొక ఫ్రెంచి సినీతార

"అందుకే కొన్నాళ్లయినా పొదుపుగా వుందామని నా ప్రయత్నం."

"అయితే ఆయిదింటికి రండి. మాగది చూపెడతాను. మీకు నచ్చితే ప్రవేశిద్దురుగాని!"

"అలాగే! శలవు." అంటూ అతను లేచాడు.

రాజగోపాలరావు ఆగదిలో ప్రవేశించి అప్పుడే నాలుగునెలలు కావస్తున్నది. మొదట్లో అతను రెండుమూడు నెలలకంటె యెక్కువ వుండనన్నాడు. తనభార్య కాన్పు అవుతూనే మరోచిన్న యిల్లు చూసుకొని, గది ఖాళీచేస్తానని చెప్పాడు. శేఖరం అందుకు కాదనలేదు. రెండునెలలు పాటయినా అద్దె తగ్గించేచాలని అతడి వుద్దేశం. పైగా రాజగోపాలరావతడికి యోగ్యుడిగా, స్నేహపాత్రుడుగా కనిపించాడు. అదీగాక, తనకి కాలం యిప్పుడు సులభంగా గడుస్తోంది.

శేఖరం గదిలోకూర్చుని యేదో పత్రిక చదువుకుంటున్నాడు; క్రమంగా చీకటిపడుతున్న సమయాన, కొన్నిక్షణాల అనంతరం పక్కవాటాలోంచి నవ్వులు వినవస్తూవుంటే పత్రికని కింద పెట్టివేశాడు. ఎంతో అన్యోన్యంగా తన భార్య, సుందరమ్మ, కబుర్లు చెప్పుకుంటున్నారు. సూర్యుడు పడమట వుదయిస్తున్నాడాయేం, అని విస్తుపోయాడు శేఖరం! అతను, సుందరమ్మ నవ్వగా విన్న సమయాల సంఖ్య అత్యల్పం! ఆ సుందరమ్మేనా యీవిడ? చాలమార్పు వచ్చిందనుకున్నాడు. ఇప్పుడావిడ పూర్వంలా ధుమధుమలాడుతూ, అందరితో వాదులాడుతున్నట్టు కన్పించడం

లేదు. ఆవిడ ఆగ్రహానికి గురిఅయి పిల్లలు ఆక్రందించడమూ లేదు! శాంతి వాతావరణం ఏర్పడి దాదాపు నెల అయిందేమో. తనది గమనించనేలేదు! ఏదో పావకాశంగా నిద్రపోతున్నాడు. నిత్య రణఘోషలకు తనచెవులు దూరమయాయి|తనకీమార్పు స్ఫురించనేలేదు.

"ఏమండోయ్! ఇంటి వాసాలు లెక్కపెడుతున్నట్టున్నారే?" ఇంట్లో అడుగుపెడుతూ అతడిభార్య ప్రశ్నించింది.

'కాదు, కాదు! ఇదంతా కలా, లేక వాస్తవమా అని తర్కించుకుంటున్నాను!'

"దేనికొచ్చింది తర్కం యిప్పుడు?"

"ఆదేమిటి? సుందరమ్మగారు అంత ఖులాసాగా కబుర్లు చెబుతూ వుండడం ప్రపంచ వింతల్లో వొకటిగాదా?"

ఆవిడ పకాలున నవ్వి, "మీదంతా విడ్డూరం! సుందరమ్మగారు అంత కఠినురాలనా మీ వుద్దేశం!" అంది.

"అబ్బే, అలాగన్నానా? ఏదో నాలుక కొస్త వాడి కదలని—"

"ఇప్పుడదేం లేదు లెండి! ఎంత సౌమ్యురాలైందను కున్నారు? పూర్వమయినా, కోపంమీద యెవరినయినా నాలుగు మాటలన్నా, మనసు మటుకు మంచిదే"

"పోనీ, బ్రతికాం! రాత్రింబగల్లు నా చెవులు చిల్లులుపడి పోయేవి! ప్రాణం యిప్పుడు హాయిగా వుంది. కానీ, మార్పుమటుకు చాలా విచిత్రంగానే జరిగిందనాలి!'

"మనిషి యెల్లకాలం వొకేలాగున వుండాలనా మీ సిద్ధాంతం, అయితే?"

"మనకిప్పుడు దాన్నిగురించి వాదనెందుకు? ఆమె మారింది, అదేపదివేలు!'

మాటల్లో ఆగిపోయారు, శేఖరాన్ని రాజగోపాలరావు వచ్చిపిలవడంతో.

'శేఖరంగారూ! నేను యీ రాత్రి బండికి వూరు వెళ్తున్నాను!'

'అర్జంటుగా వెళ్తున్నారు, అంతా కులాసాయేగదూ?"

'ఆఁ!'

'అయితే మీ పాప నెప్పుడు చూపెడతారు మాకు?'

'తీసుకు రావడానికి వీలుంటుందేమో చూసివద్దామనే వెడుతున్నాను. వచ్చేస్తామని వుత్తరాలమీద వుత్తరాలు వస్తున్నయ్ అక్కడినుంచి!'

'పోనీ యింకొన్నాళ్ళ పాటు అక్కడే వుండనివ్వండి తల్లీ పిల్లని!'

నాలుగేళ్ళ వయసున్న వ్యాండొట్టే జాతికి చెందిన ఒక కోడిపెట్ట తన రంగును మారుస్తుండటం, కోళ్ళ పెంపకంలో నిపుణులైన హెర్‌ఫోర్ట్ వాసుల్ని కలవరపెడుతోంది. మొదట్లో అది స్వచ్ఛమైన తెలుపురంగులో వుండేది; రెండేళ్ళ తర్వాత స్వచ్ఛమైన నలుపురంగుకు మారింది. యీ విధంగా అది యీకల్ని రాల్చినప్పుడల్లా రంగు మారుస్తూనే వుంది. దీనికి కారణం తెలియటంలేదు.

'నావుద్దేశమూ అదేనండి—అక్కడయితే అన్ని సదుపాయాలు వుంటయ్!'

'తొందరేముందండి! నచ్చ చెబితే సరి!'

'ఏమో మరి! మా ఆవిడకు నాభోజన వసతి గురించి ఆదుర్దా యెక్కువ. వస్తాను. బండికైమయింది!'

న్యూఢిల్లీలో జరిగిన ఒకానొక ఆపరేషన్‌లో, మూత్రపిండంలో 2,516 రాళ్లు తీయబడినవి. డాక్టర్ రతన్‌లాల్ ఖేరా అనే ఆయన, గంగాప్రసాద్ అనే కర్షకునిమీద జోషీ హాస్పిటల్‌లో ఆపరేషన్ చేశారు.

యీరాళ్లు $\frac{1}{4}$ అంగుళం నుంచీ అంగుళంవరకూ ఉన్నవి. స్ఫటికాలవలె ఉండి, నల్లని మచ్చలు కలిగి ఉన్నవి; మొత్తం బరువు పౌను.

రోగి 3రోజులుగా మాత్రమే బాధపడి వైద్య పరీక్షకు వొచ్చాడు. ఆపరేషన్ జరిగిన వారానికల్లా అతను మామూలు మనిషయ్యాడు. ఇన్ని రాళ్ళను ఒకే మూత్రపిండంనుంచి తీయటం వైద్య చరిత్రకు కొత్త విషయమనే చెప్పాలి.

'మంచిది వెళ్ళిరండి.'

రాజగోపాలరావు వెళ్ళిపోయాక, శేఖరాన్ని అతని భార్య అడిగింది, 'అదేమిటండీ! భార్యా బిడ్డల్ని యెన్నాళ్ళయినా తీసుకు రాడేం ఆయన?'

'ఏమంత ముంచుకొచ్చింది? చంటి పాపకు అక్కడే సుఖంగా వుంటే, మరో నెలవుంచితే యేం!'

'మహాబాగా చెప్పారు లెండి! అతను వెళ్ళిపోతే గది అద్దె మళ్ళీ మనం పెట్టుకోవాలని మీ భయమా యేమిటి?' అంటూ కొంటెగా నవ్విందావిడ.

''భలే కనిపెట్టావ్ గానీ, పద!"

రాజగోపాలరావు గది ఖాళీచేసి పది రోజులు దాటింది. అతను వేరే చిన్న యిల్లు వొకటి తీసుకొని తన వారిని తీసుకొచ్చాడు. శేఖరం, ఆ గదిలో మళ్ళీ యెవరినైనా ప్రవేశ పెట్టాలా, అక్కర్లేదా, అని సందిగ్ధంలో పడ్డాడు. అతనికే నిర్ణయమూ కుదరడం లేదు.

రాత్రంతా అదే ఆలోచిస్తూవుండిపోవడంచేత త్వరగా నిద్రపట్టలేదతనికి. సూర్యోదయమయినా పడక మీదనే వుండి పోయాడు.

పిల్లల్ని విసుక్కుంటూ, తిడుతున్న సుందరమ్మ వుగ్రస్వరం అతడి నిద్రని భేదించింది వొక్కుమ్మటుగా.

శేఖరం చిరాకుగా లేచాడు, 'మళ్ళీ యీ వుపద్రవం తలెత్తిందా భగవాన్! అయితే నాకిక శాంతి సున్నే!' అని గొణుగుతూ.

★

# చైనా జపాన్ దేశాల్లోని కొన్ని లైంగిక ఆచారాలు



- ★ వంశోద్ధారకుని అవసరం!
- ★ ఆడపిల్లల్ని అమ్ముకోవటం!
- ★ అతివాగుడుకు విడాకులు!
- ★ వ్యభిచార కళా విస్తరణ!
- ★ మత్తుపదార్థాలతో కామోద్రేకం!
- ★ కొజ్జాల ఉన్నత స్థితి!

చైనాలోనూ, జపాన్‌లోనూ లైంగిక జీవనంలోని కొన్ని ముఖ్యవిషయాలను యీ వ్యాసంలో తెలుసుకుందాం: యీ రెండు దేశాల్లోనూ, ఇండియాలోవలెనే పురుషాంగాన్ని బోలిన శిలలకు పూజచేసే ఆచారం కలకాలంగా వుంది. ఒకప్పుడు జపాన్‌లో పిల్లల ఆట వస్తువులుకూడా పురుషాంగరూపంలో ఉండేవట.

ఇక చైనీయులు రకరకాల దేవతలనూ పూజించటంకద్దు; వీటిల్లో చాలా భాగం స్తంభాకారంలో ఉన్నవే! వీటి ఉద్దేశ్యం సృష్టివిస్తరణ అనేందుకు సందేహంలేదు. జీవాన్ని ఇవ్వగల శక్తి సృష్టిని విస్తరించగల సామర్థ్యం యీ దేవతలకు అంటగట్టబడింది. యీరకం శిలలు జపాన్‌లోకూడా విరివిగా పూజించబడేవి. కాని సంస్కరణ ప్రారంభమైనప్పటినుంచీ యీ పూజలు నిరసించబడి, యీనాడు ఎక్కడా కనిపించవు. ఐతే ఆపాత శిలలు యీనాటికీ అక్కడక్కడ కనిపిస్తూంటవి. నేటికి కూడా పూజించబడే ఒకానొక విగ్రహం స్త్రీ మర్మావయవాన్ని పోలివుంటుందట!

ఆభాయాలు నేటికీ కనిపిస్తూనే ఉన్నవి. వివాహసమయంలో వధువును కర్రతో మెల్లిగా చరచటంతో ఆమెకు గొడ్రాలితనం రాదనే నమ్మకం కనిపిస్తుంది.

ఇక చైనాలో వంశవృక్షాన్ని నిలబెట్టేందుకు ప్రతి కుటుంబానికీ ఒక మొగపిల్లవాడు, వంశోద్ధారకుడు ఉండి తీరాలనేది సామాజిక శాసనంగానే పరిగణించబడుతూవుంది. చైనీయుని గృహిణికి పుత్రోదయమైతే, ఆమె ఎంతో గౌరవించబడుతుంది. ఒకవేళ ఆమెకు పుత్రులు కలగనట్టయితే చైనీయుడు పుత్రుని కనేందుకు ఎంతమంది భార్యల్నయినా చేపట్టవొచ్చు.

ఆడపిల్లలుండటం దురదృష్టం కిందనే జమ. సర్వసామాన్యంగా ఆడపిల్లల్ని బానిసలుగా కానీ, వ్యభిచారానికి కానీ అమ్మివేయటం జరుగుతుంది. ఏ కలవాని ఇంటికో బానిసగా అమ్ముడైన ఆడపిల్ల ఇంటి చాకిరీతో పాటు, ఆకుటుంబ

లోని పురుషుల కామవాంఛల్ని కూడా తీర్చవలసివుంటుంది.

పశ్చిమ నాగరికత అంతగా వ్యాపించని యీ దేశాల్లో గర్భవిచ్ఛేదాలు తక్కువనుకోవటం పొరపాటు. గర్భస్రావాలకు పెద్దకారణం ఇది: పెళ్ళికానిపిల్ల గర్భవతి ఐతే సమాజంలో చాలా నీచంగా చూడబడుతుంది; ఆ కుటుంబ గౌరవమంతా అడుగంటినట్లే! ఒకప్పుడు ఇలాటి పరిస్థితిలో ఆత్మహత్య తప్ప వేరొకమార్గమే ఉండేదికాదు.

కన్నెపొరను గూర్చిన పట్టింపు చైనీయుల్లో చాలా ఎక్కువ. శోభనం నాటి రాత్రి వధువు తెల్లని దుస్తుల్ని ధరిస్తుంది. మర్నాటి ఉదయం, ఆ దుస్తులు రక్తపు మరకలతో అత్తగారికి చూపబడాలి. యీ అగ్నిపరీక్ష తృప్తికరంగా లేనట్లయితే ఒకప్పుడు ఆ వివాహం విచ్ఛేదమైనట్లే భావించబడేది. కొన్ని సందర్భాలలో. యీ పరీక్షలో వధువు నెగ్గనట్లయితే, వరుడు పొందిన మానసిక గాయాలకుగాను, వధువు తాలూకు బంధువులు కొంత నష్టపరిహారాన్ని ఇచ్చుకోవాల్సి ఉంటుంది. యీ మొత్తం 'ఇంత' అని తేల్చుకునేందుకు బేరసారాలు సాగుతవి. కన్యాత్వాన్ని నిజంగానే కోల్పోయి, ఏ జంతువు తాలూకురక్తాన్నో సాక్ష్యంగా చూపుతూ, వరుల్ని మూర్ఖుల్ని చేసిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నవి.

శోభనంకాగానే కొద్దిరోజులపాటు వధూవరుల్ని దూరాన వుంచే ఆచారం వుంది. దీని అంతరార్థం ఇది: మొదటి సంగమంలో వధువు కన్నెపొర చెరగటం వల్ల కొంతబాధపడుతుంది; అదే విధంగా వరునికి కూడా పురుషాంగపు ముందు భాగం చిట్లటం వల్ల మానేందుకు కొద్దికాలం అవసరం. ఆధునిక లైంగిక వేత్తలూ, మనస్తత్వవేత్తలూ యీ పద్ధతి చాలా మంచిదని ఒప్పుకుంటూనే వున్నారు; సామాన్యంగా స్త్రీలో కనిపించే నిశ్చలత, మొదటిరాత్రి అనుభవంలో పొందిన బాధ తాలూకుదే కావటం చాలా సందర్భాల్లో నిజం. కొంతమంది భర్తలు వారి కామతృష్ణకే ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తూ, భార్యల పట్ల సానుభూతి చూపక పోవటంవల్ల, దాంపత్య జీవిత సౌఖ్యాలకు దూరమై పెద్ద జరిమానాలు చెల్లించవలసి రావటం సామాన్య విషయమనే చెప్పవొచ్చు.

బహుభార్యాత్వం చైనీయుల్లో పరిపాటి. పోతే ఉంపుడుకత్తెల్ని ఉంచుకోవటం (కనీసం నిన్న మొన్నటి వరకూ) ఒక ఆచారంగానే వుంది. ధనవంతులు తమకు కావలసినంత మంది స్త్రీలను కొనుక్కుంటారు. బీదవాడు ఒక్క భార్యతోనే తృప్తి పడతాడు. ఐతే భరించి పోషించగలిగినంత మంది భార్యల్ని కట్టుకునేందుకు వారి సామాజిక నిబంధనలు అడ్డుపడవు. ఒకరికన్నా ఎక్కువమంది భార్యలుకానీ, ఉంపుడుకత్తెలు కానీ వున్నా కుటుంబాల్లోని భర్త, మొదటిభార్య అనుమతితోనే ఇతర భార్యలతో సుఖించవొచ్చు. అంటే మొదటి భార్య ఇంటికి పెద్దగా భావించబడి, గౌరవించ బడుతుందన్న మాట!

ఒకవేళ ఏ భార్యనన్నా వొదిలించుకోవాలనుకుంటే, పాత చట్టరీత్యా

చైనీయునికి చాలా తేలికపని! భార్యా బిడ్డల్ని కనలేనిదనే ఒక్క విషయం మీద ఆమెకు విడాకులివ్వవొచ్చు. ఆమె వ్యభిచారిణి అని రుజూ చేస్తే ఆమెనూ విడనాడవొచ్చు. తమాషా-ఆమె కొస్త అతివాగుడు మనిషైతే విడాకులకు అది తగిన కారణమే! ఇతరభార్యల్తో వాగ్వాదాలు జరిపినా ఆమెకు విడాకు లివ్వవచ్చు. యీ రకంగా ఎంతో పెద్దలిస్టు వుంది; చైనీయునికి భార్యను తెచ్చుకోవటం ఎంత తేలికో, ఆమెను వొది లించుకోవటమూ అంత తేలికే!

ఒకప్పుడు రాజాస్థానాల్లో కొజ్జాలకు గొప్పస్థానం వుండేది. అలాటివారికి రాజకొలువు అర్హత ఉండేది. వారిని ఇతరకుటుంబాలవారు నియోగించరాదు. ఒకప్పుడు చక్రవర్తి దగ్గర 3,000 మంది కొజ్జాలు ఉండేవారట. యీ కొజ్జాలకూ భేదంవుంది. ఇతరదేశాల్లోని కొజ్జాలకు బీజాలుమాత్రమే తొలగించబడేవి. కాని చైనీయుల కొజ్జాలకు బీజాలతోపాటు, పురుషాంగంకూడ తొలగించబడుతుంది. పూర్వపు రోజుల్లో యీకొజ్జాలు క్రమంగా అధికారంలోకి వొస్తూ ధనవంతుల వుతూండేవాళ్లు. ఒకప్పుడు మొత్తం రాజదర్బారులో ఒక చక్రవర్తి మినహా మిగతా అందరూ కొజ్జాలేనట! వీళ్ళకు స్త్రీ నౌకర్లను నియోగించుకోవటం, వారిచేత సేవ చేయించుకోవటం అనుమతించ బడేది.

చాలాకాలంగా చైనాలో వ్యభిచారం ఒకజాతీయ పరిశ్రమగానే వుంది. కారణాలు ఇవి: కలకాలంగా పురుషులు తమ కామవాంఛల్ని రేకెత్తించుకోనేందుకు అనేకమార్గాలు కనిపెట్టి అనుసరిస్తూ వొచ్చారు. ఐతే చైనా చాలా దరిద్రంతో బాధపడేదేశం; నిజానికి అలాటి దేశంలో కామోద్రేకం చాలా తక్కువ మోతాదుల్లోనే కనిపించాలి. చైనా జనాభా 45 కోట్లు. వీరిలో దరిద్రుల్లాగే, భాగ్యవంతులుకూడాఎక్కువ. భాగ్యమంటూ ఉండాలేకాని, దాన్ని అనుభవించేందుకు వివిధమార్గాల అన్వేషణ ఆరంభమౌతుంది. భాగ్యవంతులు ఒక పటాలం పటాలం స్త్రీ జనాభాను తమకోసం ప్రత్యేకించుకోవటం సామాన్య సంఘటనగా మారిపోయింది.

దరిద్రం ఎక్కువకావటంతో, దరిద్రులు బతికేందుకుకూడా మార్గాలు, అన్వేషించబడసాగినవి. కనీసం కుటుం

> ఆస్ట్రేలియాలో అక్రమ సంతానం 1951 లెక్కల ప్రకారం చాలా అధికంగానేవున్నట్లు తోస్తుంది. ప్రతి 10మంది తల్లుల్లోనూ ఏడుగురు వైవాహిక జీవితానికి దూరంగా వుండే, మాతృత్వాన్ని పొందారు. ఆస్ట్రేలియాలోని సంతానం మొత్తంలో మొట్టమొదటి శిశువుల జననాలు నూటికి 28, పెళ్లి తంతు లేకుండానే సంభవించినవి.

బీదల సంఖ్య తగ్గటం ఒక మార్గం. అందులోనూ ఆడపిల్లలు కుటుంబానికి ఎప్పుడూ భారంగానే ఉంటారు కనుక, సాధ్యమైనంత త్వరలో వారిని బానిసలుగానో, వ్యభిచారిణులుగానో అమ్మివేయటం పరిపాటయింది. జనాభాలో స్త్రీలు అధికంగా ఉండటం మరో విశేషం. యీవిధంగా అటు బీదకుటుంబాల అవసరమూ, ఇటు ధనికకుటుంబాల విలాసమూ తీరుతోంది.

యీనాడు చైనాలోని వ్యభిచారాన్ని రూపుమాపాలని ప్రభుత్వం కంకణం కట్టుకున్నప్పటికీ, తరతరాలుగా వొస్తూ రక్తంలో మిళితమైపోయిన చైనీయుని స్వభావసిద్ధబుద్ధిని మరల్చటం అంత తేలిక కాదు. గతంలో అనేకవేలమంది స్త్రీలు తమ జీవితాలను వ్యభిచారవృత్తికి బలిపెట్టారు; యీనాటికీ అనేకవేలమంది వ్యభిచార రాక్షసి కోరల్లోనే ఉన్నారనేందుకు సందేహం లేదు. రాజమార్గాలు ఎప్పుడైతే మూసివేయబడినవో, మానవ బలహీనత దొంగదార్లలో తృప్తిపడేందుకు ప్రయత్నిస్తుంది. అందుకనే అనేకమంది స్త్రీలు అపహరించబడి, మెల్లిగా వ్యభిచార గృహాలకు తీసుకొని రాబడటం జరుగుతోంది.

> యీమధ్యనే వాషింగ్టన్‌లో పుట్టిన రెండుతలలు, నాలుగు చేతులున్న బిడ్డ, 4 నెలల 8 రోజుల జీవితాన్ని చాలించాడు. ఈవింత కవలను ప్రదర్శించేందుకు ఎంతడబ్బు ఇస్తామన్నా తల్లిదండ్రులు నిరాకరించారు. తండ్రి విచారంతో ఇలా అన్నాడు: "డానీ సంతోషంగా ఉండేవాడు; ఎప్పుడూ ఏడ్చేవాడు కాదు. వాడికి మంచి ఆకలి; ప్రతి 3గంటలకూ పాలు పట్టాల్సిందే!....ఏమైతే నేం వాడిచావే మంచిదనుకుంటాను!"

వ్యభిచార గృహాధికారులు యీ పిల్లలకు క్రమశిక్షణను ఇస్తారు; వారికి లలితకళలు—నాట్యం, సంగీతం మొదలైనవి నేర్పించి, వారి విలువల్ని పెంచి రసికుల్ని ఆకర్షించేందుకు వినియోగిస్తారు.

ఇక జపాన్‌లోని వ్యభిచారం తూర్పుదేశాలన్నిటినీ మించేవుంది. 1930 లోని లెక్కలప్రకారం జపాన్‌లో 12,000 లైసెన్సు తీసుకోబడిన వ్యభిచార గృహాలుండేవి. వీటిల్లో కనీసం 50 వేలమంది స్త్రీలు ఉంటారు. ఇవిగాక లైసెన్సు లేకుండానే నడిపించబడే వ్యభిచార గృహాలు చాలా ఉండి వుంటవి. యీ గృహాల్లో ఒక్క జపానీయులే కాకుండా వివిధజాతుల స్త్రీలు కూడా ఉండటం ఒక విశేషం.

జపాన్ వ్యభిచారిణిని 'గైషా' అని పిలుస్తారు. యీమె సాధారణ వ్యభిచారిణివలె నీచజీవితాన్ని గడపదు. ఆమెకు లలితకళల్లో ప్రవేశం వుంటుంది. విటు

లను ఆటపాటల్తో రంజింపచేస్తుంది. తనకు ఇష్టంకానిదే తాకనీయదుకూడాను. ఇండియాలో పూర్వకాలంలో రాజాస్థానాల్లోవుండే 'గణిక' తరగతిది. విలాసజీవితం, స్వేచ్ఛాజీవితాన్ని గడుపుతూ కులాసాగా కాలాన్ని వెళ్ళబుచ్చేందుకు సహాయపడటమే ఆమె ధర్మం. ఆపైన ఆమె ఇష్టానుసారం వ్యభిచరించవచ్చు. ఒకప్పుడు జపాన్‌లో యీ గైషాలసంఖ్య ఒక లక్ష దాకా వుందని అంచనా వేయబడింది.

నల్లమందు తినటం, గంజాయి తాగటం మొదలైనవి యీ తూర్పుదేశాల్లో చాలా కాలంగా ఉంటూన్న అలవాట్లే. యీ అలవాటును బౌద్ధమతం కూడా ఖండించలేదు. ఐతే తూర్పుదేశాల వారికి ఎక్కువహాని చేయని యీ మత్తు పదార్థాలు, పశ్చిమదేశవాసుల్ని తలక్రిందులు చేస్తవి. బహుశా తూర్పు దేశీయుల రక్తంలోనే యీ మత్తుపదార్థాలను ఎదిరించి నిలవగల శక్తి తరతరాలుగా వొచ్చి ఉండాలి. నల్లమందు మత్తుతో నిద్రించి లేవగానే, తూర్పు దేశీయుడు ఎంతో శక్తి సామర్థ్యాలను పొందినట్లు, లైంగిక వాంఛనూ, శక్తినీ అధికంగా పొందగలడనీ, అందువల్ల దాంపత్యంలో ఎక్కువకాలం గడపగలడనేనమ్మకం చాలాకాలంగావుంది.


ఇలాటి ఆచారాలే మరికొన్ని ఇతర జాతుల్లోనివి మరోసారి తెలుసుకుందాం. ★


# పురుషత్వానికి స్వాగతం!

ప్రాణమిత్ర : శీఘ్రస్ఖలనం, వీర్యం బలహీనమవటం, సాంద్రతను కోల్పోవటం, సరైన లేపనశక్తి లేకుండటం, వక్రమార్గాల్ని అనుసరించటం వల్ల పురుషాంగపు రూపంలో మార్పురావటం, స్వప్నస్ఖలనాలకు ఎక్కువగా గురికావటం, నీరుడులో వీర్యంపోవటం, తీగెలమాదిరిగా నీరుడు రావటం, నిద్రపట్టకుండటం, చూపు మందగించటం, నరాలబలహీనత్వం, అలసటచెందటం, రక్తక్షీణత, ఎండిపోవటం, కాళ్లూచేతులూ వొణకటం, జ్ఞాపకశక్తి తగ్గటం, మలబద్ధకం, తిన్నది సరిగా జీర్ణంకాకుండటం, వెన్నుపోటు-మొదలైనవాటికి రామబాణంలాటి మందు! స్త్రీలలో ఋతుసంబంధమైన లోపాలు, బలహీనత మొదలైన వాటిని కుదుర్చుతుంది. దీంతోపాటు మదనలేపం కూడా పైపూతకు వాడినట్లయితే దాంపత్య సుఖాన్నిపొందవొచ్చు. దీనికి పత్యపానాదులులేవు.

ప్రాణమిత్ర డబ్బా రూ. 6-0-0 మదనలేపం బుడ్డీ రూ. 6-0-0
జీవమిత్ర : (మలబద్ధనివారిణి) రూ. 0-12-0 . పోష్టు ఖర్చులు రూ. 2-4-0
పై మందుల సెట్టు పోష్టు ఖర్చులతోసహా రూ. 15/- వి. పి గా పంపబడవు.

వివరాలకు : కేరళ వైద్య శాల, (అ-8)
పోష్టుబాక్సు 473, వేపేరి, మద్రాసు, 7.




సౌందర్యాన్ని చూసి కలవర పడే వాళ్ళలో నేనొకడని. సముద్రపు ఒడ్డున చక్కని ప్రకృతి రమణీయకతతో వెల్లి విరిసే మేన్షన్సులో అడుగుపెట్టగానే నా జీవితక్రమమే మారి పోయినట్లు అనిపించింది. రకరకాల స్త్రీ పురుషులు మెరుపుతీగలలా సంచరిస్తూ వుండేవారు. వాళ్ళందరికీ ఏంపనో, ఎందుకోసం అలా తిరుగుతూ వుంటారో నాకు మొదట్లో అర్థం కాలేదు. 20 వ శతాబ్దపు నాగరికత అంతా ఆభవనంలో నిండి వున్నట్లు కనిపించేది. ఒకరిమధ్య ఒకరికి ఏవిధమైనఅరమరికలు, స్త్రీపురుష వివక్షత నాకు అక్కడ కనిపించలేదు. విశాలమైన హాలులో స్త్రీలు పురుషులు కూర్చుని కబుర్లు చెప్పుకొనేవారు. టేబిలుటెన్నిస్, పింగ్ పాంగ్, కేరమ్స్, పేక మొదలైన ఆటలు ఆడుకొనేవారు. మరికొందరు తమగదులలో పాటలు పాడుకొనేవారు. కొన్నిగదులలోంచి రేడియో సంగీతం వినిపిస్తూ ఉండేది. ఏ పారిస్ నగరంలోనో కొత్తగా అడుగు పెట్టినట్లనిపించింది నాకు.

ఇద్దరు యువతీయువకులు నాముందు నుంచి నవ్వుకుంటూ వెళ్లిపోయారు. ఆ యువతి సన్నగా, పొడవుగా, అందంగా వుంది. ఆమె ముఖంలో ఓ విధమైన చిలిపితనం, ఆకర్షణ కనిపించాయి. ప్రపంచంలో యిలాంటి స్త్రీలు చాలా అరుదుగా వుంటారు. వాళ్ళను చూసి ప్రతిమనిషీ కలవర పడతాడు. అలాగే నేనూ ఒక్క క్షణం ఆశ్చర్యపోయి వూరు కున్నాను. వూరుకోక చేసేదేముంది గనక?

అత్యల్పకాలంలోనే అక్కడిచాలా మందితో నాకు పరిచయం కలిగింది. వాళ్ళతోపాటు నేనూ హాలులో కూర్చుని ఏ పత్రికో చదువుకొంటూ వుండేవాణ్ని.

“మీకు ఆటలు రావా? ఎప్పుడూ చదువుతూ కూర్చుంటారేం?”

వీణ మీటినట్టు మధురంగా ధ్వనించిన ఆ మాటలకు తల ఎత్తి చూశాను. ఆమె నాముందున్న కుర్చీలో కూర్చుని నాకేసి చిరునవ్వుతో ప్రశ్నార్థకంగా చూస్తోంది.

'నాకు ఒంటరిగా చదువుకోవడమంటే యిష్టం' అన్నాను. నా జవాబు ఆమెకు తృప్తి కలిగించినట్లు లేదు. ఆమె కూడా టేబిలు మీది పత్రిక తీసి చదువుకోసాగింది. అప్పుడే ఆటముగించిన మరో యిద్దరువచ్చి మా మధ్యవున్న రెండు కుర్చీలలోనూ కూర్చున్నారు. రౌండు టేబిలు చుట్టూ మేం నలుగురం కూర్చుని వున్నాం. ఆ యిద్దరిలోనూ ఒకడు ఆమెను ఉద్దేశించి 'చూడండి సుమిత్రాదేవిగారూ! మేం చాలా అలిసిపోయాం. మాకు కొంచెం కాఫీ ఇప్పిస్తే చాలా సంతోషిస్తాం!' అన్నాడు.

> "ఆకలితో మలమలమాడే కుక్కకు అన్నం పెట్టినట్లయితే అది నిన్ను కరవదు. కుక్కకూ మనిషికీ వుండే పెద్ద భేదమల్లా ఇదే!"
>
> —మార్క్‌ట్వైన్.
>
> "లోకంలో ఏ ఇతర దేశంలోనూ సెక్సుమీద, అమెరికన్‌ల అంత ఎక్కువగా మాట్లాడటంలేదు. సెక్సును వారే కనిపెట్టామన్నంతగా వారు మాట్లాడుతారు!"
>
> —ఒక జర్మన్ నటి.

ఆమె చిరునవ్వుతో అతని విజ్ఞప్తిని మన్నించింది. మరో ఐదునిముషాలలో కాఫీ వచ్చింది. మేం నలుగురం కాఫీ తీసుకున్నాం. ఆమె తిరిగివస్తానని లోనికి వెళ్ళింది.

'నువ్వు ఎప్పుడూ ఆమెచేత కాఫీ తెప్పిస్తావేం?'

'ఫరవాలేదు. బాగా డబ్బున్నఆమె. మనకు కాఫీ యిప్పించినంతమాత్రాన ఆమెకేం నష్టంరాదు.'

'చాలామంచిది. అందరితో సరదాగా వుంటుంది.'

వాళ్ళ నాన్నగారికి యీమె అంటే ఎక్కువప్రేమ. యీమె యిష్టానికి ఆయనెప్పుడూ ఎదురుచెప్పరు. ఎంత డబ్బు కావాలన్నా పంపుతూవుంటారు.'

'స్త్రీకి డబ్బూ స్వేచ్ఛా రెండూ వుంటే కొంప మునిగిపోదూ?'

'యీమెవిషయంలో మాత్రం నీసందేహానికి ఆస్కారంలేదు. యీమె అంత మంచి ప్రవర్తనగల యువతి నాకు కనిపించలేదంటే నమ్ము!'

యింతలో ఆమె ఒకపుస్తకం తీసుకొనివచ్చింది. వాళ్ళు ప్రసంగాన్ని ఆపుచేశారు.

వాళ్ళ మాటల్నిబట్టి నాకు సుమిత్ర మీద సదభిప్రాయం కలిగింది. యిటువంటామెతో పరిచయం కలిగినందుకు నాలోనేను సంతోషించాను. అయితే మొదటిసారి యీమె అందాన్ని చూసే నేను కలవరపడినది. యీమె ప్రవర్తన చాలా మంచిదని వాళ్ళు అంటున్నారు.

నాకూ ఎందుకో యీమెను చూస్తే ఆ అభిప్రాయం సరైనదే ననిపిస్తోంది. నేను అకస్మికంగా ఆరోజునే ఒక నిశ్చయానికి వచ్చాను. సౌందర్యాన్ని వీలైనంత వరకూ దూరాన్నుంచిచూసి ఆనందించడానికి అలవాటు పడాలనుకున్నాను. ఆశయం చాలా మంచిదే, కాని ఆచరణలో యిదిసాధ్యమో కాదో నిర్ణయించే భారం కాలానికి వదిలేశాను. రోజులు దొర్లిపోతున్నయ్.

రోజుకు కనీసం ఒకసారైనా ఆమెను కలుసుకోవడం తటస్థిస్తూవుండేది. సాధారణంగా నేనెప్పుడూ, తీరుబడిగా ఏనవలో,పత్రికో చదువుతూ కూర్చుండే వాణ్ణి. మిగిలిన వాళ్లంతా ఆడుకుంటూ వుండేవారు. కనక ఆమె గత్యంతరం లేక నా టేబిలుముందే కూర్చుని చదువుకుంటూ మధ్యమధ్య నాతో మాట్లాడుతూ వుండేది. కాలక్రమేణా మా యిద్దరిమధ్యా తెరలు తొలిగిపోయాయి. స్నేహితుల్లా ప్రతి విషయం గురించి తేలికగా మాట్లాడుకునేవాళ్ళం.

ఆరోజు ఎండ తీక్షణంగావుంది. చల్లని యీప్రదేశంలోకూడా గాడ్పులు వీచాయి. ఆవేళ నాకెందుకో దిగులుగా వుంది. మనసు సరిగాలేదు. సాయింత్రం మేడదిగి ఒంటరిగా బీచిలో కూర్చున్నాను సముద్రపు అలలు గుర్రాల్లా పరుగెత్తుకు వస్తున్నాయి. రేడియోలోంచి భావగీతం వినిపిస్తోంది. నాకు కొంతదూరంలో చక్కగా అలంకరించుకొన్న యువతులు కొందరు గుంపుగా కూర్చున్నారు. వారికి సమీపంలో మరి కొందరు యువతులు కూర్చున్నారు.

పశ్చిమ ఆఫ్రికాలోని 3,000 అడుగుల ఎత్తున్న బమెండా పర్వతంమీద నివశించే ఫాన్ ఆఫ్ బికామ్ వయస్సు 102 సం. లు; అతనికి 110 మంది భార్యలు.

వారిలో వారికి పోట్లాటలు లేవు. ఎవరిఇళ్ళల్లోవాళ్ళుసుఖంగా ఉంటున్నారు; ఎవరికైనా కష్టంగాఉన్నట్లయితే, వారిఇష్టను సారంగా వెళ్ళిపోవచ్చు.

ఫాన్ ఒక తెగకు రాజులాటివాడు. ఆ తెగలోని ప్రధానుల తాలూకు కొన్ని కుటుంబాల్లో ముందుగా జన్మించిన ఆడపిల్లల్ని భార్యలుగా తీసుకునే ఆచారం కిలకాలంగావుంది.

ఇది బహుభార్యాత్వాన్ని ప్రోత్సహించటం కిందికిరాదు. తెగలోని పెద్దలతో జరిగిన వైవాహిక సంబంధాలవల్ల తిరుగుబాట్లు ఉండవు. ఒక విధంగాచూస్తే సామాజిక శాంతిని నిలబెట్టేందుకూ, రాజకీయ కారణంగానే యీపద్ధతి అమలు జరుపబడుతోందని చెప్పవలసి వుంటుంది.

ఎవరిమట్టుకు వాళ్ళు మాట్లాడుకుంటున్నారు. నవ్వుకుంటున్నారు. మధ్యమధ్య ఒకరికేసి ఒకరు చూసుకుంటున్నారు. నేను సముద్రపు కెరటాలకేసి చూస్తూ నాభవిష్యజ్జీవితం గురించి సుఖస్వప్నాలు కంటున్నాను.

'మీరు ఒంటరిగా గంటలకొద్దీ ఎలా కూర్చోగలుగుతారో నాకు ఆశ్చర్యంగా వుంది.'

నేను తిరిగిచూసేసరికి సుమిత్ర నా పక్కన కూర్చునివుంది.

'ఎంతసేపయింది మీరు వచ్చి?' అన్నాను.

'గంటవుతుంది.' అక్కడ మా స్నేహితులు కనిపిస్తే వాళ్ళతో మాట్లాడుతూ కూర్చున్నాను. మీరు యిక్కడకు రావడం కూర్చోడం అంతా నేను చూస్తూనే వున్నాను.' అంది నవ్వుతూ.

'ఎలాగైనా ఆడవాళ్లు మగవాళ్ళ ప్రతి కదలికనూ శ్రద్ధతో గమనిస్తూ వుంటారు.' అన్నాను.

> 74 సం. ల వయసున్న ఎడ్గార్ టోరిస్ అనే టెక్సాస్ నివాసి మొన్నీ మధ్యనే తన 39-వ బిడ్డకు పితృత్వాన్ని పొందాడు. అతని ఏడవభార్య ఈ కాన్పులో ముగ్గురు బిడ్డల్ని కన్నది. ఒకేభార్యతో వుంటూ ఇంతమంది బిడ్డలకు తండ్రికావటం, రికార్డుగానే భావించబడుతోంది.

'మగవాళ్ళు మాత్రం ఋషులలా కూర్చుంటారంటారా?' అంది కోపంగా.

'ఋషులంతా మగవాళ్ళే!'

యిద్దరం నవ్వుకున్నాం.

చీకట్లు నెమ్మదిగా ఆవరించుకు వస్తున్నై. సముద్రం హోరు పెడుతోంది. పెద్దగాలి వీచింది. ఆ గాలికి యిసుక ఎగిరి ముఖంమీద పడుతోంది. నేను ముఖం పక్కకు తిప్పాను. ఆమె కొంచెం ప్రక్కకు జరిగి ముఖం తిప్పింది. ఇద్దరిముఖాలూ కలుసుకున్నై. వెంటనే యిద్దరం కొంచెం దూరంగా జరిగాం. ఆ స్పర్శకు నాలో ఏదో వికారం కలిగింది. కాని సభ్యత అనే ముసుగులో ఆ వికారాన్ని దాచుకున్నాను. ఆమెకూడా ఏదో ఆలోచిస్తున్నట్లు వుంది. ఆక్షణంలో ఆకస్మికంగా నాకొక కోరిక కలిగింది. యిటువంటి స్త్రీ ఎప్పుడూ నాపక్కనే వుంటే!

'చాలా ఆలస్యం అయ్యింది, యిక పోదాం!'

ఆ మాటలకు నాకు తెలివి వచ్చింది. యిద్దరం కలిసి మేన్షన్లోకి తిరిగి వెళ్లిపోయాం. హాలులో కూర్చున్న వాళ్ళు కొంతమంది మాకేసి వింతగా చూశారు.

'నిన్న నేనడిగిన పుస్తకం ఇస్తారా?' అంది ఆమె.

"రండి! యిస్తాను!"

యిద్దరం నారూం దగ్గరకు వెళ్ళాం. తాళంతీసి లోనికి అడుగు పెట్టాను. ఆమెకూడా నావెనుక వచ్చింది. చీకటిగావుంది. స్విచ్ వున్నవైపు వెడుతున్నాను. యిద్దరిభుజాలూ రాచుకున్నై.

అనుకోకుండా ఆమెచేతిని నాచేతిలోకి తీసుకున్నాను. ఆమె మాట్లాడలేదు. ఆమె మౌనాన్ని అంగీకారంగా తీసుకున్నాను. ఆమెను రెండుచేతులతోనూ దగ్గరకు లాక్కున్నాను.

ఆమె బలవంతంగా నన్ను విడిపించుకొని స్విచ్ వేసింది. గది ఒక్కసారిగా వెలుగుతో నిండిపోయింది. ఆమె ముఖంలో కోపం కనిపిస్తోంది. ఆమెకేసి చూడలేక పోయాను. ఆమె చరచరా అక్కడినుంచి వెళ్లిపోయింది.

నా తొందరపాటుకు చాలా విచారించాను. అందాన్ని దూరన్నుంచిచూసి ఆనందించాలన్న నా ఆశయం ఆ క్షణంలో ఏమైపోయిందో నాకు తెలీదు. నా మనసు అవమానంతో కృంగిపోయింది. ఆ రాత్రి నేను సరిగా నిద్రపోలేదు.

మర్నాటి ఉదయం ఎప్పటిలా హాలులోకి వెళ్ళాను. అందరూ కూర్చుని వున్నారు. వారిలో సుమిత్రకూడా కనిపించింది. యిక వాళ్ళదగ్గరకు వెళ్లి కూర్చోడానికి నా మనసు అంగీకరించలేదు. వెనక్కి తిరిగాను.

'వెళ్లిపోతున్నారేం? రండి!'

ఆ గొంతు సుమిత్రది. ఆశ్చర్యంతో తిరిగి చూశాను. ఆమెముఖంలో ఏ భావం కనిపించడంలేదు. ఎప్పటిలా నిర్మలంగా చిరునవ్వుతో ఆహ్వానిస్తుంది. చేసేదిలేక ఆమె దగ్గరకు వెళ్లి కూర్చున్నాను. ఆమె ఒంటరిగా కనిపించినప్పుడు క్షమార్పణ చెప్పాలనుకున్నాను. కాని నాకా అవకాశం కలగకుండానే ఈవిచిత్రమైన సంఘటన జరిగింది.

ఆ సాయంత్రం సుమిత్రతో మరో యువకుడు కనిపించాడు. నేను తొలిసారిగా యీ మేడలో అడుగుపెట్టగానే చూసింది వీళ్లిద్దరినే! యీ యువకుడెవరు? యితను యింతకాలం ఎక్కడ వున్నాడు? యితనికీ సుమిత్రకూ గల పరిచయం ఎటువంటిది? యీ సందేహాలన్నీ ఆ మర్నాడే తీరిపోయాయి.

సుమిత్ర అతనిని నాగదికి తీసుకువచ్చి పరిచయం చేసింది. 'ఈయన నా స్నేహితుడు మూర్తి. ప్రస్తుతం బెంగుళూరులో ఉద్యోగం చేస్తున్నారు. మా పెళ్ళికి మీరు తప్పకుండా రావాలి!'

ఈ చివరిమాటకు నేను చాలా ఆశ్చర్యపోయాను. కాని నాకలవరాన్ని పైకి కనబడనీయకుండా సామాన్య విషయంలా తేలికగా 'ఎప్పుడు పెళ్ళి?' అన్నాను.

"సామాన్య భర్త ఒరాంగ్ టాంగ్ లాటివాడు. ఫిడేలువంటి సున్నితమైన తన స్త్రీనుంచి సంగీతాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తాడు. స్త్రీ మధురతమమైన ఆనందానికి నిలయం. కాని ఆమెను సక్రమంగా ఉపయోగించుకోకుంటే, ఆనందానికి మారుగా, వ్యథ తయారౌతుంది. ఈ రహస్యాన్ని తెలుసుకోకుండానే దాంపత్యంలో ప్రవేశించటం నేరమేనేమో?"

—బాల్జాక్.

'మరో రెండు నెలలో!' అంది ఆమె.

'బీచికి వెళదాం, రండి!' అన్నాడు మూర్తి ఎంతో పరిచయం వున్నవాడిలా!

ముగ్గురం బీచికి వెళ్ళాం. మూర్తి తన ఉద్యోగం గురించి, తను చదువుకొనే రోజులను గురించి, సుమిత్ర గురించి యింకా ఏవేవో చెబుతున్నాడు. కొద్ది గంటల పరిచయంలోనే అతను సహృదయుడనీ, ఎటువంటి మనిషినైనా యిట్టే పరిచయం చేసుకోగల స్వభావం కలవాడని అర్థం చేసుకున్నాను. మనిషి ఎత్తుగా, పుష్టిగా, ఆకర్షణీయంగా ఉన్నాడు. యిటువంటి యువకుణ్ణి సుమిత్ర ప్రేమించిందంటే ఆశ్చర్యం లేదు. వాళ్ళమీద నాకు కొంచెమైనా అసూయ కలగనందుకు నాకే ఆశ్చర్యంగా వుంది. నేను కోరిన యువతి నన్ను కాదని మరోయువకుణ్ణి ప్రేమించిందంటే నాలో అసూయ కలగవద్దూ! కాని కలగలేదు.

మూర్తి వున్న వారంరోజులూ మేం చాలా హాయిగా గడిపాం. ముగ్గురం పిక్చర్లకు, బీచికి, షికారుకు కలిసి వెళ్ళేవాళ్ళం. ఆ వారంరోజుల పరిచయంలోను మూర్తి నాకు చిరకాల స్నేహితుడిలా కనిపించసాగాడు. సుమిత్ర నేను రైల్వేస్టేషన్‌కు వెళ్లి అతనికి వీడ్కోలు యిచ్చి వచ్చాం. సుమిత్ర గురించి నాలో కలిగిన పాతకోరికలన్నీ పూర్తిగా సమసిపోయాయి. ఆమెమీద నాకు మరో విధమైన భావమేమీ లేదు. రోజులు గడిచిపోతున్నాయి.

కాలం ఎప్పుడూ ఒకేవిధంగా గడిచిపోదు. మధ్యమధ్య ఏవో అంతరాయాలు అనుభూతులు, వింతలు, వంతలు వుంటూ వుంటాయి. అపరిచిత వ్యక్తులు ఎవరో ఎదురై ప్రాణస్నేహితులుగా మారిపోతూవుంటారు. కొందరు స్నేహితులు

> జపాన్‌లోని యునైటెడ్ స్టేట్స్ మిలిటరీ విమానాశ్రయ సమీపంలో ఛిటోజీ అనబడే ప్రదేశం 'లోకంలోని పాపమంతా కరుడుకట్టిన పట్టణం'గా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ 564 వ్యభిచార గృహాలున్నవి. ఇందులో 2,400 మంది వ్యభిచారిణులు ఉన్నారు. మరో 2,000 మంది స్త్రీలు ఒంటరి జీవితాల్ని గడుపుతూన్నారుగానో, లేదా అమెరికన్ సైనికులకు స్నేహితురాండ్రగానో ఉన్నారు. జీతాలు ఇచ్చేరోజున మరో 4,000 మంది స్త్రీలు వొచ్చి పడుతూ వుంటారు. అమెరికన్లు ఈ పట్టణానికి 'సెక్స్ సర్కస్' అని పేరుపెట్టారు. ఈ ప్రదేశాలన్నిటినీ మూయించే ఉపాయాల్ని సైన్యాధికారులు తీవ్రంగా ఆలోచిస్తున్నారు. టోకియో టైమ్స్.

రోజురోజుకూ మనకు దూరమైపోతూ వుంటారు. యిది ప్రతివ్యక్తికీ నిత్యం అనుభవంలో వున్న విషయమే!

ఆరోజు ఉదయం నేను లేచేసరికి చాలా ఆలస్యమయింది. ఆకాశంనిండా దట్టంగా మబ్బులు కమ్మివున్నాయి. చలిగాలి వీస్తోంది. చిన్నచిన్న చినుకులు పడుతున్నై. గాలికి కిటికీ రెక్కలు రెపరెప కొట్టుకుంటున్నై. చలిఎక్కువగావుంది. బద్ధకంగాలేచి కిటికీలోంచి బయటకు చూశాను. సౌందర్యదేవత ప్రత్యక్షమైనట్లు దూరంగా ఓ కొత్త యువతి వరండాలో నుంచునివుంది. అట్టే చూస్తూ కిటికీదగ్గరనుంచుని వుండిపోయాను. యింతలో సుమిత్ర ఆమె దగ్గరకు వచ్చింది. యిద్దరూ కలిసి స్నానాలగదివైపు వెళ్లిపోయారు. ఎవరీ కొత్త యువతి? సుమిత్రకు చెల్లెలా? సుమిత్ర అందమైనదనుకుంటే అంతకంటే అందమైన యీమె ఎవరు? ఎందుకు వచ్చింది? ఎంతకాలం వుంటుంది?

మన దేశ నాయకులంతా గర్భనిరోధ మార్గాల్ని అనుసరించమని బోధనలు చేస్తూనే వున్నారు. సంవత్సరానికి 30 లక్షల వొంతున మన జనాభా పెరుగుతూవుంది. 45- సం॥ల వయసుకల్లా తల్లి సరాసరిన 6.6 శిశువులకు మాతృత్వాన్ని వహిస్తూవుంది.

అంతులేని ఆలోచనలలో స్నానం చేసి కాఫీ తాగుతూ కూర్చున్నాను. ఆ సమయంలో సుమిత్ర గదిలో అడుగు పెట్టింది.

"కూర్చోండి!" అన్నాను.

కుర్చీ నాకుదగ్గరగా లాక్కొని కూర్చుంది. ఫ్లాస్కులోని కాఫీగ్లాసులో పోసి ఆమెకు యిచ్చాను.

"మీ రేదైనా కొత్త పుస్తకాలు తీసుకువస్తే యివ్వండి. పుస్తకాలు పత్రికలు లేకపోతే అసలు కాలంగడిచేటట్లు లేదు." అంది ఆమె.

"ఆ టేబులుమీదే వున్నాయ్. మీకు కావలసినవి తీసుకువెళ్ళండి." అన్నాను.

ఆమె టేబిలుమీది పుస్తకాలన్నీ చూసి వాటిలో రెండుపుస్తకాలు తీసుకొంది.

"ఉదయం మీతో మరో అమ్మాయిని చూశాను ఆమె మీ స్నేహితురాలా?"

యీ ప్రశ్నకు సుమిత్ర నవ్వుతూ అంది. "అప్పుడే మీకళ్లు నళినిమీద పడినై? ఆమెను మీకు కనిపించకుండా దాచాలనుకుంటున్నాను."

"ఎందుకు?"

"మీ తత్త్వం నాకు తెలీదూ?" అని నవ్వుతూ ఆమె పుస్తకాలు తీసుకొని వెళ్లిపోయింది.

సౌందర్యాన్ని చూసి కలవరపడే నాలోని మానసిక దౌర్బల్యాన్ని యీమె కనిపెట్టిందన్నమాట! యింతకూ ఆమె ఎవరో చెప్పనేలేదు.

ఆ సాయంత్రం సుమిత్ర తిరిగివచ్చి "పిక్చరుకు వెళదాం. వస్తారా?" అంది

"రమ్మంటే వస్తాను"

"నళినిమాత్రం మనతో రాదు." అంది కొంటెగా!

"ఆమెనుగురించి మిమ్మల్ని నేనేమీ అడగలేదే!" అన్నాను నవ్వుతూ!

"మీరు అడగకపోయినా నేను చెబుతున్నాను!" అంది హేళనగా.

పురుషుడిలోని దౌర్బల్యాన్ని కనిపెట్టిన తరవాత స్త్రీలు యీరకంగా ప్రవర్తిస్తూవుంటూ రెందుకో! దీనివల్ల వాళ్ళకేమైనా ఆనందం కలుగుతుందేమో!

చివరకు పర్యవసానం ఆరాత్రి పిక్చరుకు ముగ్గురం కలిసివెళ్ళాం. నళినీ సుమిత్రలది ఒకేవూరు. నళిని యింతకాలం వాళ్ళ అక్కగారి యింట్లోవుండేది. వాళ్లకు బదిలీ అయిపోయినందువల్ల ఆమెఅక్క ఆమెను సుమిత్రతో కలిసి వుండడానికి ఏర్పాట్లుచేసి వెళ్లిపోయింది. తనతో కలిసి చదువుకోడానికి జతదొరికినందుకు సుమిత్రకూడా సంతోషించింది. యీ విషయాలన్నీ వాళ్ళ మాటల్నిబట్టి ఆరాత్రి తెలుసుకోగలిగాను.

సుమిత్ర విషయంలో కలిగిన భంగపాటును నేనింకా మరిచిపోలేదు. నళిని గురించి నేనేవిధమైన ఆతృత కనబరచకపోవడానికికూడా కారణం అదే! నళిని తత్వంమాత్రం అందుకు వ్యతిరేకంగా వుంది. ఆమె సుమిత్రకంటే రెట్టింపు పరిచయం వున్నదానిలా నాతో మాట్లాడుతూ వుండేది. నళినిని అర్థంచేసుకోవడానికి నాకు చాలాకాలం పట్టింది. సుమిత్ర ఏ స్నేహితురాలింటికైనా వెడుతూ తనని రమ్మని పిలిచినా నళిని ఆమెతో వెళ్లేదికాదు. సుమిత్ర మాతో వున్నంతకాలం ఆమె ప్రవర్తన ఒక విధంగా వుండేది. సుమిత్ర లేనప్పుడు మరోవిధంగా వుండేది. సుమిత్రమీద నళినికిగల గౌరవభావమే అందుకు కారణం అనుకొనేవాణ్ణి. వీలైనంతవరకూ ఆమె సుమిత్రనుండి తప్పించుకొని నాతో ఒంటరిగా వుండడానికి ప్రయత్నించేది. నళిని ఒంటరిగా నాతో వున్నప్పుడు నాలో నాకు, తెలియని ఉత్సాహం ఏదో కనిపిస్తూవుండేది. ఆమెతో ఎంతసేపు మాట్లాడినా యింకా మాట్లాడాలనే వుండేది. ఆమె కనిపించడం ఒకక్షణం ఆలస్యమైతే నామనసు కలవరపడేది.

ఒకనాడు నళిని సోఫాలో నన్నురాచుకుంటూ కూర్చొని వున్నసమయంలో సుమత్ర గదిలో అడుగుపెట్టింది. యిద్దరం తొందరగాలేచి నుంచున్నాం. మారహస్యం సుమిత్రకు తెలిసిపోయినందుకు చాలా బాధపడ్డాం. ఆమె ఏమంటుందోనని భయపడ్డాను. ఆమె ముఖంలోకి చూశాను. ఆమె మాత్రం

> "లోకంలో నీతిదాయకమైన పుస్తకాలూ, అవినీతికరమైన పుస్తకాలూ లేవు. పుస్తకాలు బాగా రాయబడినవి; బాగా రాయబడనివీను— అంతే!"
>
> —ఆస్కార్ వైల్డ్.

మా విషయం ఏమీ గమనించనట్లు మాట్లాడి వెళ్ళిపోయింది. నా భయం కొంత తగ్గింది.

సుమిత్ర మా ఆనందానికి అడ్డు నిలుస్తుందని తలచాను. కాని అటువంటిదేమీ జరగలేదు. కాలం గడిచేకొద్దీ సుమిత్ర మీద నాకు గౌరవభావం ఎక్కువ కాసాగింది. పదినెలలూ పదిరోజులలా గడిచిపోయాయి. సెలవులకు సుమిత్ర నళిని వాళ్ల వూరికి ప్రయాణమయ్యారు. యిద్దర్నీ ట్రైనెక్కించి, ట్రైన్ నాకంటికి కనిపించేవరకూ చూసి ఒంటరిగా నా లాడ్జి చేరుకున్నాను.

నళినీ, సుమిత్రలు లేని ఆభవనం అడవిలా కనిపించింది. మొదటి కొన్నిరోజుల వరకూ యీ ఒంటరితనాన్ని, నిశ్శబ్దాన్ని భరించలేక పోయాను. ఎన్నో కష్టాలను ఎదుర్కొగలిగిన నేను యీ స్వల్పమైన ఎడబాటును తట్టుకోలేక పోయానంటే నాకే ఆశ్చర్యంగా వుంది. ఎందుకో ప్రణయం మానవుణ్ని సమూలంగామార్చి వేస్తుంది!

రెండు నెలలు గడిచిన తర్వాత సుమిత్ర నుండి నాకో ఉత్తరంవచ్చింది. అది బహుశా సుమిత్ర పెళ్లికి ఆహ్వానమై

“కళలన్నిటిలోకీ నాట్యకళ అతి సుందరమైనదీ, అత్యుత్తమమైనదీ, మనిషిని మార్చగలిగేదీను. అది జీవితాన్ని ప్రతిబింబింప చేసేదికాదు; అది జీవితమే!”

—హేవలాక్ ఎల్లిస్.

వుండవచ్చు. ఆ ఉత్తరం చదవాలనే ఆతృత నాకు రవంతైనా కలగలేదు. ఆ వుత్తరాన్ని చూడకుండానే మడిచి జేబులో పెట్టుకున్నాను. నా పనులన్నీ పూర్తిఅయిన తరవాత ఆరాత్రి తాపీగా ఉత్తరం విప్పాను.

‘......మీరు ఏ విధమైన దిగులు, విచారం లేకుండా హాయిగా రోజులు గడుపుతున్నారనుకుంటాను. మీగురించి మిమ్మల్ని ఎన్నోసార్లు అడుగుదామనుకున్నాను. కాని అడగలేక పోయాను. మీరు ఎవరో నాకు చివరిరోజులవరకూ తెలీదు. చివరి రోజులలో మాత్రం నాకెలా తెలిసిందనా మీ సందేహం? ఒకనాడు మీరులేని సమయంలో మీ గదికి వచ్చాను. టేబిలుమీద డైరీ కనిపించింది. మీరు ఏఆశయాలతో యిల్లువిడిచి యీ పట్నంలో రహస్యంగా జీవితం గడుపుతున్నారో తెలుసుకున్నాను. మీతో పరిచయం సంపాదించ గలిగినందుకు నాలో నేను గర్వపడ్డాను.

‘మరో విచిత్రమైన వార్త యిక్కడ రాయవలసి వచ్చినందుకు విచారిస్తున్నాను. నళిని నాస్నేహితుడు మూర్తిని ప్రేమించింది. వాళ్ళిద్దరికీ ఈరో జూన వివాహం జరిగిపోయింది.

‘మిమ్మల్ని తప్పుగా అర్థం జేసుకున్నందుకు చాలా విచారిస్తున్నాను. మీదగ్గర నుంచి ఉత్తరం అందినవెంటనే పట్నం బయలుదేరి వస్తాను. మీ ఉత్తరంకోసం ఎదురు చూస్తూ వుంటాను.

సుమిత్ర’

ఆఉత్తరాన్ని ముక్కలుముక్కలుగా చింపి పారేశాను. సుమిత్రకు యీనాటికీ నేను జవాబు రాయలేదు! ★




ఈ శీర్షిక పాఠకుల సందేహాలను ఆహ్వానిస్తుంది. సెక్సుకూ శారీర శాస్త్రానికీ సంబంధించిన సమస్యలు ఎన్నో, సమాధానాలు లేకుండానే చాలా కాలంగా మానవుల మనస్సుల్లో ఉండిపోయినవి. వాటిని తీర్చేందుకే ఇక్కడ ప్రయత్నం జరుగుతుంది.

అనుభవశాలి ఐన ఒక డాక్టర్ శరీరతత్వ రీత్యానూ, మానవ మనస్తత్వ శాస్త్రరీత్యానూ ఈ జవాబుల్ని ఇస్తున్నాడు. ఒక్కొక్క చోట జవాబు సూచన మాత్రంగానే ఉండిపోతుంది. ఇతర కారణాలు ఎన్నో వున్నా, ఒకవ్యక్తి నమ్మగలిగే కారణం మాత్రమే ఇవ్వబడుతూంది. శాస్త్రస్వరూపం పరిపూర్ణరూపం దాల్చనంత వరకూ ఇలాటిది తప్పదు.

పాఠకులు పంపే ప్రశ్నలన్నిటికీ జవాబులివ్వటం కష్టం. సాధ్యమైనన్ని ప్రశ్నలకు జవాబులు ఇవ్వబడుతవి. మీరు త్వరపడినందువల్ల లాభంలేదు. క్రమపద్ధతిలో ఇదిజరుగవలసివుంటుంది. సం॥ అభిసారిక]

1. శస్త్రచికిత్సద్వారా గర్భనిరోధాన్ని అమలుజరిపే పురుషుని తాలూకు వీర్యం ఏమౌతుంది? ఈవీర్యమంతా బీజాలలో నిలవవుండి, కొంతకాలానికి బీజాలను పాడుచేస్తుందా?

బీజాలు వీర్యకణాలతో పాటు కొద్ది ద్రవపదార్థాన్నికూడా విడుదలచేస్తూంటవి; యీ ద్రవపదార్థంలో వీర్యకణాలు యీదుతూంటవి. యీ విధంగా విడుదలైన వీర్యం, వీర్యస్థానాల్లో నిలవవుంటుంది. ఇక్కడ ఇతరగ్రంథులు విడుదలచేసే మరికొన్ని ద్రవపదార్థాలు కలుస్తవి.

స్ఖలనసమయంలో ప్రాస్టేట్ గ్రంథీ, లైంగిక యంత్రాంగానికి సంబంధించిన ఇతర గ్రంథులూ కలిసి విడుదలచేసే మరికొన్ని ద్రవపదార్థాలతో కలిసి వీర్యం బహిర్గతమౌతుంది. దీన్నిబట్టి మొత్తం స్ఖలనంలో ఒక్క వీర్యకణాలే కాకుండా, అనేక ఇతర ద్రవపదార్థాలుకూడా ఉంటవని తెలుసుకోవొచ్చు.


ఐతే బహిర్గతంకాని వీర్యం ఏమౌతుంది? ఇలాటివీర్యం రక్తప్రవాహంలో

కలసిపోతుంది. అంతేకాని నీరుడువలె వొత్తిడినీ, బాధనూ కలిగించదు. చాలామంది నీరుడువలెనే వీర్యంకూడా శరీరంనుంచి బైట పడవలసిన పదార్థమనే నమ్మకంలోనే స్వరతికి అలవడటం కద్దు. కాని ఇది పొరపాటనే చెప్పాలి.

శస్త్రచికిత్సద్వారా శాశ్వత గర్భనిరోధాన్ని అమలుజరిపే పురుషుని విషయం: అతని బీజాలు ఉత్పత్తిచేసే వీర్యకణాలూ, కొద్ది ఇతర ద్రవపదార్థాలూ రక్తప్రవాహంలో కలుస్తవి. ఇందువల్ల వొచ్చే కీడూ లేదు; మేలూ లేదు. ఏసందర్భంలోనూ రక్తప్రవాహంలో కలవక మిగిలిపొయ్యే వీర్యమంటూ ఉండేందుకు వీల్లేదు. అంటే బీజాలు తక్కువ పరిమాణాల్లో వీర్యాన్ని సరఫరా చేస్తవనీ కాదు, వేరొకరకంగా ఆరోగ్యం తక్కువవుతుందనీ కాదు. శస్త్రచికిత్సద్వారా గర్భనిరోధాన్ని అవలంబించినందువల్ల బీజాలు దెబ్బతినటం ఎన్నడూ జరగదు.

2. ఈమధ్య పత్రికల్లో చదువుతూ వొచ్చాము. 'సయామీజ్ కవలల శస్త్రచికిత్స' ఈ కవలలు ఎలావుంటారు? శస్త్రచికిత్స ఎందుకు అవసరమౌతుంది? అలా ఉండేందుకు కారణాలేమిటి?

కవలలు కలిగేందుకుగల కారణాల్ని లోగడ అభిసారికలో చర్చించి తెలుసుకునేవున్నాము. ఇప్పుడు యీ సయామీజ్ కవలలు (Siamese Twins) అంటే ఏమిటో తెలుసుకుందాం.



యీ పక్కబొమ్మలో సయమిజ్ కవలలు ఎలాఉండేదీ చూపబడింది. ఇద్దరు బిడ్డలు పొట్టదగ్గర అతుక్కొని పోయి ఉండటం యీ కవలల్లోని విశేషం. మధ్యలో వున్న కణితి (Bridge) వీఁద్దరినీ కలిపివేసింది. వీరిని విడదీయనట్లయితే, ప్రమాదం వుంటుంది.

మధ్యలోని కణితిని శస్త్రచికిత్స చేయటంద్వారా యీ విడదీయటం సాధ్యమౌతుంది. ఐతే వీరు ఎంత ఎక్కువగా కలిసిపొయ్యారు? యీ శస్త్రచికిత్సలో వారి ముఖ్యమైన అంగాలకు ఏమైనా దెబ్బ వుంటుందా అనే విషయాన్ని చూసుకోవాలి.

ఇలా ఎందుకు జరుగుతుందో చెప్పలేము. కాని ఒకే గుడ్డులోకి ప్రవేశించిన

రెండు వీర్యకణాలు కానీ, లేదా రెండు సెట్ల క్రోమోజోములున్న ఒకే వీర్య కణంకానీ కవలల పెరుగుదలకు కారణం కావొచ్చు. ఒకే మాయలో పెరిగే ఈ కవలలు విడివిడిగా పెరగవలసి వుంటుంది. కాని గుడ్డు పొదగబడినప్పుడు కలిగే రసాయనిక మార్పుల పరిపూర్ణలో లోపం ఉన్నట్లయితే ఈ అతుక్కొని పోవటం సంభవం కావొచ్చేమో ననిపిస్తుంది.

పొట్టల దగ్గరే కాకుండా పక్కల్న, లేక వెనుకభాగంలోనూ అతుక్కొని పోవటంకూడా వైద్యచరిత్రకు కొత్తవిషయాలు కావు.

3. కఠిన బ్రహ్మచర్యాన్ని అవలంబించటంవల్ల లాభమా? నష్టమా? ఎందువల్ల?

చాలాకాలంగా కఠిన బ్రహ్మచర్యాన్ని అవలంబిస్తూ వొచ్చిన వయసు స్త్రీలను పరీక్షించిన వైద్య ప్రముఖులు, వారిలో నరాల బలహీనత్వం, కడుపులో హైడ్రోక్లోరిక్ ఏసిడ్ విపరీతంగా విడుదల కావటం మొదలైన దుర్లక్షణాల్ని గమనించారు. కడుపునొప్పి, మానసికంగా బాలెన్స్ లేకుండటం మొదలైనవి ఈ కఠిన బ్రహ్మచర్యం తాలూకు వేనని తేల్చారు.

సాధారణంగా మానవులు హరించుకోగలిగిన తిండే, యీవ్యక్తుల్లో కడుపు ఇరిటేట్ అయేందుకు విపరీతమైన ద్రావకాల విడుదలే కారణం. యీవ్యక్తులు ఎప్పుడూ చిరుబురుమంటూ, విసుగుతోనూ, కోపంతోనూ, నరాల బలహీనత తోనూ ఉండటం సర్వసామాన్యం.

శారీరక శాస్త్రరీత్యా చూసినట్లయితే శరీరాన్నంతనూ నడిపించే థైరాయిడ్ గ్రంథికీ, సెక్సుగ్రంథులకూ (పురుషుల్లో బీజాలు, స్త్రీలలో ఓవరీలు) చాలాదగ్గిర సంబంధం వున్నట్లు తెలుస్తుంది. సెక్సుగ్రంథుల్ని సక్రమంగా ఉపయోగించుకో నట్లయితే థైరాయిడ్ గ్రంథికూడా దెబ్బతినటం, అదే నరాల బలహీనత్వానికి కారణమవటం జరుగుతుంది.

తమాషా ఏమంటే కఠినబ్రహ్మచర్యాన్ని అవలంబించేవారు విరుద్ధజాతి వ్యక్తులంటే అసహ్యభావంతో ఉండటం చాలా అసాధారణం. వీరిలో చాలా మంది శారీరకంగా పరిపూర్ణమైన పెరుగుదలను కలిగే వున్నారు.

జంతువులకు సరిపడే చట్టాలన్నీ మానవులకు సరిపడవు మానవుడు సృష్టిలోని జంతుజాలంలో అత్యుత్తమ జీవి. వీరు తమ తెలివితేటలలో సృష్టి ఏర్పరిచిన చట్టా లకు, తమ స్వంత పైత్యంకూడా కలిపి మరికొన్ని నియమాలూ, నిబంధనలూ ఏర్ప రుచుకున్నారు. వీటితోపాటు కామోద్రేకాన్ని రెచ్చగొట్టే అనేక విధానాల్ని కనుగొన్నారు. వీటన్నిటినుంచీ తప్పించుకొని తిరుగుతూ, అటు ప్రకృతి సహజ వాంఛల్ని ఎదుర్కొంటూ బతకటంలో కలిగేబాధ, శ్రమ వ్యక్తిని కుంగదీయటం సహజం.

మరో విచిత్రం ఏమంటే, ప్రకృతి సిద్ధాంతీకరించిన పనుల్ని శరీరంలోని ప్రతి అంగమూ నిర్వర్తించవలసిన విధి వుంది. దాన్ని అతిక్రమించినట్లయితే, ఆ అంగాన్ని ప్రకృతి నిరుపయోగం చేసేస్తుంది. నిర్లక్ష్యత చూపే అంగానికి సరైన పోషణ వుండదు. క్రమంగా ఆ అంగంలోని టిష్యూలు తమ శక్తిని కోల్పోతవి.

దీన్ని రుజూచేసేందుకు కొన్ని ఉదాహరణలు: మానవులకు ఒకప్పుడు చిన్న తోక వుండేది. దాన్ని ఉపయోగించకుండటం వల్ల క్రమంగా అది మాయమైంది. అదేవిధంగా ఒకప్పుడు మానవులు చెవిని ఆడించేవారు. ఆ అలవాటు తప్పటంవల్ల చెవి మనవశంలో లేకుండా పోయింది. కదలకుండా కొన్ని రోజులపాటు మంచంలో ఉన్నట్లయితే కాళ్ళలోని కండరాలు మెత్తబడిపోవటం నడిచేందుకు సహాయపడకుండటం జరుగుతుంది; అప్పుడు నడవటాన్ని తిరిగి నేర్చుకోవాల్సిన ఖర్మ పడుతుంది. ఇలాగే మానవుడు ఘ్రాణేంద్రియం తాలూకు జ్ఞానాన్ని చాలావరకు పోగొట్టుకున్నాడు.

ఈ కండరాల్ని గూర్చిన సత్యాలే, సెక్సుయంత్రాగానికూడా సరిపోతవి. ఆయాగ్రంధులు విడుదలచేసే హార్మోనుల్ని శరీరం ఉపయోగించుకోనట్లయితే, అవి హార్మోనుల్నే విడుదలచేయవు. వాటికి పోషణావుండదు; క్రమంగా అవి బలహీనమై ఎండిపోతవి. శారీరకంగా ఇతర అంగాల పనుల్లోకూడా స్పష్టమైన మార్పులు కనిపిస్తవి. వ్యక్తితాలూకు మానసిక ఆరోగ్యం చెడుతుంది; ఉద్రేకాలు సరిగ్గా చలనాన్ని కలుగచేయవు. స్తబ్ధులవలె, అశక్తునివలె తయారుకావొచ్చు. అది ప్రకృతి శాసనం. దాన్ని కాదని ఎదురీదుతే తన ఓటమికి వేరొక రూపంలో జరిమానా చెల్లించవలసే వుంటుంది.

ఐతే కఠిన బ్రహ్మచర్యాన్ని అవలంబిస్తూ పైన చెప్పిన విషాదఫలితాలకు గురికానివారులేరా అనే ప్రశ్నవొస్తుంది. అలాటివార్ని గూర్చికూడా మనం వింటూనేవున్నాం. వీరు ఎంతవరకూ అస్ఖలితులు అనే సందేహం వైద్యప్రపంచానికి వుండనేవుంది. ఎందుకంటే లైంగిక అనుభవాల్ని ఏవగించుకుంటూ, దాన్ని ఎదుర్కొంటూన్నంతమాత్రాన యంత్రాంగం ఒక్కసారిగా పనిచేయకుండా పోదు. ఉదాహరణకు సహజ విధానాల్లో స్ఖలనమవని వీర్యం, ఏస్వప్న స్ఖలనంగానో బైటపడుతూనే వుంటుంది. ఇది ప్రకృతి ఏర్పరిచిన రక్షితపద్ధతి.

శారీరకంగా పోరాడి జయించామనుకునే వారితాలూకు మానసిక పరిణామాల మాటేమిటి? సెక్సు ముఖ్యంగా మానసికమైనది; ప్రతిసెక్సు సమస్యా మానసిక, శారీరకశాస్త్రాలకు సంబంధించిందిగానే వుంటుంది; ఇందులో సర్వసామాన్యంగా మానసికభాగం అధికం. కనుక బ్రహ్మచర్యాన్ని అవలంబించటంకన్నా, దాన్ని అవలంబించినందువల్ల పోగొట్టుకున్న సౌఖ్యాన్నిగూర్చిన ఆలోచనలే మనిషిని మరింత కుంగదీస్తవి.

ఐతే లాభాలు ఏమిటనే ప్రశ్నవుంది. ఈ ప్రపంచ సుఖాలను తృణీకరించ

గలవారికే, వీటిని జయించి, ఇంతకన్న ఉత్తమజీవితాల్ని గడపగలమనుకునే వారికీ, వారి మానసికతృప్తే లాభం. మనస్ఫూర్తిగా దాన్ని వారు సాధించగలిగినట్లయితే వారి ప్రపంచంలో వారు సుఖులే! ఐతే ఇది ఎంతవరకూ సాధ్యం అనేది మరో విషయం.


4. గత 5 సం. లుగా దాంపత్యజీవితాన్ని గడుపుతున్నాను; కాని నాకు పిల్లలులేరు. కొద్ది వారాల క్రితం పరిపూర్ణమైన వైద్య పరీక్ష జరిగింది. అందులో నా స్ఖలనంలో అసలు వీర్యకణాలే లేవని తేలింది. బీజాలను కొద్దిగా చీరటంవల్ల జరిగే టిష్యూపరీక్ష అవసరమని వైద్యుడు చెపుతున్నాడు; ఇదిగాకుండా వేరేమార్గమేదన్నా వుందా? ఒకవేళ నా వీర్యస్థానాలు మూసివేయబడినవేమో? నాకెప్పుడూ సుఖరోగాలు రాలేదు. 12 సం. ల వయసు వరకూ నీరుణ్ని నిరోధించ లేక పొయ్యేవాణ్ని; నా మూత్రపిండాలు చాలా బలహీనమైన వను కుంటాను. 14 వ సం. నుంచీ మలవిసర్జన సమయంలో కొద్ది స్ఖలనం వుంటూనే వుంది. ఇది ప్రాస్టేట్ గ్రంధి తాలూకు చిక్కు అను కుంటాను. చిన్నప్పుడు గవదబిళ్లలు (mumps) వ్యాధితో బాధ పడ్డాను. 14–20 సం.ల మధ్య స్వరతిలో ఎక్కువగా పాల్గొన్నాను. ఇందువల్ల నాలో వంధ్యత్వం వొస్తుందా? ఆరోగ్యవంతుని స్ఖలనం లోని వీర్యకణాల్లో ఒక్కటైనా గర్భాన్ని ఇవ్వగలదా? వివరించ ప్రార్థన.

మీడాక్టర్ తలిచింది టిష్యూపరీక్ష. సామాన్యంగా ఇంజక్షన్ సిరింజ్‌తో బీజాలలోని పదార్థాన్ని లాగి మైక్రొస్కోప్ కింద పరీక్షించటంద్వారా, బీజాలు వీర్యాన్ని ఉత్పత్తి చేస్తున్నదీ లేనిదీ తెలుసుకోవొచ్చు ఇది కొద్దిగా బాధగావున్న ప్పటికీ అబాధ క్షణికమే!

ఐతే బీజాలు వీర్యాన్ని ఉత్పత్తిచేస్తున్నవని తెలుసుకున్నప్పటికీ, వీర్య స్థానాలు మూసివేయబడినవో లేదో తెలుసుకోవటం సాధ్యపడదు. ఒకవేళ తెలుసు కున్నా దాన్ని సరిజేసుకునే మార్గంలేదు. కేవలం తృప్తికోసం, లేదా అసంతృప్తి కోసమే యీపరీక్ష జరగవలసి వుంటుంది.

గవదబిళ్ళలవ్యాధి (Mumps) వల్ల శాశ్వత వంధ్యత్వం వొచ్చివుంటుందేమో నని మా అనుమానం.

స్ఖలనంలోని వీర్యకణాలన్నీ ఒకేమాదిరిగా ఉండవు. ఎక్కువభాగం పరిపూర్ణ రూపాన్ని పొందినవే ఐనా, మిగతావి నానారకాలుగానూ ఉంటవి. అందుకని ఏ ఒక్కటైనా గర్భాన్ని ఇవ్వగలదని చెప్పలేము. ఉదాహరణకు యీక్రింది బొమ్మ చూడు:



1. సామాన్యంగా ఉండవలసిన వీర్యకణం 2,000 రెట్లు పెద్దదిగా చూపబడింది.

మిగతావికూడా చాలా పెద్దవిగా చూపబడినవి. అవి—

4 తలలేని వీర్యకణం.

7 తోకలేని వీర్యకణం.

యీ రెండురకాల వీర్యకణాలవల్లా గర్భధారణ జరగదు.

17, 19, 23, రెండేసి తలలున్న వీర్యకణాలు; వీటివల్ల కవలలు జన్మించే అవకాశం వుంది.

24, 25 రెండేసి తోకలున్న వీర్యకణాలు. వీటివల్ల కవలలు జన్మించరు.

9, 10, 12 సరైనరూపం రాకముందే బైటపడ్డ వీర్యకణాలు.

11 తల చెడిపోయిన వీర్యకణం.

14, 15, 16 తమకు తాము చుట్టుకుపోయిన వీర్యకణాలు. ఇలాటివి కదిలేందుకు తగినంత స్వశక్తిని కలిగి ఉండవు.

3 చొరుచుకు పొయ్యేందుకు వీల్లేని తల కలిగిన వీర్యకణం; ఇలాటిది ముందుగా గుడ్డును చేరగలిగినా లోనికి ప్రవేశించేశక్తిని కలిగి ఉండదు.

2 సరైనదేహం (మధ్యభాగం లేక body) లేని వీర్యకణం. ఇలాటి దానికి సరైన కదలిక వుండదు.

5, 22 వొంగిపోయిన తలగల వీర్యకణం. ఇదికూడా చొరుచుకొని పోలేని అశక్తకణం.

6, దేహంతో కలవక పక్కకు తిరిగిన తలగల వీర్యకణం. ఇదికూడా పనికిరానిదే!

8, 14, 15, తోకలు సరిగా లేక చుట్టుకొనిపోయిన వీర్యకణాలు. వీటికికూడా కదలిక ఉండదు.

20 దేహంతో సరిగ్గా కలవని తలగల వీర్యకణం. దానితల ఏదారిలోనో తెగిపోవొచ్చు.

18, 24, 25 రెండేసి తలలున్నా అవి విశిష్టరూపంలో లేకపోవటంవల్ల గర్భధారణకు పనికిరావు, పొరపాటున పనికివొచ్చినా శిశువురూపంలో ఏదోవొక విచిత్రం వొస్తుంది.

సామాన్యంగా స్ఖలనంలో నూటికి 15 వీర్యకణాలు గర్భాన్ని ఇవ్వలేనివిగా ఉంటవి. ఈ శాతం ఎంత అధికమైతే, ఆ వ్యక్తిలోని వంధ్యత్వం అంత అధికమౌతూవుంటుంది.

స్వరతికీ వంధ్యత్వానికీ ఎక్కడా సంబంధం లేదు. నీరుడును ఆపుకోలేక పోవటం మూత్రపిండాల బలహీనతవల్ల కాదు; మూత్రపిండాలకు, మూత్ర విసర్జన మీద ఎలాటి కంట్రోలూ లేదు. ఇలాటిది సామాన్యంగా శిక్షణలోపంవల్ల జరుగుతూంటుంది. 14 సం.ల వయస్సులో ప్రాస్టేట్ గ్రంథితో చిక్కు రావటం సామాన్యంగా జరిగేది కాదు.

మలవిసర్జన సమయంలో జరిగే స్ఖలనం సామాన్యవిషయంగానే తోస్తుంది. ఇది జబ్బు కాదు; హానికరమైందికూడా కాదు. పృష్ఠంలో జరిగే వొత్తిడివల్ల ప్రాస్టేట్ గ్రంథి విడుదలచేసే ద్రవపదార్థమే కాని, చాలామంది అనుకునేట్లుగా వీర్య స్ఖలనం కానేకాదు.

5. గర్భధారణ జరిగినప్పటినుంచీ స్త్రీలో కలిగే మార్పులెలా ఉంటవి? పిండంలో మార్పులేమిటి?

ప్రతి గర్భధారణా ఒక ప్రత్యేకతను కలిగివున్నప్పటికీ, చాలా విషయాల్లో పోలికలు ఉంటవి. నవమాసాల గర్భంలోనూ సామాన్యంగా సరిపడే మార్పులు యీ కింద ఇవ్వబడుతూన్నవి:

1-వరోజు: గుడ్డు పొదగబడుతుంది; సాధారణంగా ఇది బహిష్టు స్నానమయి సగం రోజులు గడిచాక, అండివాహికలో జరుగుతుంది. స్త్రీ దీన్ని తెలుసుకోలేదు.

7, 9-వ రోజు: పొదగబడిన గుడ్డు గర్భకోశంలోకి జేరి తనను తాను స్థాపించుకుంటుంది.


14-వ రోజు: మొదటిబహిష్ఠు కనిపించదు.

14, 15-వ రోజు: గర్భధారణ తాలూకు మొదటి చిహ్నాలు కనిపించవొచ్చు; మరి కొద్దికాలం గడిచాక కాని, ఇవి స్పష్టంగా కనిపించవు. ఇక్కడికి మొదటినెల పూర్తవుతుంది.

రెండోనెల: ఉదయపు బడలిక మొదలైన వ్యాధి చిహ్నాల్లాటివి పొడసూపటం జరుగుతుంది. ఇది చాలాస్వల్పమే ఐనప్పటికీ, గర్భవతికి బాధాకరంగానే వుంటుంది. యీస్థితి సామాన్యంగా ఆరువారాలపాటు వుంటుంది. గర్భధారణ చిహ్నాల్లో మొదటిది బడలికను ఎక్కువగా పొందటం. ఎక్కువగా నిద్రించాలనే వాంఛ అధికమౌతుంది. యీ సమయంలోనే రొమ్ములు బరువెక్కినట్లు తోస్తుంది. ఎక్కువసార్లు నీరుడు విడుదల చేయాల్సివొస్తుంది. దీనికి కారణం తెలియదు; ఇప్పటికి లోనిపిండం తగినంతగా పెరిగి ఉండదు కనుక, బ్లాడర్ మీద గర్భకోశం వొత్తిడి కలిగించలేదు.

మూడోనెల: రొమ్ములు పరిమాణంలో పెరగటం ఆరంభమౌతుంది. స్తనాగ్రాలచుట్టూ నల్లగా మారటం జరుగుతుంది. గర్భంకూడా కొద్దిగా పెరుగుదలను

సూచిస్తుంది; కాని ఇది కనుక్కొనేటంతగా వుండదు. గర్భకోశం పెరుగుదలవల్ల గట్టిపడి చిన్నబంతివలె తయారవుతుంది. యీ సమయంలో కలిగే బడలిక గర్భిణిని కుంగదీస్తుంది. పూర్వంవలెగాక తినుబండారాల మీదికి విపరీత వాంఛలు చెలరేగుతవి. పూర్వం కోరని అనేక తినుబండారాలు తినాలనే కుతూహలం కలుగుతుంది. మువవాళ్ళు కచ్చికలు తినటంకూడా ఇలాటి సందర్భంలోనే!




యీ పక్క బొమ్మలో పిండం పెరుగుదల ఎలావుండేదీ సూచించబడింది. వివరాలు: పైనుంచి: మొదటిబొమ్మలో: 25 రోజులపిండం. రెండోబొమ్మలో 32 రోజుల పిండం. 3-వబొమ్మలో 35రోజుల పెరుగుదల, 4-వ బొమ్మలో 40 రోజుల పెరుగుదల, 5-వ బొమ్మలో 43 రోజుల పిండం. 6-వ బొమ్మలో 5 నెలల పెరుగుదల. 7-వ బొమ్మలో 3 నెలల పెరుగుదల; 8-వ బొమ్మలో 4 నెలల పెరుగుదల, ఇక్కణ్ణుంచీ శిశువు బైటపడేవరకూ, పెరుగుదల కొద్దికొద్దిగా సాగుతుంది. యీ, బొమ్మల ఆధారంగా గర్భవతిలో కలిగేమార్పుల్ని గ్రహించవచ్చు.

నాలుగోనెల: గర్భకోశపు పెరుగుదల చాలా స్పష్టమౌతుంది; గర్భవతి అని చూస్తూనే చెప్పివేయవొచ్చు. మలబద్ధకం ఏర్పడుతుంది; దానికి తగిన జాగ్రతలు తీసుకోవాల్సి వుంటుంది.

ఐదు-ఆరునెలలు: యీ సమయంలో లోనిపిండంలో కదలికలు ఆరంభమౌతవి. గర్భంమీద స్టెతాస్కోప్ ఉంచటంద్వారా, వైద్యుడు పిండంతాలూకు గుండెకొట్టుకోవటాన్ని స్పష్టంగా వినగలడు. రొమ్ముల్లోనుంచి కొద్దిగా చెమ్మరావటారంభమౌతుంది; 'దీన్ని కోలోస్ట్రిమ్ (Colostrum) అంటారు.

ఏడు-ఎనిమిది నెలలు: లోనిపిండం బలంగానూ, వడిగానూ తిరగనారంభమౌతుంది. పొట్టమీద గుర్తులుకూడా పడుతవి; అడుగుభాగం నల్లనవటం, ఒకోసందర్భంలో ముఖంకూడా నల్లనవటం జరుగుతుంది.

తొమ్మిదోనెల: యీ సమయంలో గర్భవతి చాలా ఇబ్బందులకు గురవుతుంది. గర్భకోశం ఎక్కువగా పెరగటంవల్ల, దాని పరిసరాల్లోని యంత్రాంగాల మీద ఎక్కువ వొత్తిడిని కలుగచేసి, గర్భిణికి బాధాకరంగా వుంటుంది; యీ వొత్తిడివల్లనే నీరుడు ఎక్కువగా విడుదల చేయవలసిన అవసరం ఏర్పడుతుంది.

యీ నెలల్లో పిండం గర్భకోశంలో తిరగటాన్ని మానివేస్తుంది. ఇందువల్ల మొదటి కాన్పుకు సిద్ధమయేవారికి కొంతబాధ తగ్గుతుంది. కాని ఆదివరకల్లా గర్భంలో తిరిగే పిండం, తిరగటాన్ని మానివేసేటప్పటికి ఏదో జరిగిందనే భయం కలుగుతుంది. కాని అదేమీ కాదు. పిండం తగినంతగా పెరిగాక, అటూ ఇటూ తిరిగేందుకు తగినంత చోటు లేనందువల్లనే యీ పచార్లు ఆగుతవి. దీనికితోడు పిండానికి తగినంత ప్రాణ వాయువు సరఫరా కానందువల్ల, ఈ తిరిగే శక్తికూడా తగ్గుతుంది.

చివరినెలలో స్త్రీకి విపరీతమైన శక్తివొచ్చినట్లు వుంటుంది. నెలల తరబడిగా పనిచేసేందుకు బద్ధకించి వుంటుంది; ఇప్పుడు ఆపనులన్నీ తానే చేయాలని, చేసేందుకు ప్రయత్నిస్తుంది.

ఇక రెండువారాలకు పురుడు అనగా, ఒకమెరుపు మెరిసినట్లవుతుంది; ఏదో పెద్దమార్పు వొచ్చి పడినట్లుంటుంది. గర్భకోశం, కాస్తజారి తనదారిలో సిద్ధమౌతూ వుంటుంది. ఇందువల్ల పొట్టమీదవుండే వొత్తిడి కాస్త తగ్గుతుంది. ఈ విధంగా సాధారణంగా 280 రోజులు గడిచాక పురుటినొప్పులు ఆరంభమై, పురుడువొస్తుంది.

:★


---

ఎక్కువమంది పిల్లలు ఎప్పుడు పుడతారు? బర్మింగ్‌హాంలో పుట్టిన 16,000 మంది పిల్లలు పుట్టినకాలం ఎనిడ్ ఛార్లెస్ అనే ఆమె రికార్డు చేసింది. వీటిల్లో అసహజ కాన్పులు వొదిలివేయ బడినవి.

ఎక్కువ కాన్పులు తెల్లవారుజాము 2-3 గం.ల మధ్య జరిగినవి. పురిటి నొప్పులు 6 గం.లు ముందుగా ఆరంభమైనవి. మొట్టమొదటి కాన్పుల్లోఅధికభాగం రాత్రిపూటే జరిగినవి.

కాన్పు జరిగే సమయంరోజులోని 24 గం.ల మధ్యా దాదాపు సరిసమానంగా విస్తరించి వుంది. 56% పిల్లలు రాత్రి 9 గం.ల నుంచి ఉదయం 9 గం. లలో పుట్టారు. మొదటికాన్పులవారు తెల్లవారుజాము 3 గం.ల నుంచీ మధ్యాహ్నం 3 గం.ల లోపునే పురుళ్ళు పోసుకున్నారు. ఈ అంచనా ప్రకారం 53% పిల్లలు రాత్రిసమయాల్లోనే పుట్టారు. ఉదయం 6 గం.ల నుంచి మధ్యాహ్నం 12 గం.ల వరకూ 28% కాన్పులు జరిగినవి.

మొదటి కాన్పుకాని వారు రాత్రి 9 గం.ల నుంచీ ఉదయం 9 గం.ల లోపున 57% మంది పురుళ్ళు పోసుకున్నారు. మొత్తంమీద కాన్పులన్నిటిలోను 3-వ భాగం రాత్రి సమయాల్లోనే జరిగినవి, ★




రచన: 'సాకీ'

అనువాదం: ఇంద్రజిత్'

రిగ్గీకి వంశపారంపర్యా 'దిలైమ్స్' అనే ఎస్టేటు వొచ్చిపడింది. ఎస్టేటు మంచిదే కాని, దాన్ని భరించటం మాటలు కాదు. ఐశ్వర్యవంతుల్లో కూడా నూటికి ఒక్కరైనా దాన్ని ధర్మంగా పొందేందుకు సాహసించరు.

ఐతే దీన్నుంచి తన స్నేహితులుకూడా కొంత ఆనందాన్ని పొందే అవకాశాల్ని కల్పించటం రిగ్గీ విశాల హృదయతనే అనాలి. ప్రతిసంవత్సరమూ అక్టోబర్ మార్చి నెలలమధ్య స్నేహితుల్నీ, స్నేహితురాండ్రనూ ఆహ్వానించటం కాస్త వేట, ఆటపాటలు, నాట్యాలు, వినోదాలతో కాలాన్ని గడపటం రిగ్గీ వేసినప్లాను. ఈ స్నేహితులు భాగ్యవంతులు కానందువల్ల వారికి వారుగా ఈ వినోదాలను భరించలేరు. అటు వారి సరదా తీరుతుంది; ఇటు తన ఎస్టేటును ఉపయోగంలోకి తేవటమూ అవుతుంది. రిగ్గీ అంచనా తెలివితేటల్ని ఎత్తిమాపేదిగానే వుందనేందుకు సందేహంలేదు.

ఇది మొట్టమొదటి సంవత్సరం కావటం వల్ల, ఇక్కడికి వొచ్చేవారు ఒకరికొకరు ఎంత అపరిచితులైనా, ఒకరికొకరు సహాయపడుతూండందే కుదరదు. ఈ వొచ్చేవారిలో ప్రణానాలు ఐనవారూ, కొత్తగా దంపతులైనవారు కూడా ఉన్నారు.

"కొంచెం శ్రద్ధవహించి, వొ[illegible]చి పనిచేస్తే ఈ పార్టీలో కులాసాగా కాలం గడుస్తుంది." అన్నాడు రిగ్గీ.

మేజర్ తన విశేషానుభవంతో ఒక ఉపన్యాసాన్ని మొదలుపెట్టాడు: "ఇందులో పెద్దబాధ్యత వొకటి మీదవేసుకుంటున్నావ్. ఈ ఆడవాళ్ళున్నారే వీళ్లెప్పుడూ పోట్లాడుతారు. అంటే మొగవాళ్లు పోట్లాడరని తాత్పర్యం కాదు; మొగవాళ్లుకూడా అప్పుడప్పుడు పోట్లాడుతారు. కాని ఆడవాళ్ళల్లో ఈ పోట్లాడే స్వభావంవుంది. దాన్ని నీవు తప్పించలేవు; అది ఆజాతి లక్షణం. ఉయ్యాలలను ఊపగల చేతులు, ప్రపంచాన్నే ఊపగలవు! ఆడది ఎన్నో బాధల్ని భరించగలదు; ఎన్నో త్యాగాల్ని

బొకాషియో రచించిన 'డెకమరాన్' అనే పుస్తకం దాదాపు లోకంలోని భాషలన్నిటిలోకీ అనువదించ బడింది. ఇది ఒక ఉత్తమగ్రంథంగా పరిగణించ బడుతూవుంది. కానిస్విన్డన్‌లోని న్యాయాధికారులు దీన్ని బూతు పుస్తకమన్నారు.

ప్రచురణ కర్తల తరఫు వకీలు–ఇది 500 సం. ల నుంచీ అత్యుత్తమ గ్రంథంగా చలామణీ అవుతోందనీ, షేక్స్పియర్ 'ఆల్ యీజ్ వెల్ దట్ ఎండ్స్ వెల్' అనే నాటకం తాలూకు కథను ఈ పుస్తకం నుంచే తీసుకున్నాడనీ, దీన్ని ఈనాడు నిషేధించటం దేశంలోని ప్రజలదృష్టిలో పోలీసులు హాస్యాస్పదులు అవటమేననీ, ఏది ఏమైనా ఈ పుస్తకం ఖరీదు 3 గినియాలు (రూ. 42) కావటంవల్ల, బాధ్యత తెలియని పాఠకులకు అందుబాటులో లేదనీ వాదించాడు.

ఐనప్పటికీ న్యాయాధికారులు 65 పుస్తకాలను నాశనం చేయించారు.

చేయగలదు; ముందు వెనుకలు ఆలోచించకుండా ఎంతటి సాహస కృత్యాల్నయినా చేయగలదు; కాని ఆమె వొదులుకోలేని విలాసమల్లా పోట్లాట! ఆమె ఎక్కడవున్నా, ఎంతమంచి వాతావరణమైనా సరే, తన స్త్రీత్వాన్ని చూపేందుకు పోట్లాడి తీరుతుంది. మొగవాడు ఆరుగురు మిత్రుల పరిచయం సంపాయించేలోగా, ఆడది కనీసం ఇద్దరు శత్రువుల్ని ఏరుకోగలుగుతుంది. ఇతర స్త్రీలుకూడా వున్నట్లయితే తమ స్త్రీత్వాల్ని నిరూపించేందుకు వారిలో వారికి పోటీలుపడుతవి. ఇంకెవ్వరూ దొరక్కుంటే కనీసం ఇంట్లో దాసీదానితోనన్నా పోట్లాట జరగాల్సిందే! అందులోనూ ఆరునెలలపాటు చేసే ఈ పరిశోధనలో, నెల తిరక్కుండానే నీకొంప ఒక యుద్ధరంగం కాకుంటే అడుగు!"

ఉపన్యాసమంతా విని రిగ్గీ "అహాం. ఈ పార్టీలో ఎనిమిదిమంది స్త్రీలు మాత్రమే వున్నారు. వారంతా నీవు చెప్పేటంత స్వల్పకాలంలోనే తగాలకు దిగరు" అన్నాడు.

"వాళ్ళంతా తగాలకు దిగకపోవొచ్చుకాని, జట్లు జట్లుగా పక్షాల్ని చేరుతారు. త్వరలోనే చిన్న యుద్ధరంగం తయారవుతుంది; దానికి నీవేంచేయలేవు. కాని, నేను ముందుగానే చెప్పలేదనే సొద్దువుండదు." అన్నాడు మేజర్.

పార్టీ ఆరంభమైన నాలుగు వారాల్లోనే రిగ్గీ తన పొరపాటును గ్రహించటం, మేజర్ మాటలు నిజంకావటం

స్పష్టంగా తెలుస్తూనే వుంది. ఐతే యుద్ధ రంగమంటూ ఇంకా ఏర్పడలేదు కానీ, తగినంతగా ద్వేషాలు పెరగటం, ఒక వ్యక్తిని చూస్తే వేరొకరికి అసహ్యభావం కలగటంవరకూ వచ్చింది. మొత్తంమీద స్త్రీలు ఎవరికి వారుగా. తగూలకు వచ్చేట్లులేదు. అందరిదృష్టీ పెంథర్బ్బి అనే ఆమెమీదికి మళ్ళింది; స్త్రీలు కూడా ఆమెను ద్వేషించసాగారు. ఐదురోజులు గడిచినసరాగ్యా లేదో ప్రతిస్త్రీకీ పెంథర్బ్బి మీద మంటగా వుంది. చూడగానే ఆమె మంచిదికాదని తాముగ్రహించి నట్లు ఇప్పుడు చెపుతారు కాని, ఇది నమ్మదగ్గ మాటమాత్రం కాదు.

ఐతే ఆమె పురుషులతో తగాదా అవేరాదు సరికదా, వారితో కలసి పోయిందనే చెప్పాలి. ఆమె సుగుణ వతి కాదనే సాహసం ఎవరికీ లేదు. కంపెనీలో సరదాగా కాలం గడప టంలో అందెవేసినచెయ్యి. తనూ పు-రుషుడు ఇచ్చే అవకాశాన్ని కానీ, అనుకూలాన్ని కానీ తనకనుకూలంగా ఉపయోగించుకునే సూచనే లేదు. తన పోడిమి చెప్పరాని ఇతర్లకు తల నొప్పి కలిగించే స్వభావమే ఆమెదగ్గర లేదు. ఆమె పురుషులదగ్గర ఎంతో మర్యాదగా వుంటుంది; పేకాటలో నిపుణురాలు. పోతే స్త్రీతో కాస్త పరి చయమైందా ఇక రేగుతుంది. ఎంతోలితే విగా పోట్లాట చేసుకుంటుంది. వాగ్వా దంలో తనతత్వమును ఇట్టేపిడించేస్తుంది.

ఆమె ఉద్దేశ్యాలేమిటో తెలియవు; ఎటువంటివ్యక్తి పంత ఓర్పును సూచించ

ప్రొఫెసర్ ఎ. ప్రొషిటీ అనే ఇటాలియన్ డాక్టర్ తానొకమందు కనిపెట్టాననీ, దానివల్ల ముసలివాళ్ళు, పడుచుదనాన్ని పొందినట్లు భావించ గలరనీ, పడుచువాళ్ళు ముసలివాళ్ళు కాకుండా ఉండగలరనీ చెపుతున్నాడు. యీ మందు ఎద్దు రక్తప్రవాహంలోనుంచి తయారైందనీ, ఎద్దులో వుండే బలాతిశయాలన్నీ ఇమిడిఉన్నవనీఆయన వాదం.

ఐతే దీన్ని 'కాయకల్ప చికిత్స' అనికానీ, 'పునర్యౌవనం' అని కానీ ఆయన అనటంలేదు. కాని శక్తిని శారీరకంగానూ, మానసికంగానూ ఇవ్వగలదనిమాత్రం అంటున్నాడు. యీమందు జంతువులమీదా, మానవులమీదకూడా ప్రయోగించబడి మంచి ఫలితాల్ని ఇచ్చిందట.

చావ సిద్ధంగావున్న కుక్కమీద చేసిన ప్రయోగంలో అది ఎంతో శక్తిని పొందింది. 1934 లో 58 సం. ల వయసున ఒకనికి యీ మందు ఇవ్వటంవల్ల 3 నెల్లలోనే ఎంతో ప్రకాశవంతంగా తయారయ్యాడు; 14 సం. ల అనంతరం ఇంకా పడుచుదనాన్ని పొందగలిగాడు; 78 సం. ల వయస్సులో కూడా అతనుశారీరకంగానూ, మానసికంగానూ మంచి ఆరోగ్యాన్ని కలిగి వున్నాడు. ఇతర చికిత్సల్లోఉండే దుర్గుణాలు యీచికిత్సలో ఉండవట!

ప్రకృతిలోని ప్రతిజాతిలోనూ ఏదోవొక విశేషం, అసహజ గుణాలు సృష్టించబడుతూనే వున్నవి. యీ విచిత్రాలు వృక్షజాతుల్లో కూడా కనిపిస్తవి. వృక్షజాతుల్లో కొన్ని మనవలెనే వాసనచూడగలవు; కొన్ని పురుగుల్ని పట్టుకొని తింటూ మాంసాహారులుగా ఉన్నవి; మరికొన్ని తమాషాగా పెరుగుతవి. ఇంకొన్ని నడవగలవు. మరో చెట్టు తనప్రాంతాల్లోకివొచ్చే ఏవస్తువునైనా సరేపట్టుకోగలదు-ఇదిగొప్ప విచిత్రమనే చెప్పాలి.

దీన్ని బోన్ వృక్షం(Bone Tree) అంటారు; బహుశా దీనిచుట్టూ ఎముకలు ఉండటంవల్లనే దీనికాపేరు వొచ్చివుంటుంది. యీ చెట్టు ఫసిఫిక్ ద్వీపంమీదా, థర్స్‌డే ద్వీపం మీదా పెరుగుతోంది. ఇది మన మర్రిచెట్టును పోలివుండి, వూడల్ని దింపుతుంది. ఐతే యీ వూడలు భూమిలోకి జారబడవు. భూమిపైనేవుండి, చెట్టుకు కాలు చేతులవలె ఉంటవి.

ఇవి భూమిమీద అటూ ఇటూ తిరుగుతూ అందిన వస్తువునల్లా పట్టుకుంటవి. చెట్టుకింద ఏదైనా వస్తువు పడిందో, వెంటనే యీ వూడ దాన్ని చుట్టేసి చెట్టుమీదికి పంపుతుంది; తమాషా - ఏవస్తువూ దొరకకుంటే యీ వూడలు చాలా బాధపడుతూ తోచకుండా నేలమీద పాకుతూంటవి. ఏదైనా దొరికిందా, వాటికి ఎంతో తృప్తి! వస్తువుల్ని వెతికి పట్టుకోవటంలో యీ వృక్షానికి చాలా సరదా అనిపిస్తుంది.

గలదైనా, లేదా స్వల్పవిషయాలకైనా బాధపడేదైనా, ఎంత మంచితనాన్ని చూపినా, ఆమెలో పోట్లాడటమే పెంధర్బీ గిల్లికజ్జా పెట్టుకోవటమే ముఖ్యంగా ప్రవర్తిస్తుంది. స్వల్ప బలహీనతల్ని కూడా గోరంతలు కొండంతలుచేసి విమర్శించటం, కొత్త తప్పుకు కూడా ధుమ్మెత్తి పొయ్యటం ఆమె స్వభావంగానే తోస్తుంది. సామాన్యంగా ఆమె చెప్పేతర్కం అమోఘంగా వుంటుంది; ఒకవేళ తర్కంలో దారితప్పినా, ఎదుటివ్యక్తి వొట్టి మొండి అనీ, మూర్ఖత్వం మినహా వేళ్లాడేందుకు మరేమీ లేదనీ రుజూచేయగల సామర్థ్యం, తెలివితేటలూ ఆమెలో ఉండనే ఉన్నవి.

అమాయకంగా మాట్లాడుతూన్న స్త్రీ నటిస్తూ ఘోరమైన విషయాలెన్నిటినో చర్చించేది. దీనికి స్త్రీ పురుషులంతా ఏవగించుకున్నా, తలలు వొంచుకొని వినక తప్పేదికాదు; వాగ్వాదం లేకుంటే ఘోరమైన విషయాన్ని ఘోరతరం చేయటమే అవుతుందని ఓర్చుకునే వారు.

మేజర్ చెప్పిన గాలిదుమారమైతే ఆరంభమైందికాని. పక్షాలు చేరే అవసరమంటూ కలగనే లేదు. పెంధర్బీ ఎంత ప్రయత్నించినా మిగతా స్త్రీలలో విరోధాలు పెట్టలేక పోయింది. మిగతా స్త్రీలంతా యీమెను ఏవగించుకుంటూ కలిసి కట్టుగా వున్నారే కాని, వారిలో ఎవ్వరూ విడిపోవటంకానీ, ఒక్కరన్నా యీమెపక్షం చేరటంకానీ జరగలేదు, స్త్రీల తత్వాలు వారి స్వభావసిద్ధతలు బలవంతంగా అణిచివేయబడిన

సమయాల్లో కూడా, పెంధర్బీ రెచ్చి పోతూవుండేది. ప్రతి విషయంమీదా తన అభిప్రాయాన్ని అడగకముందే, పెద్దగొంతుతో కర్ణకఠోరంగా అరిచేది. బస్సులో కండక్టర్ బస్సు చేరబోయ్యే ప్రదేశాల్నిగూర్చి ఎంత అరిచినా, ప్రయాణీకులు గమనించేస్థితిలో ఉండనట్లే, మిగతా స్త్రీలంతా యీ పెంధర్బీ అభిప్రాయాల్నిగూర్చి మాట్లాడటానికే సాహసించటం లేదు. ఒక విధంగా చూస్తే ఆమెనోటికి భయపడి కొంతా, ఆమెమీద అసహ్యంవల్ల కొంతా వారంతా కిమ్మనకుండా ఉండిపోక తప్పలేదు.

ఒకసారి గ్ర్యేస్టన్ అనే ఆమె వెళ్ళిపోతూ పెంధర్బీమీద తన అభిప్రాయాన్ని ఆమె మొహంమీదనే వెల్లడించింది. ఇన్నాళ్ళుగా తొక్కిపట్టుకున్న క్రోధాన్ని అగ్నిపర్వతమల్లే వెళ్ళగక్కటమే ఆమె ఉద్దేశ్యం. కాని పెంధర్బీ ఆమెను మాట్లాడనిచ్చి, తనేమీ ఉద్రిక్తత పొందకుండానే ఇలా అంది: రెండుమూడు నిమిషాలనుంచీ నేను చెప్పదల్చుకున్న విషయాన్ని చెప్పనీ. నీఎడమవైపున జడపిన్ను, కింద పడేందుకు సిద్ధంగావుంది. శిరోజాలు తక్కువగా ఉన్నవాళ్ళకు యీ జడపిన్నులవసరం చాలాఅవసరం కాదా?"

గ్ర్యేస్టన్ నిలువునా కూలినట్లయింది. ఆమెపట్ల సానుభూతిని చూపే ప్రేక్షకుల్ని ఉద్దేశించి "ఇలాటి స్త్రీని ఏమనగలం!" అనగలిగింది ఎలాగో.

రిగ్గీకి యీ విషయాలన్నీ తెలియక పోలేదు. రహస్యంగా ఎవరు ఏం చెప్పినా పెంధర్బీని గూర్చే! అతని పొదిన అనేకసార్లు హెచ్చరించింది; పెంధర్బీచేసే దారుణ సంభాషణల్ని గూర్చి చర్చించింది. కాని రిగ్గీ వినీ విననట్లు వూరుకునేవాడు. ఎక్కడో ఏ దేశంలోనో ఏ భూకంపమో, ఏ గాలివానో వొచ్చినట్లు వార్త చదివినా అలాటిది అసలుజరగనే లేదన్నట్లే భావించే విధంగా తల ఆడించి వూరుకునేవాడు.

"పెంధర్బీ మా వాణ్ని కోప్తా బుట్టలో వేసుకున్నట్లే వుంది." అనేది పొదిన చాటుగా, "ఆమె ఏమన్నా డబ్బు ఇస్తానన్నదో, లేక మావాడు ఏమన్నా ప్రణయంలో చిక్కుకున్నాడో?

సీల్ పిల్ల చాలా కొద్దికాలంలోనే బాగా కొవ్వుపట్టి గాలి పోసుకునే రబ్బర్ ట్యూబల్లే పెరుగుతుంది; ఇది స్తనజాతి (Mammal) కి చెందినది. సీల్ పాలు తీసి పరిశోధించ బడింది. అది గొల్లభామ పాలడబ్బాలోని గట్టికట్టించిన పాలవలె ఉండి, కాడ్ లివర్ ఆయిల్ ఎమల్షన్ రుచిని కలిగివుంది. సాధారణంగా ఆవుపాలలో నూటికి 3 వొంతుల కొవ్వుపదార్థమన్నా లేనిదే, రసాయన శాస్త్రజ్ఞుడు దాన్ని పాలని వొప్పుకోడు. సీల్ చేప పాలలోని కొవ్వుభాగం నూటికి 50 వంతులు!

యీ మొగాళ్ళ అభిరుచులు ఒక్కొక్కప్పుడు చాలా విచిత్రంగా వుంటాయి సుమా!"

ఐతే యీ విషయాలేవీ పరిపూర్ణ రూపాన్ని పొందకపోవటం నిజంగా అదృష్టమే! పెంధర్బీ చేసిన గొడవల ఫలితంగా, చాలా మేరవరకూ ఎవ్వరూ తమ అభిప్రాయాల్ని చాటుగా చెప్పుకునే అవకాశంకూడా లేకుండా పోయింది. ఆమెతో పాటు ఉండలేమని అనగలిగే సాహసం ఎవరిలోనూ లేదు. అన్నిటినీమించి ఇంటి యజమాని తెలిసి వుండీకూడా యీ గొడవల్ని ఎలా భరిస్తున్నాడో, ఆరహస్యం ఏమిటో ఛేదించాలనే కుతూహలం ప్రతి స్త్రీ లోనూ నిగూఢంగా ఉండటంవల్ల ఎవ్వరూ వెళ్లిపోతామని అనలేక పొయ్యారు. ఆమెను గూర్చి ఎంత చెడుగావిన్నా రిగ్గీలో మాత్రం ఎలాటిమార్పూ లేకుండటం అందరికీ ఆశ్చర్యంగానేవుంది.

> ఒక వైద్యపరీక్షలో 'పోతపాలకన్న 'తల్లిపాలు శ్రేష్టమనేందుకు 4 కారణాల్ని చెప్పు' అని ప్రశ్నించ బడింది.
>
> ఒకానొక విద్యార్థి రాసిన కారణాలు:
>
> 1. తల్లిపాలను కాచ నక్కర్లేదు.
> 2. తేలిగ్గా ఎక్కడికన్నా మోసుకొని పోవొచ్చు.
> 3. పాలుబుడ్ల అవసరంలేదు
> 4. పిల్లులు ముట్టుకోవు.

ఒక్క పెంధర్బీ వ్యవహారాలు మినహాగా, చాలా ఆనందంగా, హాయిగా కాలం వెళ్లిపోయింది. మొత్తంమీద యీ పార్టీ చాలా విజయవంతంగానే సాగిందని చెప్పాలి.

మరుసటి సంవత్సరంకూడా తిరిగి ఇలాటి పార్టీని కూడదీసే యత్నాలు జరిగినవి. క్రితంసారి వొచ్చిన స్త్రీలలో చాలామంది ఈసారి రాలేకపొయ్యారు; పురుషుల్లో ముగ్గురో నలుగురో రాలేకపొయ్యారు. ఈసంగతిముందే తెలుసుకొని రిగ్గీ కొత్తవాళ్ళను తెలియపరిచే వుంచాడు. నిజానికి కిందటిసారి కన్న, ఈసారి పెద్దపార్టీ సమకూడేట్లుగా వుంది.

రిగ్గీ వొదినగారు మాత్రం ఇలా అంది: "ఈసారి పార్టీలో నేను చేరలేను. ఈసారి మనం ఐర్లండ్ వెళ్ళటం మంచిది. మన దగ్గిర బంధువుల్ని చూసి చాలారోజులైంది. కిందటిసారి వొచ్చిన స్త్రీలలో ఈసారి ఎవ్వరూ ఉండరనుకుంటాను. అవునా?"

"ఒక్క పెంధర్బీమాత్రం వుంటుంది."

"ఎవరూ? పెంధర్బీయా?" అందామె ఆశ్చర్యంతో, "నీకేం మతిపోతోందా రిగ్గీ? కిందటిసారి ఆమె ఎంత గొడవచేసిందో కళ్ళారా చూశావు కదా? స్త్రీ జాతికే తలవొంపులయేట్లు చేసింది. ఐనా ఆమె అంటే నీకెందుకీ ప్రత్యేకాభిమానం?"

"ఆమె వెలలేని రత్నంలాంటిది" అన్నాడు రిగ్గీ, "ఆమె శాశ్వత నియమింపబడిన వాగ్వాది."

"ఏమిటి- నీ ?"

"ఏం లేదు. ఆమెను ప్రత్యేకంగా ఎందుకు పిలిపించావనుకున్నావ్? ఆమె ఆరకం హంగామా చేయటంవల్లనే స్త్రీలు ఎవరికివారుగా వాగ్వాదాల్ని లేపి, వాటిని విస్తరింప జేసి పెద్ద గొడవ చేయకుండా, అరికట్టబడింది! ఆమె నెగ్గింది. వేరెవ్వరికీ పోట్లాడే అవకాశం లేకుండా, అందరివొంతూ తనే పోట్లాడింది. విస్తరించవలసిన గొడవలు ఒక్కచోటనే స్తంభించి పోయినవి. మనం యీ ఆరునెలల పార్టీనీ సరిగా నడపలేక పోయ్యామనే విమర్శ రాకుండా తప్పించుకో గలిగాం. ఇంతా ఏదుస్తే మాలో ఎవరు ఎవరో ఆమెకు తెలియదు; అదేవిధంగా ఆమె అసలు పేరేమిటో, ఆమె ఎక్కడవుంటుందో మాలో ఎవ్వరికీ తెలియదు; స్నేహమే లేనప్పుడు యీ వివరాలతో పనేమిటి! అందుకని వారంతాకలిసి ఆమెను ఎంత ద్వేషించుకున్నా ఆమె లెక్కచేయవలసినపని లేకుండా పోయింది."

"అంటే—ఆమె అంతా తెలిసే కావాలని ఇంతగొడవా చేసిందన్నమాట!" అంది వొదిన.

"ఆఁ ఆమెకు అంతా తెలుసు. అందుకనే ఆమె మిగతా స్త్రీల మూర్ఖత్వానికి పురుషులదగ్గిర పోయిగానవ్వేది. నిజానికి మా అందరి కుంచిత స్వభావాలనూ తలుచుకొని, ఆమె ఆనందించింది! ఆమె అంతగావున్న కుటుంబంలోదికాదు; చాలా జీవితాన్ని ఇతర్ల వాగ్వాదాలమీదనే వెళ్ళబుచ్చింది. అందుకని ఆమెకు వాగ్వాదాలనుగూర్చిన లోతుపాతులు బాగా తెలుసు. అందుకనే ఇంతమంది స్త్రీలు వున్నాకూడా ప్రశాంత వాతావరణాన్ని సృష్టించ గలిగింది. ఆమెలేకుంటే యీ గొడవలు ఎన్ని దిక్కులకు వ్యాపించేవో ఆలోచించు."

"నీలాటి వింతజీవి ఎక్కడవున్నా ఉంటూడా?" అంది వొదిన.

నిజానికి రిగ్గీ జీవితంలోని వింతను గూర్చికాదు వొదిన బాధపడేది. పూర్వంకన్న పెంథర్ఫీమీది అసహ్యభావం అధికమైంది. తలుచుకుంటే గుండె పగులుతుంది- తనకు అవకాశాలున్న ఎన్ని పోట్లాటల్ని పెంథర్ఫీ తన పొట్టన పెట్టుకుంది!

★

మోరీన్ రోజెన్ గృహంలో యీమధ్య దొంగతనం జరిగింది. ఒకడ్రాయర్లో కొన్ని వేల పౌనులు విలువైన ఆభరణాలుంటే, దొంగ, వాటిని వొదిలి స్త్రీలోపల ధరించే గుడ్డల్ని మాత్రమే దొంగిలించాడు. ఇది విచిత్రమే !

★

"సౌఖ్యమనే సుగంధాన్ని కొద్దిగానన్నా నీవు పొందకుండా, ఇతర్లమీదచల్లలేవు."

—ఎమర్సన్.

యీ పొంగాళ్ళ ఆచారాలు ఒక్కొకప్పుడు చాలా విచిత్రంగా వుంటాయి సుమా!"

ఐతే యీ విషయాలేవీ పరిపూర్ణ రూపాన్ని పొందకపోవటం నిజంగా అదృష్టమే! పెంధర్బీ చేసిన గొడవల ఫలితంగా, చాలా మేరవరకూ ఎవ్వరూ తమ అభిప్రాయాల్ని చాటుగా చెప్పుకునే అవకాశంకూడా లేకుండా పోయింది. ఆమెతోపాటు ఉండలేమని అనగలిగే సాహసం ఎవరిలోనూ లేదు. అన్నిటినీమించి ఇంటి యజమాని తెలిసి వుండీకూడా యీ గొడవల్ని ఎలా భరిస్తున్నాడో, ఆరహస్యం ఏమిటో ఛేదించాలనే కుతూహలం ప్రతి స్త్రీ లోనూ నిగూఢంగా ఉండటంవల్ల ఎవ్వరూ వెళ్లిపోతామని అనలేక పొయ్యారు. ఆమెను గూర్చి ఎంత చెడుగావిన్నా రిగ్గీలో

ఒక వైద్యపరీక్షలో 'పోత పాలకన్న 'తల్లిపాలు శ్రేష్టమనేందుకు 4 కారణాల్ని చెప్పు' అని ప్రశ్నించ బడింది.

ఒకానొక విద్యార్థి రాసిన కారణాలు:

1. తల్లిపాలను కాచ నక్కర్లేదు.
2. తేలిగ్గా ఎక్కడికన్నా మోసుకోని పోవొచ్చు.
3. పాలుబుడ్ల అవసరంలేదు
4. పిల్లులు ముట్టుకోవు.

మాత్రం ఎలాటిమార్పూ లేకుండటం అందరికీ ఆశ్చర్యంగానేవుంది.

ఒక్క పెంధర్బీ వ్యవహారాలు మినహాగా, చాలా ఆనందంగా, హాయిగా కాలం వెళ్లిపోయింది. మొత్తంమీద యీ పార్టీ చాలా విజయవంతంగానే సాగిందని చెప్పాలి.

మరుసటి సంవత్సరంకూడా తిరిగి ఇలాటి పార్టీని కూడదీసే యత్నాలు జరిగినవి. క్రితంసారి వొచ్చిన స్త్రీలలో చాలామంది ఈసారి రాలేకపొయ్యారు; పురుషుల్లో ముగ్గురో నలుగురో రాలేకపొయ్యారు. ఈసంగతిముందే తెలుసుకొని రిగ్గీ కొత్తవాళ్ళను తెలియపరిచే వుంచాడు. నిజానికి కిందటిసారి కన్నా, ఈసారి పెద్దపార్టీ సమకూడేట్లుగా వుంది.

రిగ్గీ వొదినగారు మాత్రం ఇలా అంది: "ఈసారి పార్టీలో నేను చేరలేను. ఈసారి మనం ఐర్లండ్ వెళ్ళటం మంచిది. మన దగ్గిర బంధువుల్ని చూసి చాలారోజులైంది. కిందటిసారి వొచ్చిన స్త్రీలలో ఈసారి ఎవ్వరూ ఉండరనుకుంటాను. అవునా?"

"ఒక్క పెంధర్బీమాత్రం వుంటుంది."

"ఎవరూ? పెంధర్బీయా?" అందామె ఆశ్చర్యంతో, "నీకేం మతిపోతోందా రిగ్గీ? కిందటిసారి ఆమె ఎంత గొడవచేసిందో కళ్ళారా చూశావు కదా? స్త్రీ జాతికే తలవొంపులు యేట్లు చేసింది. ఐనా ఆమె అంటే నీకెందుకీ ప్రత్యేకాభిమానం?"

"ఆమె వెలలేని రత్నంలాంటిది" అన్నాడు రిగ్గీ, "ఆమె వాకేర నియంత్రణ బడిన వాగ్వాది."

"ఏమిటి- నీ?"

"ఏం లేదు. ఆమెను ప్రత్యేకంగా ఎందుకు పిలిపించావనుకున్నావ్? ఆమె ఆరకం హంగామా చేయటంవల్లనే స్త్రీలు ఎవరికివారుగా వాగ్వాదాల్ని లేపి, వాటిని విస్తరింప జేసి పెద్ద గొడవ చేయకుండా, అరికట్టబడింది! ఆమె వెళ్ళింది, వేరెవ్వరికీ పోట్లాడే అవకాశం లేకుండా, అందరితోంతూ తనే పోట్లాడింది. విస్తరించవలసిన గొడవలు ఒక్కచోటనే స్తంభించి పోయినవి. మనం యీ ఆరునెలల పార్టీనీ సరిగా నడపలేక పోయ్యామనే విమర్శ రాకుండా తప్పించుకో గలిగాం. ఇంతా ఏదుస్తే మీలో ఎవరు ఎవరో ఆమెకు తెలియదు; అదేవిధంగా ఆమె అసలు పేరేమిటో, ఆమె ఎక్కడవుంటుందో మీలో ఎవ్వరికీ తెలియదు; స్నేహమే లేనప్పుడు యీ వివరాలతో పనేమిటి! అందుకని వారంతా కలిసి ఆమెను ఎంత వీడగించుకున్నా ఆమె లెక్కచేయవలసినపని లేకుండా పోయింది."

"అంటే—ఆమె అంతా తెలిసే కావాలని ఇంతగొడవా చేసిందన్నమాట!" అంది వొదిన.

"ఆఁ ఆమెకు అంతా తెలుసు. అందుకనే ఆమె మిగతా స్త్రీల మూర్ఖత్వానికి పురుషులదగ్గిర పోయుగానవ్వేది. నిజానికి మీ అందరి కుంచిత స్వభావాలనూ తలుచుకొని, ఆమె ఆనందించింది! ఆమె అంతగావున్న కుటుంబంలోదికాదు; చాలా జీవితాన్ని ఇతర్ల వాగ్వాదాలమీదనే వెళ్ళబుచ్చింది. అందుకని ఆమెకు వాగ్వాదాలనుగూర్చిన లోతుపాతులు బాగా తెలుసు. అందుకనే ఇంతమంది స్త్రీలు వున్నాకూడా ప్రశాంత వాతావరణాన్ని సృష్టించ గలిగింది. ఆమెలేకుంటే యీ గొడవలు ఎన్ని దిక్కులకు వ్యాపించేవో ఆలోచించు."

"నీలాటి వింతజీవి ఎక్కడన్నా ఉంటాడా?" అంది వొదిన.

నిజానికి రిగ్గీ జీవితంలోని వింతను గూర్చికాదు వొదిన బాధపడేది. పూర్వంకన్న పెంధర్బీమీది అసహ్యభావం అధికమైంది. తలుచుకుంటే గుండె పగులుతుంది- తనకు అవకాశాలున్నా ఎన్ని పోట్లాటల్ని పెంధర్బీ తన పొట్టను పెట్టుకుంది!

★

మోరీన్ రోజెన్ గృహంలో యీమధ్య దొంగతనం జరిగింది. ఒకడ్రాయర్లో కొన్నివేల పౌనులు విలువైన ఆభరణాలుంటే, దొంగ, వాటిని వొదిలి స్త్రీలోపల ధరించే గుడ్డల్ని మాత్రమే దొంగిలించాడు. ఇది విచిత్రమే!

★

"సౌఖ్యమనే సుగంధాన్ని కొద్దిగానన్నా నీవు పొందకుండా, ఇతర్లమీదచల్ల లేవు."

—ఎమర్సన్.



# పాఠకుల ఉత్తరాలు

దారి తెలీక బాధపడే పాఠకురాలికి జవాబుగా అనేకమంది పాఠకులు తమ సలహాలను పంపారు. వాటిల్లో ప్రకటనార్హమని తోచినవాటిని యీ కింద ప్రచురిస్తున్నాము.

కొన్ని సలహాలు చాలా అనుచితంగానూ, అనుసరించేందుకు వీల్లేనివిగానూ ఉన్నవి. మరికొన్ని ఒకే పద్ధతిని సూచిస్తున్నవి. ఇదికారణంగా కొన్నిటిని ఏరివేయవలసి వొచ్చింది.

మిగిలినవి యీ సంచికలో పూర్తిగా వేయలేకపోతున్నాం. పై సంచికలో కూడా మరికొన్ని వేస్తేనేకాని పూర్తి కావు. కనుక పై సంచికలో బహుమానాలు నిర్ణయించబడుతవి.

— సం॥ అభిసారిక.]

## 1

ఆమెభర్త స్నేహితుడు చదువుకున్నవాడవటం వల్లనూ, స్వాతంత్ర్యభావాలుండటంవల్లనూ, ఒక కంచానతిని, ఒక మంచాన పడుకుని, అతనితో ఎంతోకాలం గడిపినందువల్లనూ, తన భర్తను తనకన్నా అతడు బాగా అర్థం చేసుకున్నాడనడంలో పొరపాటేమీ లేదు. తన భర్తకూడా అతన్ని బాగా అర్థం చేసుకునేఉండాలి. ఎటొచ్చీ ఆమె ఒక్కతే వారిద్దరిమధ్యా కొత్తగావచ్చినందువల్ల, ఆమె వారిద్దర్నీ విడివిడిగా బాగా అర్థంచేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందుకు కొంత వ్యవధి అవసరం.

ఆమె భర్త స్నేహితుడు అవివాహితుడైనందువల్ల, తనకున్న స్నేహితం చొరవ తీసుకుని, ఆమెను ఆకర్షించడానికి చేసిన ప్రయత్నాల్నిబట్టి చూస్తే, అతను లభించిన అవకాశాల్ని తన కనుకూలంగా ఉపయోగించుకొని, ఆమెను లొంగదీసుకోవాలనే నిర్ణయానికి వచ్చినట్లు స్పష్టమవుతోంది. ఈ విషయం తనకు తెలుసుననికూడా ఆమె చెబుతోంది.

ఎవరికీ ఏబాధా కలిగించకుండా ఎలాటి రభసలేకుండా, తను బయట పడకుండా, నెమ్మదిగా అతని ప్రయత్నాల బారినుంచి తప్పుకోవడం ఆమెకు అంత సులువైన పనికాదనే నా అభిప్రాయం. ఇందుకు ఆమె పరిస్థితి, సాంఘికంగా ఆమెకున్న స్థానమూ బలమైన కారణాలు కావచ్చు.

అతడు ప్రణయ సంబంధమైన ప్రసంగాల్ని తనభర్త ఉన్నా, లేకున్నా సరే, చేస్తున్నప్పుడు ఆమె పూర్తిగా తన విముఖత్వాన్ని చెప్పడంద్వారా-అది వీలుకానప్పుడు అవిధమైన అర్థాన్నిచ్చేమాటల ద్వారా-ప్రదర్శించాలి.

ఒంటరిగా వున్నప్పుడు అతడువచ్చి డొంకతిరుగుడుగా లైంగిక సంబంధ

మైన విషయాలు మాట్లాడినప్పుడు, అవి అప్రధానమైనవని తగురీతిగా అతనికి నచ్చచెప్పాలి. దీన్ని మరింత విశదీకరించడానికి ప్రయత్నిస్తాను.

అతను ఉదాహరణకు ప్రణయం కోసరె యువతీ యువకులు లేచిపోవటాన్నిగూర్చి కథగా వర్ణిస్తాడనుకుందాం. అప్పుడు పరధ్యానంగా గాని, కోపభూయిష్టమైన ముఖవర్చస్సు ద్వారా గాని, బాహ్యంగానూ, మాటలద్వారా అంతర్గతంగానూ, తన అయిష్టతనూ, వ్యతిరేకతనూ, వ్యక్తంచేస్తే, అతనికి కొంత నిరాశ జనించడానికి ఆస్కారం లేకపోలేదు.

ముగ్గురూ సంస్కార ప్రియులూ, స్వాతంత్ర్య భావాలూ ఉన్నవారు కాబట్టి సమయం లభించినప్పుడు మగవాళ్ళు ఏరకంగా ఆడవాళ్ళని వలలో వేసుకుందుకు ప్రయత్నాలు సలుపుతూంటారో అతడు చేస్తున్నవే చెప్పి, వాటిలోపాల్ని, దుష్ఫలితాల్ని ఏకరువు పెడితే, అతడు కొంతవరకూ తనలోని దోషాన్ని గుర్తించవచ్చు. ఏదైనా గత సంఘటనల్ని గాని, కథల్ని గాని అందుకు బాగా ఉపయోగించుకోవచ్చు.

పోతే, అతడు తనమీద ఫితూరీలు తన భర్తతో ఎక్కడ చెప్పుతాడో అని బాధపడి, పరిస్థితిని మరింత భయానకంగానూ, అధ్వాన్నంగానూ, చేసుకోవడం కన్నా, మాటల నేర్పుతో, చేష్టలతో, అటు బాహ్యంగానూ, ఇటు అంతర్గతంగానూ, అతనికి తన అయిష్టతను, విముఖత్వాన్ని, వ్యతిరేకతను తెలియబరచి, ధైర్యంగా తన భర్తకు అనుమానం కలుగడానికి ఆస్కారం ఏమాత్రం లేకుండా ఆమె ప్రవర్తించినప్పుడే, ఆమె ఈ క్లిష్ట పరిస్థితినుంచి గట్టెక్కగలదని తోస్తుంది.

—హెచ్. ప్రకాశం, అనంతపూర్.

## 2

ఆగస్టు నెల అభిసారిక "పాఠకుల ఉత్తరాలు" శీర్షికలో ఒక పాఠకురాలు వ్రాసిన ప్రశ్నావళి చదివేసరికి ఈ సమస్య చాలా క్లిష్టంగానే తోచింది. ఇటువంటి వ్యక్తిగత సమస్యలు చాలా కుటుంబాల్లో తరచువస్తూనే ఉంటాయి. ఇటువంటి సమయాల్లో మగువలు త్వరితగతిని కార్యాన్ని సాధించడానికి ప్రయత్నించకుండా సావధానంగా పరిస్థితిని ప్రశాంతంగా పరిశీలించి, సమస్యను పరిష్కరించుకోవాలి.

పాఠకురాలు వ్రాసిన ప్రకారం తన భర్త స్నేహితుడు తనతో ఏకాంతంగా సంభాషించడం- సద్భావంతో సంచరిస్తే ఈ విషయంలో ఏమీ తప్పులేదు. ఈ దంపతులు విజ్ఞానవంతులు కాబట్టి పురాతన ఆచారాల్ని విడనాడి నవీన యుగంలో జీవించే యువదంపతులు కాబట్టి ఒకరు మరొకరితో సోషల్ గా ఉండటంలో తప్పేమీలేదు. అందులోనూ పాఠకురాలు తనభర్త స్నేహితుణ్ని సోదరునిగా భావిస్తోంది కాబట్టి యిందులో ఈమె తప్పు యిసుమంతయినా లేదు.

ఇకపోతే ఈమె: స్నేహితుడి సంగతి: ఈయన పాఠకురాలి భర్తకు ప్రాణ

స్నేహితుడు. అవివాహితుడు, ఈ వయసులో సోషల్ గా ఉండే స్వభావం కలవాడు. కానీ ఈ సోషల్ అనే పదానికి హద్దు ఎంతవరకు ఉంది? తన స్నేహితుని సముఖంలోనే ఆమెతో సంభాషించడంలో సబబు ఉంది. కానీ కొన్ని కారణాంతరాలవల్ల ఎప్పుడో ఓసారి సద్భావంతో ఏకాంతంగా సంభాషించినా తప్పులేదు. కానీ తన స్నేహితుడు యింట్లోలేని సమయం చూసుకొని, ఈమెతో అస్తమానూ మాట్లాడ్డం- ఒక్క మాటలతోనే సరిపోయిందా, ఆమె వాంఛల్ని తనవైపు తిప్పుకోడానికి పలు విధాల ప్రయత్నించడం, ఆమె వాంఛల్ని ఉద్రేకపరుస్తూ తన్ను ఆకర్షించేటట్టు ప్రయత్నించడం, యివన్నీ చూస్తే ఈ వ్యక్తి ఈమెపట్ల దురభిమానంతో ప్రవర్తిస్తున్నాడనీ, ఈమె సౌశీల్యాన్ని భంగపరచడానికే సిద్ధమైతున్నాడనీ విశదమౌతోంది. ఇటువంటి మనః ప్రవృత్తిఉన్నవాడు తన కామోద్రేకానికి తట్టుకోలేక ఎంతటి సాహసకార్యానికైనా వెనుదీయక పోవచ్చు.

ఇటువంటి సమయాల్లో పాఠకురాలు అతి మెలకువతో ప్రవర్తించాలి. తనభర్త అమాయకుడు; తన స్నేహితుని మనసారా ప్రేమించేడు- నమ్మేడు- సోదరునిగా చూచుకుంటున్నాడు. అందుకనే గా పాఠకురాలు భయపడేది? ఈ పరిస్థితుల్లో ఈమె చేయవలసిన విధులు చాలా ఉన్నాయి. ముందుగా తనభర్త స్నేహితునితో తరచు మాట్లాడడం తగ్గించాలి. ఆ వ్యక్తివచ్చి మాట్లాడుతూ ఉన్నప్పుడు, ఆ సంభాషణలను పొడిగించకుండా సమాధానాలతో ఆ ప్రసంగాన్ని అంతటితో ఆపుచేయడానికి ప్రయత్నించాలి. తనభర్త లేని సమయంలో ఆ స్నేహితునితో మాట్లాడ్డానికి ఏవిధంగానూ సావకాశం లేనట్టు నటించాలి. అప్పుడు ఆ స్నేహితునికి ఒకవిధమైన విసుగు,చికాకు కలిగి, అతని మనస్తత్వంలో ఒకవిధమైన మార్పు వస్తుంది. తనమీద ఆమెకు అభీష్టత లేదనేవిషయం ఆ వ్యక్తికి విశదమౌతుంది. అప్పుడు ఆ వ్యక్తి యిటువంటి ప్రయత్నాన్ని తగ్గించి తన స్నేహితుడు లేని సమయంలో యింటికి రావడం తగ్గించవచ్చు.

తన భర్తతో ఈవిషయాన్ని చూచాయగా చెప్పాలి. "మీ స్నేహితుడు ఏమీ పనిపాటా లేకుండా ఎప్పుడూ మనింటదగ్గరే కూర్చుంటాడేమిటండీ?", అని ముక్తసరిగా చెబుతేచాలు. ఆవిధంగా కాకుండా అసలువిషయం అంతా ఉక్రోషంతో వెళ్లడిచేస్తే ఆ స్నేహితులిద్దరిమధ్య శత్రుత్వం ఏర్పడవచ్చు. లేక తనభర్త ఆ స్నేహితుని మాటల్నే నమ్మే పరిస్థితిలో ఉంటే తన్నే అనుమానించవచ్చు. తన్మూలంగా పరిస్థితి అంతా విషమపరిస్థితులకు దారితీయవచ్చు. అట్లాకాకుండా పై విధంగా ప్రవర్తిస్తే తనకు ఏవిధంగానూ ప్రమాదం ఉండదు. తనభర్త తన్ను అనుమానించడానికి వీలుండదు. ఆ స్నేహితులిద్దరి మధ్య విద్వేషాలు చెలరేగవు. తనభర్త స్నేహితుడు యిదివరకటి చెడుభావాల్ని వదలి, సన్మార్గంలో ప్రవర్తిస్తాడు. అప్పుడు పరిస్థితి అంతా ప్రశాంతంగా

ఉంటుంది. ఇది పాఠకురాలి ప్రజ్ఞ మీదే ఆధారపడి ఉంది.

—నాయుడు సీతాదేవి, కాకినాడ.

## 3

మీ భర్తకు ఇటువంటి మిత్రులున్న, వారికి తగిన శాస్త్రి చేయవలెను. మీరు మీ భర్తతో జరిగినది చెప్పి, సంభవించే ప్రమాదాన్ని నిర్లిప్తంగా, జాగర్తగా చెప్పి, దీన్ని రుజూ చేయగలనని హామీ ఇవ్వాలి.

మీ భర్త మీ మాటలను నమ్మకున్న ఋజూ చేసే బాధ్యత వహించాలి.

ఆ మిత్రుడు వొచ్చే సమయానికి మీ భర్తగారిని ఇంట్లో ఒకమూల ఉంచాలి. ఈ రకంగా ఇది తన స్నేహితుని గుణమును తెలుసుకొనుటకు మంచి అవకాశం కనుక, మీ ఆయన తప్పక ఒప్పుకుంటాడు. పిదప మీరు వచ్చిన వ్యక్తితో ఎంతో ప్రేమతో మాట్లాడి అతనిలోని కన్న రహస్యాన్ని కొస్తా మీ భర్త వినేట్లు బయట పెట్టించాలి. మీ భర్త తొందరపడి, ఉద్రేకి కాకుండా చూసుకోవాలి. లేకుంటే మరో రకం రసాభాస జరుగుతుంది.

చివరి ఘట్టంలో మీరు అతికోపముతో ఆ వచ్చిన వ్యక్తిని చీవాట్లు పెట్టవలెను. ఇకమీద అట్టువంటి పనులకు [illegible] ను [illegible] న్న ఎడల మర్యాద దక్కదని, మరోసారి ఇంటి వద్దకు గాని, మీ భర్త వద్దకు గాని రావద్దని చెప్పినట్లయిన "పాదరక్షా ప్రయోగము" తప్పదని చెప్పవలెను. ఇక మీ భర్త అతి-తో స్నేహము చేయరేదు. పోదరి సమస్యలంతా శాంతముగా సహించి ఇటు భర్తను కష్టపెట్టకుండా అటు అత్యాచారానికి దారితీయకుండా, మిత్రునకు బుద్ధి వచ్చేట్లు చేయగలరని తలంచుచున్నాను.

—బి. వి. నర్సింహా, సికింద్రాబాద్.

## 4

భర్తకు అనుమానము, మనఃక్లేశము లేకుండా యీ చిక్కును పరిష్కరించుకొనవచ్చు, కాని వారికి తెలియకుండా పరిష్కరించటము సాగక పోవచ్చు.

యిక మనము ప్రస్తుత పరిస్థితికి వద్దాము. భర్తకి తెలియకుండా విడమర్చటం ఎంతవరకు సాధ్యమో చూద్దాం. యీ విధంగా పత్రికలకు పంపించటము కూడ యిట్లాంటి గడ్డు సమస్యను విడమర్చటానికి ఒకగట్టి ప్రయత్నమనే చెప్పాలి. ఎందుకంటే వివిధ అభిప్రాయములుగల పాఠకుల సలహాలను పొందవచ్చు. ఆ స్నేహితుడు ఈ పత్రిక, అంటే ప్రశ్న ప్రచురించిన సంచిక చూడటం తటస్థించేటట్లయితే తను యింకా ప్రయత్నములను విరమించుకో పోయినట్లయితే నలుగురిలో నగుబాటు అవుతుందనే భావనతో తన ప్రయత్నము మానుకోవచ్చు.

ప్రస్తుతము ఈ సమస్యను పంపించిన వ్యక్తి లాగు ఏమి ఎరగనట్టు ఉండటము, ఆ స్నేహితుడు వచ్చేటప్పటికి ఏ భారత భాగవతాది పురాణమో, ఏ పత్రికలో కథల పుస్తకమో చదువుతూ, అతను ప్రణయగాథలను వినిపిస్తుంటే తను పురాణములోని స్త్రీలు, వారి ఆదర్శ చరిత్రలు,

వారనుసరించిన సతీ ధర్మాల్ని చెప్తూతూ ఉండటం: వారిని సోదరునిగా సంబోధిస్తూ తను అతనిని సోదరుడుగా చూస్తున్నానని, అతనుకూడ తనను సోదరిగా చూడాలని లేకపోతే చేటు కలుగవచ్చునని చెప్పాలి.

పైవిధంగా చెప్పలేకపోతే భర్తకు తెలియకుండా సమస్యను విడమర్చలేము. అయితే మనకు చేతనయినంత వరకు వారి మనస్సునకు కష్టముకలిగించకుండా చెప్ప ప్రయత్నించాలి. సామాన్యంగా భార్య పుస్తకము చదువుతూ ఏమైనా అనుమానం వస్తే భర్తనే అడుగుతుంది. అట్లాగే యిట్లాంటి ప్రశ్నవున్న పుస్తకములోని ప్రశ్నను చూపించి అట్లాంటి స్థితిలో వున్న స్త్రీ ఏమి చేయటం మంచిదో వారినే అడిగి, సమాధానము చెప్పినతరువాత నేను అదేస్థితిలో ఉన్నానని అసలు తన కోసరమే అని చెప్పితే సరి!

తరువాత ఏమవుతుందనేది మనకు అక్కరలేదు ఆ భర్తే చూసుకుంటారు.

—కె. వెంకటేశ్వర రావు, గుంటూరు.

## 5

పల్లెంటిలో ముసలమ్మ ఉన్నది కాబట్టి గుడ్డిలో మెల్ల- ఈ ముసలమ్మ ఆస్నేహితునకు గట్టి ప్రతిబంధకం అనడంలో సందేహం లేదు-

ఆవిడ అసలువిషయం భర్తతో చెప్పితే భర్తనమ్మితే గొడవేలేదు. నమ్మకపోయాడా కథ అడ్డం తిరుగుతుంది. ఇటువంటిపరిస్థితుల్లో ఆయువతి చాలా జాగ్రత్తగా ప్రవర్తించాల్సి ఉంటుంది.

1. ముసలమ్మను వంటింట్లో కాకుండా తనకు సమీపంలో, అనగా ఆ యువతి, ఆ స్నేహితుడు మాట్లాడే స్థలానికి దగ్గరగా పండుకోమనడం (ముసలమ్మకు అనుమానం కలుగకుండా) దీనివల్ల ఆ మిత్రుని ఆటలు బంద్ అవడానికి వీలుంది.

2. ఈ విషయం భర్తతో చెప్పి రహశ్యంగా ఉండి స్నేహితుని ప్రవర్తన గమనించమనడం-లేదా-

3. ఆ స్నేహితునిలో పరివర్తన వచ్చేటట్లు చెయ్యడం - వీటన్నింటికంటే మంచిమార్గం.

4. ఈవిషయమంతా ముసలమ్మతో చెప్పి (స్త్రీ సహజ చాకచక్యం అంతా ఉపయోగించి) ఆ ముసలమ్మతో భర్తకు చెప్పించిన తరువాత, భర్త తప్పకుండా ఆవిడను అడుగుతాడు. అప్పుడు, ఈవిషయం అంతా భర్తతో చెపితే- ఇక గొడవే ఉండదు.

—కె. పార్వతీశం, మద్రాసు, 2.

## 6

అర్ధాంగలో ఫుగా నే పంస్వరం అర్థం చేసుకొని, హృదయ స్ఫూర్తిగా ప్రేమించుకొని, సంస్కారభావాలు, స్వతంత్ర అభిప్రాయాలు, అధునిక యుగంలోని సామాజిక సాంప్రదాయాల్ని ఆరాధిస్తున్న దంపతుల మధ్య, ఈ విధంగా భార్య చిత్తశుద్ధితో, యథార్థంగా తన మనోవేదనను భర్తకు తెలియచేస్తూనే

జంకటం ఆశ్చర్యం వేస్తోంది! అనవసరపు సిగ్గుల్ని ప్రదర్శించక జీవితాన్ని అనుభవించే కళను నేర్చుకున్న ఈ యువతి తనభర్తకు ప్రాణస్నేహితుడై, స్వతంత్రభావాలున్న ఒక యువకునివల్ల బాధను భరింపవలసి రావటం దురదృష్టమే!

అయితే, ఇంతవరకు పెళ్ళిగాక, కులాసాగా కాలం గడపటానికి అలవడి ఈ వయస్సులో బాధ్యతలు అతనికి తెలియకుండటంలో ఈ వనితకు చోద్యం కల్గటంలేదు! కాబట్టి, ఆయువకుని ప్రవర్తనకు ఒకవిధమైన జస్టిఫికేషన్, ఎక్స్‌క్యూజ్, వున్నాయా అనిపిస్తోంది! తానంతగా అర్థంచేసుకొని, అంత శీఘ్రకాలంలోనే భర్తయొక్క అనురాగాన్నీ ప్రేమనూ సంపాదించిన యువతి, తనలాగే, సంస్కారభావాలు, ఆధునిక సామాజిక భావాలు కలిగివున్న తన భర్తకు అరమరికలు లేక, ఉన్నదున్నట్లు తెలుపటానికి భయపడట మెందుకు? ప్రాణస్నేహితుని భార్యనే చెరచటానికి సంసిద్ధమైన కామోద్రేకిపై, తన భర్తకు విరోధభావం కలిగి, వారిమైత్రి చెడుతుందనే వుద్దేశంతో, సత్యాన్ని కప్పిపుచ్చి భర్తను వంచించి, తాను బాధపడి ఆకామోద్రేకికి మరింత లీనియన్స్ ఇవ్వటమెందుకు? భర్త తను బాగా అర్థంచేసుకొని, ప్రేమించుకొని సంస్కారభావాలు, ఆధునిక సామాజిక భావాలు కలిగివున్న ఈ దంపతులు ప్రతి విషయాన్నీ ఉన్నది ఉన్నట్లుగా చర్చించటం వారిదాంపత్యానికి శ్రేయస్కరం. ప్రాణస్నేహితుని భార్యనే చెరచటానికి పూనుకున్న ఆ ఘనునితో ఆమె భర్త స్నేహం చెడితే మాత్రం తాను విచారించట మెందుకు?

పోతే, భర్త వృత్తి అనుమానాల మనిషైతే, తాను నిజాన్ని కప్పిపుచ్చి, చాకచక్యంగా వుండటమే ఈమెకు క్షేమం. ఇంట్లో ముసలి అత్తగారు వుంది గాబట్టి, తాను ఒంటరిగా వుండక అత్తగారివద్ద వుండటంవల్ల, ఈస్నేహితుని సందర్భాలు తగ్గటానికి అవకాశంవుంది. పితూరీలకు చెవియొగ్గే స్వభావం తన భర్తకు వుందని తోచినప్పుడు, ఆస్నేహితుడు తన్నుగురించి చాడీలు చెప్పకముందే, తనే ఆ మిత్రద్రోహిపై ఘాటుగా ఆరోపణల్ని భర్తకు చెప్పటం అవసరం. అవిధంగా ఆ స్నేహితునికి ఉద్వాసన చెప్పవచ్చును. అతను ఎంత ప్రాణస్నేహితుడైనా, తాను ప్రాణప్రియురాలు కాబట్టి, తనభర్తకు తనమాటపైనే నమ్మకం వుంటుంది. తను అత్తగారి సాన్నిధ్యంలో ఎక్కువకాలం (తన భర్తలేని సమయంలో) గడపటంవల్ల, తనకు అత్తగారి సౌఖ్యబలం వుంటుంది. ఆమెకు దూరంగా ఒంటరిగా వుండటం అన్నివిధాలా ప్రమాదకరమే!

—ఎస్. హెచ్. ఎస్. ఆర్. శర్మ,
మద్రాసు-4.

## 7

అసలు భార్యాభర్త లిద్దరూ కుశలుగా ఒకరొకరు బాగా అర్థంచేసుకున్నప్పుడు ఒకరొకరి కెంతెంతగానో ప్రేమించుకున్నప్పుడే విధమైన రహస్యా రాకూడదనే నా అభిప్రాయం. పైగా

గా భార్యాభర్త లిద్దరూ చదువు, సంస్కారాలు, స్వతంత్రభావాలు. ఆధునిక యుగంలోని సామాజిక సాంప్రదాయాల్ని ఆరాధించే వాళ్ళయినప్పటికీ ఏవిధమైన భయమూ పొందవలసిన అవసరమే కనపడదు. భర్తయొక్క స్నేహితుడు కూడా చదువు స్వతంత్రభావాలున్న వాడే. కాదంటే పెళ్ళికాలేదు. కనుక కులాసాగా కాలం గడపటాని కలవాట్లు పడ్డాడు.

ఈ సోదరి ఆర్నెల్ల దాంపత్య జీవితంలోనూ భర్త స్నేహితుని సోదరుని వలె చూస్తూవచ్చిన సంగతి స్నేహితుడుమాత్రం కనిపెట్టలేనివాడంటారా? నాల్గునెలలవరకూ అతనుకూడా ఈ సోదరిని సోదరివలె చూచేవాడంటారా కాదా? ఎటొచ్చీ అతని ప్రవర్తన రెండునెలలనుంచీ అనుమాన ప్రవర్తన క్రింద మారింది. అతను (స్నేహితుడు) రెండునెలలనుంచే భర్తలేని సమయం చూచి బాతాఖానీ వెయ్యటం మొదలు పెట్టాడా, లేక గత నాల్గునెలల్లోకూడా ఒంటరి సమయంలోవచ్చి బాతాఖానీ వెయ్యటం లాంటివి జరిగించేవాడా? మనసోదరి వ్రాసిన దాన్నిబట్టి అంతకు ముందెప్పుడూ అలా జరిగినట్లు కనపడదు. అంటే స్నేహితు లిద్దరూ ఈ సోదరి కలిసే కులాసాగా, సరదాగా కబుర్లతో కాలక్షేపం చేసేవారన్న మాట. ఎంతచదువు ఎంత స్వతంత్రభావాలు, ఎన్ని సంస్కారాలు ఎంత ఆధునిక సామాజిక సాంప్రదాయాల్ని పాటించేభర్త అయినా స్వవిషయంలో అనుమాన పెనుభూత మావేశించక బాధపడటం కూడా కద్దు.

అందుచే గత నాల్గునెలల్లో జరిగిన సరదా కాలక్షేపాలను సాకుగా తీసుకొని తనభర్తే తన నాతియొక్క నీతిని నాశం చేయమని నచ్చచెప్పి నడుపుతున్నాడేమో యీ తతంగమంతా? లేకపోతే ఆ స్నేహితుడే అనుమానపడి తన స్నేహితుని భార్య నీతితప్పిన యితర స్త్రీలవలె కాకుండా వుండడానికి, యితర ప్రేమికులయొక్క కలాపాలు, లేచిపోవడాలు చెపితే వాటిల్లోని నష్ట కష్టములు తెలుసుకొని, అలా ప్రవర్తించకుండా వుంటుందేమోనని వుద్దేశ్యముతో చెపుతూ, ఎంత చెప్పినప్పటికీ, ఎన్నిరోజులు చెప్పినప్పటికీ, యీమె అర్థంకానట్లు తను పట్టించుకోనట్లు వుండేటప్పుడు, యీ మాటలు యీమెబుర్రకెక్కటము లేదేమో అనే సందేహముతో చాలాకాలము చెప్పుకొస్తున్నాడేమో? అదీ కాకపోతే, అతను తన విధానాల్ని డొంకతిరుగుడు పద్ధతుల్లో ఆమె వాంఛల్ని తనవైపుకు తిప్పుకోవాలని చేస్తున్న వ్యర్థ ప్రయత్నాల్ని మన సోదరి అర్థంకానట్లు నటిస్తూ ఏలాంటి అవకాశము యివ్వకుండా వున్నప్పుడు తన రెండునెలల వ్యర్థ ప్రయత్నంతో విసిగి వేసారి, తన వ్యర్థ ప్రయత్నం వృథా అని తెలిసికొని వూరుకుండేవాడు. ఒకవేళ అలా కాక మార్పులేని మొండి పట్టుదలతో దీని అంతు ఏదో తేల్చుకుందామనేవాడైతే, వానికి మనమేవిధముగా బుద్ధిచెప్పినచో

టికీ మన తప్పిదమేమీ వుండబోదని నా నిశ్చయం.

భర్తకెంత ప్రాణస్నేహితుడైనప్పటికీ తనసాంసారిక సుఖములో భాగము లేనివానియందు సహనము కోల్పోవుట సహజం. దాంపత్య ప్రేమకన్న ప్రాణస్నేహం మెక్కువది కాదు. కాబట్టి, మన సోదరి తన భర్తకు కష్టముకలుగకుండ సాంసారిక సుఖములో నున్నప్పుడు తన స్నేహితునియొక్క దుర్బుద్ధిని చెవిని వేసి, అది ఋజువుచేయుటకు మరునాడు ఆఫీసుకు సెలవుపెట్టించి, ఆడొంక తిరుగుడు సంభాషణ భర్త చెవులకు సోకేటట్లు చేస్తే మన తప్పిదమేమీవుండదు, లేదా ఆ మాటలు యింట్లోనే వుండే అత్తగారిచేత వినిపించే ప్రయత్నంచేసి ఆమె చేతే వానిని మందలింపచేయవచ్చు. ఇంకొక రకంగా వాడు వచ్చేవేళకి అత్తగారు మెలకువతో వుండేటట్లుచేసి ఏ పురాణ కాలక్షేపమో సాగిస్తూవుంటే మాటలాడుటకు వీలులేక వాడి పురాణం కట్టుబడుతుంది. యింకా మొండితనంగా వాడికి బుద్ధిచెప్పాలంటే వాడు వచ్చేవేళకు తలుపులు బందుచేసి తీయకుండుటయే. చదువుకున్నది, సంస్కారాలు తెలిసినది కావున వాడిపురాణానికి ప్రతి పురాణం మంచి మాటలతో పతివ్రతా మహిమలు బోధిస్తూ సోదరా అని పిలుస్తూ సాగిస్తే వాడినోరు కట్టడుతుంది. యింకా స్పష్టంగా చెప్పాలంటే "నేను నిన్ను సోదరునిగా భావిస్తున్నాను నీవు నన్ను మరొకలా భావించకు" అంటే వాడిభావం కట్టడుతుంది. యీలా చెయ్యటంలో వాడు తనభర్తతో పితూరీలుచెప్పితనకు కష్టనష్టాలు కలిగిస్తాడనే భయమక్కరలేదు. చదువు, సంస్కారాలు, స్వతంత్రభావాలు అధునిక సామాజిక సాంప్రదాయాల్ని పాటించే తన భర్త తనకంటితో చూడనిదే, చెవులతో విననిదే తనను ఏమియూ అనజాలడు. మనస్సు నొప్పించుకోడు. ఏది ఎలా అయినప్పటికీ అంతటి దుర్మార్గుడైన స్నేహితుని తన భర్త యీ విషయములో కానప్పటికీ యింకొక విషయములోనైనా వాని దుర్బుద్ధి గ్రహించి వానిని వదులుకొనకమానడు. అలాంటి మూర్ఖస్నేహితుని మాటలు నమ్మి తన భర్త తనను బాధిస్తాడేమో అనే అనుమానము తనను తను నమ్మలేక పోవటమే అవుతుంది. తనస్నేహితుని పితూరీలు నమ్మి యీ సోదరియందు భర్త కష్టము పెట్టుకొని బాధించినా కొంతకాలమా బాధలు సహిస్తే నిజము నిలకడమీద తెలుసుకొని ముందుముందు యీ సోదరిని ఎంతెంతగానో మరెంతగానో గౌరవించి సుఖింప చేస్తాడు.

—క. రాఘవలక్ష్మి నరసమ్మ,
పాలకొల్లు.

## 8

ఆమె భర్తవొచ్చు సమయమునకు అభిసారికలో యిదే శీర్షికను చూస్తూ వుండాలి. వారు రాగానే పుస్తకం బోర్లా టేబిల్‌పైబెట్టి మంచినీరు తెచ్చునెపమున యింటిలోనికి పోవలెను. అప్పుడు భర్త ఆ పుస్తకంతీసి, ఆ శీర్షిక చూస్తాడు. చదువుతాడు. ఇంతలో ఆమె మంచినీరు తెచ్చియిచ్చి చల్లగా

ఆ సమస్యా పరిష్కారమునకు వారి సలహా ఏమిటో అడిగి తెలిసికొనవలయును. ఆ తరువాత ఆ సలహా ప్రకారమే తన సమస్యను పరిష్కరించుకొనవలయును.

—ఎ. వి. సుబ్బారావు, అంగలకుదురు.

## 9

ఇందులో ముఖ్యంగా రెండు సమస్యలున్నాయి. మొదటిది మిత్రుత్వాన్ని నిలబెట్టుకోవడము. రెండవది మిత్రుని దురుద్దేశాన్ని మార్చడము. ఇందులో మొదటి సూత్రము పూర్తిగా రెండవదానిపైనే ఆధారపడి ఉన్నది. అంటే మిత్రుని దురుద్దేశము మారితేనే మిత్రుత్వము సరిగా వుంటుంది.

ఇక ఆ సన్నిహిత మిత్రుని కిలాటి దుర్వ్యామోహమెలా కలిగిందా? అని మనమాలోచిస్తే, తన భర్తకెంత దగ్గిరి స్నేహితుడైనా తన ఎడలమాత్రము పరాయివాడే. అందుకుతోడు అవివాహితుడు. ఇక సంసారబాధ్యతలు పైనబడి నైతికంగా అతనిలో ఉత్తమ ప్రవర్తనరావాలి, అంటే త్వరలో అతని నొక గృహస్తుగా చేయాలి.

ప్రస్తుత విషమపరిస్థితిలో ఆమెయే ఈ రెండు బాధ్యతలు వహించవలసి వుంటుంది. ఇందులో కొన్ని చిక్కులు లేకపోలేదు. అయినా తన భర్తకు ఆప్త మిత్రుడు, వారిరువురిలో సోదరభావము ఉంది.

ఒకవేళ తన భర్తకే ఒక సోదరుడుండి అతడుకూడ ఇలాటి దురద్దేశాలు కలవాడే అయితే అప్పుడామె ఏమి చేసేది? ఈ రెండు బాధ్యతలు నెత్తిన వేసుకోక పోయెడిదా? అట్లాదిరిగానే ఇప్పుడుకూడ భర్తను పురికొల్పి తన పుట్టింటివారి కుటుంబమునుండియో, అత్తింటివారి బంధువర్గము నుండియో సమాన యోగ్యతలుకల ఒక అమ్మాయినిచూసి ఆ మిత్రునికి పెండ్లిచేయాలి.

ఒకవేళ ఈ సన్నిహిత బంధుత్వానికి ఏమైనా మతాచారాలు జాతి సాంప్రదాయాలు అడ్డొచ్చే టట్టుంటే కనీసము అతని ఆత్మీయులనైనా ప్రోత్సహించి వారి కులగోత్రాలకు తగిన అమ్మాయినే చూసి వీలయినంతవరకు అరికంగానో, వాగ్రూపముతోనో సహాయ సానుభూతులుచూపి మొత్తముమీద ఒక ఇంటివాడిని జేయాలి. అలాఅయితేనే అతను ఈ ఇంట్లో కానున్నా మరోచోటనైనా ముందుముందు ఇలాటి దుర్వ్యామోహములోబడి అవినీతిపరుడై పోకుండా రక్షించబడుతాడు. అప్పుడే ఆ కుటుంబముపై ముఖ్యముగా ఆ యువతిపై అతనికో సదభిమానము స్థిర పడిపోతుంది.

తన భర్త మనశ్శాంతికి భంగము రానివ్వకుండుటకుగాను ఆయన ప్రాణ తుల్యుడైన మిత్రునికి ఆ మాత్రము శ్రేయస్సుగోరుట, బాధ్యత వహించుట ఆమె విద్యుక్త ధర్మమే!

దీనితో ఆమె దాంపత్య జీవితానికి కూడ ఒడుదుడుకు రాదు. పైగా క్రొత్తగా కాపురాలకు వచ్చిన యువతులలో "ఆదర్శ గృహిణి"గా ఆమె వన్నె కెక్కుతుంది......

—భగ్వాన్ రెడ్డి, పల్నాయపల్లి.

## 10

ఈ పాఠకురాలు భార్యాభర్తలు సంస్కారము కలిగినవారే కావచ్చు. కాని ఒంటరిగా ఉన్న సమయంలో ఒక స్త్రీని పరపురుషుడు తరచు కలుసుకుంటూవున్న అపనిందలు వేసేవారు సంఘములోనే ఉన్నారు. అది అందరికే తెలిసిన విషయమే. సర్వసామాన్యమైన విషయము గనుక ఇది మన పాఠకురాలి భర్తకు కూడ తెలియని విషయంకాదు. యీ సోదరి భర్తగారికి "యేమండీ మీ స్నేహితుడు చాలా మంచివాడే కావచ్చు. మీకు ప్రియమిత్రుడు కావచ్చు. మీరు ఇంట్లోలేని సమయంలో తరచు వస్తూవుంటే మీకు ఏమి అభ్యంతరము లేకపోవచ్చు. కాని మనచుట్టూవున్న సంఘము సహించలేదు. నీలాపనిందలు వేస్తుంది. మనచుట్టూవున్న సంఘము మన స్థాయికి వచ్చేవరకు సంఘ పరిస్థితులను గమనించి మనము నడవవలె. యేమిలేని దాని విషయములో మనమీద నిందలు మోపేవారికి మనము అవకాశమివ్వడము తెలివితక్కువ. కాబట్టి మీరులేని సమయంలో మీ స్నేహితుని మన ఇంటికి రాకుండ చేయండి" అని కోరవచ్చు.

తను అలాకోరినా భర్త బాధపడుతాడేమో అని యీ సోదరికి అనుమానమయితే ముసలి అత్తగారికి యీ విషయం చెప్పవచ్చు. "మీ అబ్బాయిగారి స్నేహితుడు వారులేని సమయంలో తరచు వస్తున్నాడు. వారికేమో ముఖ్య స్నేహితుడు. కాని సంఘము యేదో ఒకనింద మనమీద మోపవచ్చు. వారికి నేను స్వయముగ ఈ విషయము తెలియజేయుట అంతబాగులేదు. కాబట్టి మీరు 'నీ స్నేహితుడు నీవు లేనప్పుడు మన ఇంటికి తరచు వస్తున్నాడు. అతడు చాల మంచివాడే కావచ్చు. సంఘము సహించదుగదా! ఏదో ఒకనింద మోపుతుంది. ఈ విషయం నీతో ఏవిధముగ చెప్పుట అని నీభార్య నేను ఆలోచిస్తున్నాము. గనుక నీవు లేనప్పుడు రాకుండ చేయవలెను' అని కుమారునికి చెప్పమని చెప్పి అత్తగారిద్వారానే భర్తగారు లేని సమయములో అతను ఇంటికి రాకుండ చేసికొనవచ్చును.

అలా అత్తకోడళ్లు ఇద్దరూ ఆలోచించి చెప్పినట్లు చెప్పిన అత్త కోడలిని అనుమానించి చెప్పుచున్నదేమో అనే అనుమానమునకు కూడా ఆస్కారము లేకుండ పోతుంది. అత్తగారికి చెప్పినచో ఆమెగారు అనుమానించెదరని ఈ సోదరి భయపడ నవసరములేదు. తన కోడలి సంసారము నిందలపాలుకాకుండా మంచిమాట చెబితే, ఆ వయసులో లేనిపోని అనుమానములకు పోయి చక్కగా నడచుచున్న తన కుమారుని అనుకూల దాంపత్యమును నాశనము చేస్తుంది అనుకొనుటకు ఆస్కారములేదు.

ఈ పద్ధతులలో ఏదో ఒక పద్ధతి ననుసరించి ఈ సమస్యను పరిష్కరించుకొని యేలాంటి నిందలు, కష్టాలు లేకుండా ఆనందంగా, అన్యోన్యంగా వారి దాంపత్యము సాగించుకోవచ్చు.

—కె. అనసూయమ్మ, ఉంగుటూరు.

## 11

సంపాదకు లన్నట్లుగా ఈ లాంటి పరిస్థితుల నెదుర్కోవలసిన పరిస్థితి చాలమంది యువతుల కేర్పడటంకద్దు. నవనాగరికతా ప్రపంచం అని పిలువ బడుతూన్న ఈ ప్రపంచంలో నవభావాలు, విశాలహృదయం కలిగివుండటంకూడా తప్పేనా? అని ఈలాంటి సంఘటనల నెదుర్కోవలసివచ్చినపుడు బాధపడటంకూడా కద్దు. అంతమాత్రం చేత అధైర్యపడి హృదయ వైశాల్యాన్ని సంకుచిత పరచుకో నవసరంలేదు.

మీ భర్తకు యీ విషయం తెలియకుండా, ఏరకమైన గందరగోళం లేకుండా మీ సంసారాన్ని చక్క పెట్టుకునేందుకు కాస్త ఓర్పుతోను, ధైర్యంతోను ఈ క్రిందిమార్గా న్ననుసరించి చూడండి.

యథాగతంగా మీ భర్త స్నేహితుడు మీ ఇంటికి వస్తూపోతూ వున్నపుడు మీరు వానిని చిరునవ్వుతో ఆహ్వానిస్తూ వుండడం సాగనంపుతూ యుండడం చేయాలి; అసలా యువకుడు మిమ్ముల నాకర్షించేందుకు ప్రయత్నం చేయడంలో కొంతవరకు మీ ప్రవర్తనకూడ కారణమేమో అనిపిస్తుంది. మీ రతిథి నవమానించకూడదనే దృష్టిలో ఉపేక్షించడమే ముందుముందు లోబడగల రనే ఆశ కలిగిస్తోందా యువకునిలో. కాని, తనంత తాను బయల్పడి తన కోర్కను తెలియచేయుటకు తగినంత ధైర్యమూ, అవకాశమూ లేదు. ఇటుపై వాడితో ఇకముందు ప్రణయవార్తలు చెప్పవద్దని మీరు ఉత్సాహంగా వింటు నట్లు నటించుతూ, దానిపై తమాషా లంతో ప్రశ్నలు వేయాలి. మొత్తంమీద ఇలాంటి ప్రవర్తనద్వారా మీ కాలిని రెచ్చగొట్టి ఉద్రిక్తుని చేసినట్లయితే వాడు తన కోర్కను తెలియజేయటం కాని, బలవంతం చేయుటం కాని తప్పక చేస్తాడు. అప్పుడు మీరు నిర్మొహమాటంగా మీ అనంగీకారమును తెలియజేసి బాగా చీవాట్లు పెట్టండి. అపుడు తన ప్రయత్నం విరమించుకొని మిమ్ముల క్షమాపణ వేడుకుంటాడు. దీనికి సరియైన పరిష్కార మార్గంగా ఇదే నాకుతోస్తోంది.

—ఆర్. వి. సోమయాజులు,

కాకినాడ.

## 12

ఆమెగారు తనభర్తగారి స్నేహితుని సోదరునివలె భావిస్తూ వచ్చానని వ్రాసినదిగదా? వూరికే భావించుకుంటే లాభం లేదు. నటించాలి! అతనికి స్పష్టంగా తెలియాలి! అందుకే ఆయనగారు కనిపించినప్పుడు, పిలిచినప్పుడు 'ఏమిటన్నయ్యా' అంటే చాలు.

ఎప్పుడైతే తనను 'అన్నయ్యా' అని పిలిచిందో; అప్పుడే అతనికి నవసాదులు కృంగిపోతై. వూళ్లో కారిగాడవలు, లేనిపోనిపాటలు గురించి గంటల తరబడి మాట్లాడుతా రన్నదిగదా! ఎందుకు? మొదటనే (అమాటలు తెచ్చినపుడే) "పోనీ! అన్నయ్యా! ఏవో ... గాడిదలు గడ్డితిన్నవని నాతో చెప్పకండి! అలాంటిమాటలు నాకసహ్యం!" అని ... అయిష్టత ... రంచే ... నలుపున ...

తన విషపు ప్రయత్నాలు బూడిదలో పోసిన పన్నీరని తప్పక గ్రహించగలుగుతాడు. నాటినుండి వారతని ముఖము లోను, మాటల ధోరణిలో మార్పులేమైనా కలుగుచున్నవేమోనని జాగ్రత్తగా పరిశీలించాలి. అందులోనే వున్నదామె చాకచక్యమంతా!

కొంపదీసి చనువెక్కువిచ్చేరు సుమా! పరిస్థితులన్నీ విషమించవచ్చు. కాని ధైర్యంగా ఓర్పుతో, మిక్కిలి చాకచక్యంగా అతనిలోని మార్పుల్ని గమనించాలి. ఏమాత్రమూ అతనిబుద్ధి సన్మార్గములోకి మరలింది అంటే, దాని నామె బాగా వృద్ధి చెయ్యాలి.

అలాగైతే గొప్ప సమస్యని సునాయాసంగా జయించిన వారవుతారు. మిత్రులకెట్టి మనస్పర్థలూ కలుగనేరవు. ఆమె భర్తగారి మనస్సు బాధపడదు. భార్యా, భర్తల మధ్య అన్యోన్యము తగ్గదు. సంసారం సుఖమయంగా గడిచిపోతుంది.

అబలలు తలుచుకుంటే చేయలేని పనంటూ లేదు. సోదర వాత్సల్యమును కనబరుస్తూ అతని మనస్సును మంచి మార్గంలోనికి తిప్పాలి. కొద్దిగా కృషి చేస్తే యీ కార్యము తప్పక సాధించగలుగుతారు. సాధిస్తారుకూడా! యింత మాత్రానికే అధైర్యపడ నవసరము లేదు.

ఇంకో విషయం. ఆ స్నేహితునితో యీ విషయాన్ని చదివించారంటే మూడు వంతులు యీ పత్రికే సహాయపడుతుంది.

తన కథనే చదివేసరికి తాను చేసిన నేరం బైటపడిందనీ, ఎలాగైనా తానే నేరాన్నీ చేయలేదని రుజూ చేసుకుంటేందుకు ప్రయత్నిస్తాడు; అంటే మీపట్ల సద్భావంతో ఉండక తప్పదు.

—ఐ. లక్ష్మణరావు, తుని.

## 13

అలజడిలో అంతా కమ్యగోచరం లాగున్నా, ఆలోచిస్తే అంతేనా! అనిపిస్తుంది. భర్త స్నేహితునినుండి స్నేహపూర్వకంగానే ప్రమాదంనుండి దాటిన సంఘటనలు చాలా ఉన్నాయి. సాధారణంగా దంపతులు స్వల్పకారణాలకు కలహించటం, స్త్రీ దాంపత్య జీవితానికి అయిష్టత చూపటం, భార్యపై భర్తకు అనుమానము రావటంమూలంగా అనేక జీవితాలు భగ్నమవటం మనకు తెలిసినదే.

ఇప్పుడు మన సమస్యలో స్త్రీ స్థానం వహిస్తే, కేస్తం ధోరణి జాస్తి అయి, స్థానం అర్ధాంగీకారమే సనుకోవటం, పరిస్థితులు గమనించి భార్యకూడా దానికి అనుకూలంగా ఉండకే అభిప్రాయం భర్తకు కలుగకుండా జాగ్రత్తపడాలి. ఒకే యింటిలో ఉంటున్న స్త్రీ దృష్టిపడ్డ పురుషుడుకూడా కొంచెం యిలాగే బాధపడతాడు.

ఎలాగైనా ఆ వ్యక్తికి విరక్తి, సిగ్గు గల్గేటట్లు చేయుటమే ప్రథమ కర్తవ్యం. ఈ సమయంలో పిల్లలుంటే మంచి పాత్ర వహించేవారు. అసలు ఈ సమస్యే వచ్చేది కాదు.

1. అతనిని 'అన్న' లాంటి వరుసతో పిలువటంచే అతను మనస్సు

మార్పుకోవచ్చు. లేక 2. ప్రతిరోజూ అతనువచ్చే సమయంలో ఏదో పని కల్పించుకుని, అతనిని చూడనట్టు, నిరసనగా ఒక్కవారం ప్రవర్తిస్తే అతను సిగ్గుకొంది ప్రవర్తన తప్పక మార్చుకుంటాడు. 3. అన్యాపదేశంగా (Indirectly) భర్త ఎదురుగా మందలించటం "ఈయన పనిపాటలు లేక కాలుకాలిన పిల్లిలా మతిచెడి పాడవుతున్నారు పాపం!" అంటే, అసలు సంగతి అర్థమైపోతుంది స్నేహంమీద అలాగన్నా తప్పులేదు "ఉద్యోగం దొరకలేదా, నాయనా అలాగున్నావే! అని ముసలమ్మ అన్నా పనిజరుగుతుంది. అప్పుడు అంతగా రావటం అధోరణి తగ్గిస్తాడు. కాని ఈపరిస్థితిలో మానం వహిస్తే గోళ్ళతో పోయేదానిని గొడ్డలిదాకా పోనీయటం అవుతుంది. అసలు ఈసమస్య "మన అభిసారిక"లో ప్రచురించిన నాటినుండి అతనుపూర్తిగా మారిపోయేఉంటాడు. ఆమె కొంతకాలం పుట్టింటికి వెడితే మంచిదనుకున్నా. అసమంజసంగాఉంటుంది. అతనిలోమార్పు రావటం, దానికి సమాధానం చెప్పవలసి వస్తే అతనిమీదనే ఉంటుంది బాధ్యత. అయినా కొన్ని సంఘటనలువివరిస్తా:

పద్యాలు వ్రాయగల్గిన ఒకతను '... వాలుమ నాదు కౌగిటన్" అని పద్యం వ్రాసి అది ఆమె పుస్తకాల్లోకి పోయేటట్లు చేసేడు. ఆమెసంగతి కనిపెట్టి దానికి వ్యతిరేక పద్యం సంపాదించి అతను చేసినపనే చేసింది ఆ యువతి. అదిచూచిన అతను తలెత్తుకోలేక పోయేడు, బయపడ్డాడు కూడాను. ఆమె నిర్భయంగా వుంది. కనుక ఆదేమాదిరిగా మరొకామెకు (పొరుగింటి అమ్మాయికి) 'రత్నత్రయం' అందేటట్లు చేసేడు. ఆమె ఆ సంగతి తలిదండ్రుల ఎదుట పెట్టగా వారు రహస్యంగా పెద్ద గొడవ చేసేరు. చివరికి అతను అటువంటి వాడు కాదన్నారు. ఆమెను మాత్రం 'తుంటరి' అని ఏదేదో అనుకున్నారు, పెద్దమనుష్యులు!

ఈ ఊళ్లో కంటితోను, నోటితోను కూడా మాట్లాడుకునేటంతటి స్నేహితులుండేవారు. మేడమీదనుంచి రమ్మని చెయ్యాడిస్తే నవ్వేదికూడాను. ఒక రోజున ప్రకృతితాపానికి ఆగలేక నా కౌగిట చేరు స్వర్గసుఖాన్ని అనుభవించుకుందాము'అనేభావనతో ఆమెనుఅడిగేడు. (నోటితోమాత్రంకాదు) పైకిరమ్మన్నాడు,కరనేత్రాలతో.అప్పుడు ఆఅబల చెప్పుచూపి ఆడించింది. కొనిమరునాటి ఉదయానికిముఖంచెల్లక మన 'సలలుడు' యిల్లుఖాళీచేసి వెళ్ళిపోయేడు.

ఇటువంటి పరిచితుడే 'ప్రేమ, దాంపత్యం, సెక్సు' అను గురించి ఒక యువతి దగ్గర 'ఏకరవు' ప్రారంభించేవాడు. ఆమె మాత్రం వినటానికి కష్టపడేది. చివరికి 'వాళ్ళకి బుద్ధిలేకపోతే, చెప్పేవారికుండవద్దా? వినేవారి కుండవద్దా?" అంది సీరియస్ గా. అదిమొదలు అటువంటిధోరణికి పోలేదతను. మనిషి లేక మాట అన్నారు. కామాంధుల్ని కాస్త కఠినంగా చూడటమే మంచిది.

సి. వి. ఎస్. నారాయణమూర్తి,
మంగళాపు,

★



# కాంతాకనకాలు

రచన: జి. ఆర్. వర్మ

ప్రపంచాన అనేక వ్యవస్థలు అన్నిటికీ ప్రాతిపదిక 'సెక్సు' అంటే ఇంకా నమ్మలేని వారుండడం ఆశ్చర్యం. కాని - తీవ్రంగా ఆలోచిస్తే నాడు, నేడు, ఏనాడయినాసరే జీవితం సూర్య రశ్మి వాయువులతో నడుస్తున్నట్లే అనేక విషయములు 'సెక్సు'తో సంబంధించిన వనక తప్పదు.

ఈ సత్యనిరూపణ లోగడ కొన్ని వ్యాసాల్లో జరిగేవుంది. మరికొన్నిటిని ఇక్కడ తెలుసుకుందాం :

మనకు మనుధర్మశాస్త్రం బ్రహ్మ వల్లనో, మనువువల్లనో లభించిందంటారు. అంటే ఫలానీ నాటిది అని ఎవరూ తేల్చలేరు. ఇంకా' ఇతరులు మనకు అనేక ధర్మనియమాలిచ్చి పోయారు.

శ్వేతకేతు, యాజ్ఞవల్క్యుడు మూడున్నర వేల సంవత్సరాల పూర్వం వారనీ, ఆపస్తంభులవారు మూడు వేల సంవత్సరాల లోపువారనీ చెప్తారు. ఇదే నిజం అయితే - శ్వేతకేతు సాధారించి మనధర్మశాస్త్రం 'బైబులు'కన్న బహుప్రాచీనం అనుకోవాలి.

అది కేవల ఇంద్రియ లాలసత్వం అంటే ఒప్పకపోవచ్చు కాని, ఎవరైనా సరే పరసతికి గర్భాదానం చేయవచ్చనే ధర్మం శ్వేతకేతు నాడే తేలింది.

ఉద్ధాలకుడు భార్యను అతిథికీయడం ఆర్యధర్మం అన్నాడు. ఈమాదిరి స్త్రీ సమర్పణ విశేషాలు ప్రపంచంలోని అనేక జాతుల్లో ఒకప్పుడు వున్నట్లే తోస్తుంది. యజమాని అతిథికి ఆలి నర్పించినంతలో ఆమె అతిథితో క్రీడించేందుకు ఇష్టపడాలిగదా?

ఆభరణాదులు యివ్వడం - అనురాగం-కామవిలాసాలు ఏవీ పనిచేయక పోతే స్త్రీని కట్టి, కొట్టికూడా అనుభవించవచ్చన్నారు. ఈ స్వాధీనపరుచ్చుకోడం ప్రణయప్రహరణాలు, ఒకరకం ప్రణయకళ అయితే కావచ్చును. కాని, కట్టి కొట్టడాల్లో చేయి, బెత్తం, తాడు

ఈ బంధనా పవిత్రత రక్షించడానికూడా శిక్షలు- పెండ్లయిన స్త్రీ విటునితో పట్టుబడితే శిక్ష- నదిలో ముంచి చంపడం. కాని భర్త క్షమిస్తే ఆమెను వొదిలేయవచ్చు.

'బైబులు'లో ఇలాంటి స్త్రీ అను రాళ్లువిసిరి చంపినట్లుంది.

ప్రధానమైన కన్య, పుట్టింటనుండగా బలాత్కరించి దొరకిపోతే వాడికి మరణ శిక్ష. అయితే ఆమె భంగశీలి అని శంకించ నక్కర్లేదు. కారాగార వాసుని భార్య పరపురుష గమనం శిక్షార్హం; కాని, ఆర్థిక నిస్సహాయతలో మరొకని చేరవచ్చును. అయితే ఆపని అత్తవారింట నుండి చేయక, ఎవడిని కోరినదో వాడింటనే జరుపుకోవాలి—

ఇల్లు, పెళ్లాల వదలిపోయినవాడి భార్య మరొకడిని చేగవచ్చును. కొంత కాలానికి మొదటివాడే కారణాన్నయినా తిరిగి వచ్చినంతమాత్రాన ఆమె తిరిగి వాడివద్దకు పోనక్కర్లేదు.

సంతానవతి కాలేదని భార్యను వదిలేయాలంటే ఆమె స్త్రీ ధనం వగైరా వాపసుచేయాలి. అదేఖరీదు అనుకోండి- పూర్తిగా చెల్లించక, పెండ్లాడి విడాకులిస్తే వాడికి ఒక 'మీన' అపరాధం-శుల్కం వాయిదాల పద్ధతిని ఇచ్చుటనే ఏర్పాటున పెండ్లిండ్లు జరిగేవి.

భార్య దుబారామనిషి అయితే ఆమెకు విడాకులీయవచ్చును—మరొకతెను పెండ్లాడవచ్చును. వదిలేసిన నామెకు ఏ పరిహారం యివ్వనక్కర్లేదు. వదిలేయక ఉండనిస్తే యిష్టం ఉంటే, ఆమెక్స్తకు దాసిగా ఉండవచ్చును.

భర్తచే బాధించబడిన భార్య ఆ సంగతి రుజువుచేసుకొని, తండ్రియింటికి దారితీస్తే దానికిభర్త అపరాధం చెల్లించుకోవాలి. దానికి సంతానప్రాప్తి కల్గించినంతలో దానికాయింట భార్యాత్వమే లేదు. కనీసం ఉంపుడుకత్తె అర్హత కూడా లేదు. భార్య నిస్సంతు అయిన, సంతానార్థం వేరొకామెను తెచ్చుకున్నప్పటికీ ఆమెను వివాహమాడనిదే భార్యార్హత లేదు.

---

రోగికి డాక్టర్ సలహా ఇచ్చాడు; "పొగతాగటం బాగా తగ్గించాలి. రోజుకు 15 సిగరెట్లు చాలాఎక్కువే. ఏదో భోంచేశాక ఒక్కసిగరెట్ చొప్పున తాగుతూ సరిపెట్టుకోకపోతే, నీవ్యాధి నయం కాదు."

కొన్ని రోజులయాక రోగిని చూడగానే డాక్టర్ అన్నాడు: "చూశావా-ఎంత ఆరోగ్యంగా వున్నావో! డాక్టర్ చెప్పినట్లు నడుచుకునే వారికి వ్యాధి తప్పకుండా కుదురుతుంది"

రోగి అన్నాడు: "రోగం సంగతి దేవుడికెరుక. రోజుకు 15 సార్లు భోజనం చెయ్యలేక ఛస్తున్నాను!"

---

భార్య ఆరోగ్యహీనయై రతికనుపయోగం అయినంతలో ఆమెను వదిలేయ వీల్లేదు. రతినిమిత్తం ఉంపుడుకత్తెను తేవచ్చును. కాని అది భార్యకయిష్టం అయి ఆమె పుట్టింటికి నడిస్తే శుల్కం వగైరాలు వాపస్ చేయాలి.

భార్య బ్రతికుండగా ఆమె యిష్టం లేనిదే రెండో భార్యను తేగూడదనే నేటి నిర్ణయం కొత్తది కాదేమోననిపిస్తుంది.

భర్త భార్యకు ఆస్తి సంక్రమింపజేసి పోతే ఆమె తనయిష్టమైన కొడుక్కు వారసత్వం కల్పించవచ్చును. జ్యేష్ఠ పుత్రునికే యివ్వాలనే నిర్ణయం లేదు. మిగతా కొడుకులకా ఆస్తిపై హక్కు లేదు. భార్య, భర్త విడివిడిగా చేసిన అప్పులకు ఒకరికొకరు బాధ్యులు కారు; కాని, యిద్దరూ కలిసి చేసిన అప్పులకు యిద్దరూ సమానబాధ్యులు.

కూతురును కూడిన తండ్రికి ప్రవాస శిక్ష ఉండడం, అంత ధర్మకాలంలో కూడా ఈ కామాతురత ఉందన్న మాట! కోడలినికూడిన మామను కాళ్లు చేతులుకట్టి నదిలో పారవేయడం శిక్ష!


భార్య ఆస్తికి వారసులు సంతానం; నిస్సంతుగా మరణిస్తే మాత్రం ఆమె ఆస్తి పుట్టింటివారికవుతుంది.

చిన్నపిల్లలున్న వితంతువు ప్రభుత్వానుమతి పొందనిదే పునర్వివాహం లేదు. ప్రథమభర్త ఆస్తి విలువకట్టి వివరాలు యిచ్చిన ప్రభుత్వం ఆ ఆస్తికీ, ఆ సంతానానికీ ఆమె ద్వితీయ భర్తనే సంరక్షకునిగా నియమిస్తుంది. పిల్లల పోషణ, ఆస్తి అభివృద్ధి-బాధ్యత మొదలైనవి ద్వితీయ భర్తవి. ప్రథమ భర్త సంతానం యుక్తవయస్కులు కాగానే ప్రభుత్వానుమతిని ఆస్తి వారికప్పగించి బాధ్యతా రహితుడు కావచ్చును.

గర్భపాతం కల్గిస్తే పది 'షెకెలు'ల అపరాధం. క్షేమరవిని "బైబులు"లో అమ్రాఫెల్ అని పిల్వబడిన ఈయనే ఈ ప్రపంచ ప్రథమశిక్షా స్మృతికర్త అంటారు కాని పరిశోధకాభిప్రాయం ఆదర్శ నిర్ణయాలన్నీ అంతకుపూర్వపు సుమేరియనులవన్నారు.

బాబిలోనియాలో వాడిన నాణేలు వెండి, బంగారంవి-అది అసలు 'ఫొనీషియను'ల దట, ఏభై "షెకె"లు ఒక "మీన" అరవై 'మీన'లు ఒక "టలాంట్"-"షెకల్" వెండి దైతే సుమారు రెండురూపాయలు- బంగారుదైతే సుమారు ముప్పయి రూపాయిలు-

—ప్రెస్ కోపరేటివ్ విడుదల.



## మీరంతా చదివితీరవలసిన ముఖ్యమైన మూడు పుస్తకాలు

**ప్రణయకళ :**

హేవలాక్ ఎల్లీస్‌ను అనుసరించి 'క్రాంతినాథ్' రచన.

నూతన దంపతులకూ, దాంపత్య జీవితంలో ప్రవేశించబోయ్యేవారికీ ఎంతో సహాయభూతంగా ఎన్నో సమస్యల్ని విడమరచి చర్చించిన గ్రంథం. వెల: రూపాయి.

**లైంగిక విజ్ఞానం:**

లైంగికవిజ్ఞాన ఆవశ్యకత, ఏది అజ్ఞానం? ఏది విజ్ఞానం? పిల్లల్లో లైంగిక వాంఛలు ఎలా ఉంటవి? బహిష్టులో స్త్రీకి విశ్రాంతి కావాలా? నగ్నత్వం కళేనా? అది నిత్యజీవితానికి ఎంతవరకూ అవసరం? మొదలైన లక్షప్రశ్నలకు ఇందులో జవాబులున్నవి. హేవలాక్ ఎల్లీస్‌ను అనుసరించి 'క్రాంతినాథ్' రచన.

88 పేజీలు: వెల: రూపాయి.

**గర్భనిరోధం :**

అధునాతన ప్రపంచంలోని అతి ముఖ్యసమస్య చర్చించబడింది. గర్భనిరోధ మార్గాలలో అత్యుత్తమమైనది తెలుసుకొని, అనుసరించి దాంపత్య జీవితానందాన్ని రుచిచూచేందుకు అనుకూలంగా ఎన్నో బొమ్మలతో వివరంగా రచింపబడింది. వెల: ఎనిమిదణాలు. ప్రతి పుస్తకానికీ పోస్టేజి ప్రత్యేకం.

రూ. 3-0-0 మనియార్డరు ద్వారా పంపేవారికి, పై మూడు పుస్తకాలూ రిజిష్టర్డ్ పోస్టులో పంపబడుతవి.

ఏజంట్లకు 25% కమీషన్.

వివరాలకు:

అభిసారిక కార్యాలయం

4, బాలుమొదలి వీధి, మద్రాసు 17.


Edited & Published by Dhanikonda Hanumantha Rao at Abhisarika Office, 4, Balu Mudali St., Madras-17, and Printed by M. Venkateswarlu at M. V. S. Press, 1/28, Parish Venkatachala Iyer St., Madras, 1.



త న్మ య త

Regd No. M. 6516 ABHISARIKA (Telugu Monthly) Sept '54

# అభిసారిక

(సచిత్ర విచిత్ర మాసపత్రిక)

★

సంపాదకుడు:

ధనికొండ హనుమంతరావు

★

శాస్త్రీయమైన లైంగిక వ్యాసాలతో, అత్యుత్తమ కథలతో, మనస్తత్వ వివరణలతో, శారీరక శాస్త్ర చర్చలతో, మీరు తెలుసుకోదగ్గ అనేక విషయాలతో, అందాలు చిందే త్రివర్ణ ముఖచిత్రంతో నెలనెలా వెలువడుతుంది.

ప్రతి సంచికా ఒక ప్రత్యేక సంచికే!

★

| | |
|---|---|
| సంవత్సర చందా: | రూ 6-0-0 |
| 6 నెలలకు చందా: | రూ 3-8-0 |

★

లేనిచోట్ల ఏజెంట్లు కావాలి.

వివరాలకు:

అభిసారిక కార్యాలయం,

4, బాలుమొదలి వీధి,

మద్రాసు_17.

WRAPPER PRINTED AT M. V. S. PRESS, MADRAS-1